కేసుల విచారణలో జాప్యం లేకుండా సమన్వయంతో పనిచేయాలి



16లో



కరీంనగర్ వార్త

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

ఆదివారం 08, నవంబర్ 2026 16 పేజీలు

అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు...

ఓటరు జాబితాలో పేరు నమోదు చేసుకునేందుకు మరో అవకాశం ఇచ్చిన ఎన్నికల సంఘం

నవంబర్ 21 వరకు ఎన్యుమరేషన్ ఫారాలు సమర్పించేందుకు అవకాశం

అర్హులైన ఏ ఒక్క ఓటరు కూడా ఓటు హక్కు కోల్పోకుండా విస్తృత ప్రచారం నిర్వహించాలి

చిరునామా మార్పు, మరణించిన ఓటర్ల జాబితాలను కారణాలతో సహా ప్రదర్శించాలి

కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి



2లో

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త: అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించడమే ఎన్నికల సంఘం లక్ష్యమని, ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ (సర్) 2026 ప్రక్రియలో భాగంగా ఓటరు జాబితాలో పేర్లు నమోదు కాని అర్హులైన ఓటర్లకు మరో అవకాశం కల్పించినట్లు రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి తెలిపారు. శనివారం రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో సర్ 2026 ప్రక్రియ, ఎన్యుమరేషన్ ఫారాల స్వీకరణ, ఓటరు జాబితాలో పేర్లు నమోదు చేయడం, గైర్హాజరు, చిరునామా మార్పు, మరణించిన, ద్వంద (ఎ ఎస్ డి డి) ఆబ్సెంట్ , షిఫ్టెడ్, డెత్, డబుల్ ఓటర్ల వివరాలపై రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సమీక్ష నిర్వహించారు. కలెక్టర్ బి. సత్య ప్రసాద్ ఐడీఓసీ నుంచి వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు.



2లో

ఊరూరా దీపావళి శోభ..

మార్కెట్లలో కొనుగోళ్ల పండుగ..!

వెలుగుల పండుగ వేళ.. వ్యాపార వర్గాల్లో నయా జోష్..!

కిటకిటలాడిన హుజురాబాద్, జమ్మికుంట మార్కెట్లు...

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త: వెలుగుల పండుగ దీపావళిని పురస్కరించుకుని జమ్మికుంట, హుజురాబాద్ పట్టణాల్లోని మార్కెట్లు కొనుగోలుదారులతో కిక్కిరిసిపోయాయి. ఆశ్వయుజ బహుళ చతుర్దశి (నరక చతుర్దశి), ఆశ్వయుజ అమావాస్య తిథుల వేళ నిర్వహించే ప్రత్యేక పూజలు, గృహాలంకరణ కోసం ప్రజలు, చుట్టుపక్కల గ్రామాల వారు పెద్ద సంఖ్యలో పట్టణాలకు తరలిరావడంతో ప్రధాన కూడళ్లు, వ్యాపార వీధులన్నీ జనసంద్రాన్ని తలపించాయి. ఉదయం నుంచే మార్కెట్లలో సందడి మొదలుకాగా, సాయంత్రానికి రద్దీ తారాస్థాయికి చేరింది.

వచ్చనూర్‌లో వృద్ధురాళ్ల వరుస హత్యల కేసు ఛేదన

నలుగురు నిందితుల అరెస్ట్, ఒకరు పరారీ



3లో

కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త :

తిమ్మాపూర్ మండలం వచ్చనూర్ గ్రామంలో ఒంటరి వృద్ధురాళ్లను లక్ష్యంగా చేసుకుని దారుణ హత్యలకు పాల్పడుతున్న నలుగురు సభ్యుల దొంగల ముఠాను కరీంనగర్ పోలీసులు శనివారం అరెస్ట్ చేశారు. బంగారు, వెండి ఆభరణాల కోసమే ఈ హత్యలు జరిగినట్లు పోలీసులు నిర్ధారించారు. అరెస్టయిన నిందితుల నుంచి రెండు ద్విచక్ర వాహనాలు, వెండి కడియా లు, 5 మొబైల్ ఫోన్లు, నేరానికి ఉపయోగించిన ఆయుధాలను స్వాధీనం చేసుకున్నారు. అనుమానం రాకుండా పక్కా ప్లాన్: పోలీసు కమి షనర్ గౌస్ ఆలం తెలిపిన వివరాల ప్రకారం... వచ్చనూర్ గ్రామానికి చెందిన ఉప్పులేటి భూదమ్మ (103) ఇంట్లోకి ఆగస్టు 16న మొదటి నిందితుడు మద్దూరి సాయి తన సహచరులతో కలిసి చొరబడ్డాడు. ఆమెకు ఊపిరాడకుండా చేసి హత్య చేసి, ఒంటిపై ఉన్న వెండి కడియాలు, బంగారు ముక్కుపుడకను దొంగిలించారు.

అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించాలి..

ఓటరు జాబితాలో పేరు నమోదు చేసుకునేందుకు మరో అవకాశం ఇచ్చిన ఎన్నికల సంఘం

నవంబర్ 21 వరకు ఎన్యుమరేషన్ ఫారాలు సమర్పించేందుకు అవకాశం

అర్హులైన ఏ ఒక్క ఓటరు కూడా ఓటు హక్కు కోల్పోకుండా విస్తృత ప్రచారం నిర్వహించాలి

చిరునామా మార్పు, మరణించిన ఓటర్ల జాబితాలను కారణాలతో సహా ప్రదర్శించాలి

కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి



జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త: అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించడమే ఎన్నికల సంఘం లక్ష్యమని, ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ (సర్)2026 ప్రక్రియలో భాగంగా ఓటరు జాబితాలో పేర్లు నమోదు కాని అర్హులైన ఓటర్లకు మరో అవకాశం కల్పించినట్లు రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి తెలిపారు.శనివారం రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో సర్2026 ప్రక్రియ, ఎన్యుమరేషన్ ఫారాల స్వీకరణ, ఓటరు జాబితాలో పేర్లు నమోదు చేయడం, గైర్హాజరు, చిరునామా మార్పు, మరణించిన, ద్వంద (ఎ ఎస్ డి డి) ఆబ్సెంట్ , షిఫ్టెడ్, డెత్, డబుల్ ఓటర్ల వివరాలపై రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సమీక్ష నిర్వహించారు. జగిత్యాల జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం (ఐడీఓసీ) నుంచి ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ, భారత ఎన్నికల సంఘం తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ సహా మరో ఏడు రాష్ట్రాల్లో సర్2026 ప్రక్రియలో భాగంగా ఎన్యుమరేషన్ ఫారాలు సమర్పించని అర్హులైన ఓటర్లకు మరో అవకాశం కల్పించిందని తెలిపారు. ఈ అవకాశం పై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలని, అర్హులైన ఏ ఒక్క ఓటరు కూడా ఓటు హక్కు కోల్పోకుండా అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు.ఎన్యుమరేషన్ ఫారాల సమర్పణకు మరొక అవకాశంసర్2026 ప్రక్రియలో భాగంగా ఎన్యుమరేషన్ ఫారాలు సమర్పించని వారు మరోసారి తమ ఫారాలను సమర్పించేందుకు ఎన్నికల సంఘం అవకాశం కల్పించిందని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి తెలిపారు. గైర్హాజరు, చిరునామా మార్పు, మరణం, డబుల్ తదితర కారణాలతో ముసాయిదా ఓటరు జాబితాలో పేర్లు లేని అర్హులైన ఓటర్లు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు.(ఎ ఎస్ డి డి) ఆబ్సెంట్ , షిఫ్టెడ్, డెత్, డబుల్ జాబితాలో తమ పేర్లు ఉండి ఎన్యుమరేషన్ ఫారాలను సమర్పించని అర్హులైన వారు నవంబర్ 21వ తేదీ వరకు ఎన్యుమరేషన్ ఫారాలను సమర్పించవచ్చని తెలిపారు. అర్హులైన వ్యక్తులు తమ వివరాలను సంబంధిత ఎన్నికల అధికారులకు సమర్పించి ఓటరు జాబితాలో పేరు చేర్చుకోవాలని సూచించారు. ఇప్పటికే ఫారం6 ద్వారా దరఖాస్తు చేసుకున్న వారు మళ్లీ ఎన్యుమరేషన్ ఫారం సమర్పించాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు.అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించాలిఎన్నికల సంఘం ప్రధాన ఉద్దేశ్యం అర్హులైన ఏ ఒక్క ఓటరును కూడా ఓటు హక్కుకు దూరం చేయకుండా చూడటమేనని సి. సుదర్శన్ రెడ్డి తెలిపారు. ఓటరు జాబితాలో పేరు నమోదు కాని అర్హులైన వ్యక్తులు తమ వివరాలను సంబంధిత ఎన్నికల అధికారులకు సమర్పించి ఓటరు జాబితాలో పేరు చేర్చుకునేలా విస్తృత ప్రచారం నిర్వహించాలని ఆదేశించారు.బూత్ స్థాయి అధికారులు (బీఎల్ఓలు) ఇంటింటి విచారణ చేపట్టి, అర్హులైన ఓటర్లను గుర్తించి ఎన్యుమరేషన్ ఫారాలను అందజేయాలని సూచించారు. ఫారాలు అందని ఓటర్లను గుర్తించి, వారికి తిరిగి ఫారాలు అందించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఫోన్ నంబర్లు, ఈమెయిల్ ఐడీలు అనుసంధానమై ఉన్న ఓటర్లకు వాట్సాప్, ఈమెయిల్ ద్వారా కూడా ఫారాలను అందుబాటులో ఉంచాలని సూచించారు.పోలింగ్ కేంద్రాల వారీగా జాబితాలను ప్రదర్శించాలిగైర్హాజరు, చిరునామా మార్పు, మరణించిన, (ఎ ఎస్ డి డి) ఆబ్సెంట్ , షిఫ్టెడ్, డెత్, డబుల్ ఓటర్ల వివరాలను పోలింగ్ కేంద్రాల వారీగా జాబితాల రూపంలో ప్రదర్శించాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ఆదేశించారు. ఆయా ఓటర్ల పేర్లు జాబితాలో చేర్చకపోవడానికి గల కారణాలను కూడా స్పష్టంగా పేర్కొనాలని తెలిపారు.ఈ వివరాలను ప్రతి పోలింగ్ కేంద్రంలో ప్రజలకు అందుబాటులో ఉంచడంతో పాటు, ఎన్నికల సంఘం అధికారిక వెబ్‌సైట్‌లో కూడా పోలింగ్ కేంద్రాల వారీగా అందుబాటులో ఉంచాలని సూచించారు. జాబితాల్లోని వివరాలను పారదర్శకంగా ప్రజలకు తెలియజేయాలని, అర్హులైన ఓటర్లు తమ పేర్లను తిరిగి నమోదు చేసుకునేందుకు అవసరమైన సమాచారం అందించాలని తెలిపారు.ఎన్యుమరేషన్ ఫారాల సమర్పణకు ఆన్‌లైన్ సౌకర్యంఓటర్లు తమ పాత ఎపిక్ నంబర్ ఆధారంగా ఎన్నికల సంఘం వెబ్‌సైట్, ఈసీఐనెట్ యాప్ ద్వారా కూడా ఎన్యుమరేషన్ ఫారాలను డౌన్‌లోడ్ చేసుకుని సమర్పించవచ్చని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి తెలిపారు.ఒకే చిరునామాలో నివసిస్తున్న ఓటర్లు గతంలో ఎన్యుమరేషన్ ఫారం ఎందుకు సమర్పించలేకపోయారో వివరిస్తూ డిక్లరేషన్ ఇవ్వాలని సూచించారు. చిరునామా మారిన వారు సంబంధిత చిరునామా ఆధారాలను సమర్పించాలని తెలిపారు. అదే రాష్ట్రంలో ఇతర ప్రాంతాలకు మారిన ఓటర్లు కొత్త చిరునామాకు సంబంధించిన ఆధారాలను సంబంధిత ఎన్నికల అధికారులకు సమర్పించాలని పేర్కొన్నారు.సమర్పించిన ఫారాలను సంబంధిత ఎన్నికల అధికారులు నిబంధనల ప్రకారం పరిశీలించి, అర్హులైన ఓటర్ల పేర్లను తుది ఓటరు జాబితాలో చేర్చేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఈ ప్రక్రియపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పిస్తూ, అర్హులైన ప్రతి ఒక్కరి పేరు తుది ఓటరు జాబితాలో ఉండేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సూచించారు.వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ మాట్లాడుతూ, జగిత్యాల జిల్లాలో మొత్తం 77 వేల మంది గైర్హాజరు, చిరునామా మార్పు, మరణించిన, ద్వంద (ఎ ఎస్ డి డి) , ఆబ్సెంట్ , షిఫ్టెడ్, డెత్, డబుల్ ఓటర్లను గుర్తించినట్లు తెలిపారు. ప్రతి పోలింగ్ కేంద్రం వారీగా (ఎ ఎస్ డి డి) ఆబ్సెంట్ , షిఫ్టెడ్, డెత్, డబుల్ ఓటర్ల జాబితాలను సిద్ధం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.బూత్ స్థాయి అధికారులు (బీఎల్ఓలు) గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల బూత్ స్థాయి ఏజెంట్ల (బీఎల్ఏల) సమన్వయంతో (ఎ ఎస్ డి డి) ఆబ్సెంట్ , షిఫ్టెడ్, డెత్, డబుల్ జాబితాలో ఉన్న ప్రతి ఓటరు ఇంటిని మరోసారి క్షేత్రస్థాయిలో సందర్శించి, వారి వివరాలను పరిశీలించాలని సూచించారు. అర్హులైన ఓటర్లు ఎవరూ ఓటు హక్కు కోల్పోకుండా క్షేత్రస్థాయిలో సమగ్ర విచారణ చేపట్టాలని తెలిపారు.ఫోన్ నంబర్లు, ఈమెయిల్ ఐడీలు అనుసంధానమై ఉన్న (ఎ ఎస్ డి డి) ఆబ్సెంట్ , షిఫ్టెడ్, డెత్, డబుల్ ఓటర్లకు వాట్సాప్, ఈమెయిల్ ద్వారా ఎన్యుమరేషన్ ఫారాలను పంపించాలని ఆదేశించారు. ఓటర్లు ఈ అవకాశాన్ని వినియోగించుకుని తమ వివరాలను సమర్పించేలా అవగాహన కల్పించాలని సూచించారు.ఓటరు జాబితాలో పారదర్శకత ఉండేలా, అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఒకే ఓటరు పేరు రెండుసార్లు నమోదు కాకుండా, ద్వంద్వ ఓటింగ్‌కు అవకాశం లేకుండా ఎన్నికల నిబంధనల ప్రకారం వివరాలను క్షుణ్ణంగా పరిశీలించాలని ఆదేశించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ రెవెన్యూ ఎన్. ప్రసునాంబ, ఆర్.డి.ఓ.లు, తహసీల్దార్లు, మున్సిపల్ కమిషనర్లు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఎస్ఐఆర్2026లో ఫారాల సమర్పణకు గడువు పొడిగింపు అవకాశం

రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి

ఓటరు జాబితా సవరణపై కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త: ఓటరు జాబితాలో అర్హులైన వారి పేర్లు నమోదు చేసే ప్రక్రియలో ఎలాంటి అర్హుడికి ఓటు హక్కు దూరం కాకుండా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి సూచించారు. శనివారం అన్ని జిల్లాల కలెక్టర్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఎస్ఐఆర్2026 అమలుపై సమీక్ష జరిపారు. ఎన్యుమరేషన్ ఫారాల స్వీకరణతో పాటు జాబితాలో పేర్లు లేని ఓటర్ల వివరాలు, గైర్హాజరు, చిరునామా మార్పులు, మరణించిన వారి వివరాలపై అధికారులతో చర్చించారు. ఫారాలు సమర్పించని అర్హులైన ఓటర్లకు మరోసారి అవకాశం కల్పిస్తూ భారత ఎన్నికల సంఘం నిర్ణయం తీసుకుందని తెలిపారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ సహా మొత్తం తొమ్మిది రాష్ట్రాల్లో ఈ అవకాశం వర్తిస్తుందని పేర్కొన్నారు. నవంబర్ 21 వరకు ఫారాలు అందజేయవచ్చని, ముసాయిదా ఓటరు జాబితాలో పేరు లేని అర్హులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు. ఇప్పటికే ఫారం6 కింద దరఖాస్తు చేసినవారు మరోసారి ఎన్యుమరేషన్ ఫారం ఇవ్వనవసరం లేదని స్పష్టం చేశారు. పోలింగ్ కేంద్రాల వారీగా గైర్హాజరు, చిరునామా మార్పు, మరణించిన ఓటర్ల (ఏఎస్‌డీ) జాబితాలను రూపొందించి ప్రజలకు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. ఆయా పేర్లు జాబితాలో లేకపోవడానికి కారణాలను కూడా వివరించాలని, పోలింగ్ కేంద్రాల్లో ప్రదర్శించడంతో పాటు ఎన్నికల సంఘం వెబ్‌సైట్‌లో పొందుపరచాలని సూచించారు. జాబితాల వివరాలు పారదర్శకంగా ఉండాలని తెలిపారు. పాత ఎపిక్ నంబర్ ఉపయోగించి ఎన్నికల సంఘం వెబ్‌సైట్ లేదా ఈసీఐనెట్ యాప్ నుంచి ఎన్యుమరేషన్ ఫారాలను డౌన్‌లోడ్ చేసుకుని సమర్పించే వెసులుబాటు ఉందని వివరించారు. ఈ సమావేశంలో పెద్దపల్లి జిల్లా అదనపు (రెవిన్యూ) కలెక్టర్ బి. శ్రీరాములు జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం నుంచి పాల్గొనగా, ఎలక్షన్ డీటీ విజయ్, సంబంధిత శాఖల అధికారులు హాజరయ్యారు.





ఊరూరా దీపావళి శోభ..
మార్కెట్లలో కొనుగోళ్ల పండుగ..!

వెలుగుల పండుగ వేళ.. వ్యాపార వర్గాల్లో నయా జోష్....!

కిటకిటలాడిన హుజురాబాద్, జమ్మికుంట మార్కెట్లు...

జమ్మికుంట/హుజూరాబాద్, ప్రభాత వార్త: వెలుగుల పండుగ దీపావళిని పురస్కరించుకుని జమ్మికుంట, హుజూరాబాద్ పట్టణాల్లోని మార్కెట్లు కొనుగోలుదారులతో కిక్కిరిసిపోయాయి. ఆశ్వయుజ బహుళ చతుర్దశి (నరక చతుర్దశి), ఆశ్వయుజ అమావాస్య తిథుల వేళ నిర్వహించే ప్రత్యేక పూజలు, గృహాలంకరణ కోసం ప్రజలు, చుట్టుపక్కల గ్రామాల వారు పెద్ద సంఖ్యలో పట్టణాలకు తరలిరావడంతో ప్రధాన కూడళ్లు, వ్యాపార వీధులన్నీ జనసంద్రాన్ని తలపించాయి. ఉదయం నుంచే మార్కెట్లలో సందడి మొదలుకాగా, సాయంత్రానికి రద్దీ తారాస్థాయికి చేరింది.

మట్టి ప్రమిదలకే జై... చిరు వ్యాపారులకు భలే గిరాకీ....

ఈ ఏడాది చైనా విద్యుత్ దీపాల కంటే సంప్రదాయ మట్టి ప్రమిదల వైపే ప్రజలు ఎక్కువగా మొగ్గు చూపారు. రహదారుల వెంట దుకాణాలు ఏర్పాటు చేసుకున్న కుమ్మరులు, చిరు వ్యాపారుల వద్ద అమ్మకాలు జోరుగా సాగాయి. సాధారణ ప్రమిదలతో పాటు కుండలు, వివిధ ఆకృతుల్లో తీర్చిదిద్దిన అలంకరణ దీపాలు, చేతిలో ప్రమిదలు పట్టుకున్న మట్టి బొమ్మలు మహిళలను విశేషంగా ఆకట్టుకున్నాయి. డజను ప్రమిదలు రకాన్ని బట్టి రూ. 20 నుంచి రూ. 100 వరకు అమ్ముడుపోయాయి.

బంతిపూలు, గుమ్మడికాయలకు విపరీతమైన డిమాండ్....

అమావాస్య రోజున ఇళ్లు, దుకాణాల అలంకరణకు వినియోగించే బంతిపూలు, మామిడి ఆకులకు భారీ డిమాండ్ ఏర్పడింది. తోపుడు బండ్లపై పసుపు, కాషాయం రంగు బంతిపూల రాశులను ఉంచి విక్రయాలు జరిపారు. కిలో బంతిపూల ధర రూ. 50 నుంచి రూ. 100 వరకు పలికింది. అలాగే అమావాస్య నాడు వ్యాపార సముదాయాలు, ఇళ్ల వద్ద దిష్టి తీసేందుకు ఉపయోగించే బూడిద గుమ్మడికాయలు సైతం భారీగా అమ్ముడుపోయాయి. పరిమాణాన్ని బట్టి ఒక్కో గుమ్మడికాయ రూ. 80 నుంచి రూ. 150 వరకు విక్రయించారు.

హోరెత్తిన బాణసంచా, ధనలక్ష్మీ పూజా సామగ్రి అమ్మకాలు....

పండుగలో ప్రధాన ఆకర్షణైన బాణసంచా కొనుగోళ్లతో ప్రత్యేక స్టాళ్లు కళకళలాడాయి. ధరలు కొంత పెరిగినప్పటికీ చిన్నారులు, యువత ఉత్సాహంగా టపాసులు కొనుగోలు చేశారు. మరోవైపు వ్యాపారస్తులు, గృహిణులు నిర్వహించే ధనలక్ష్మీ పూజల కోసం లక్ష్మీదేవి చిత్రపటాలు, చెరుకు గడలు, తామర పువ్వులు, పండ్లు, పూజా సామగ్రిని కొనుగోలు చేసేందుకు దుకాణాల వద్ద బారులు తీరారు. బంధుమిత్రులకు పంచేందుకు స్వీట్ హోమ్‌ల వద్ద మిఠాయిల కొనుగోళ్లు, వస్త్ర, బంగారం, ఎలక్ట్రానిక్ దుకాణాల్లోనూ పండుగ ఆఫర్లతో వ్యాపారాలు కోట్ల రూపాయల్లో సాగాయి. పండుగ రద్దీ కారణంగా హుజూరాబాద్, జమ్మికుంట ప్రధాన రహదారులపై ట్రాఫిక్ జామ్ తలెత్తకుండా పోలీసులు ప్రత్యేక చర్యలు చేపట్టారు. గత కొద్ది రోజులుగా మందకొడిగా ఉన్న వ్యాపారాలు దీపావళి వేళ ఊపందుకోవడంతో చిరు వ్యాపారులు, రైతులు, కుమ్మరుల ముఖాల్లో ఆనందం వ్యక్తమైంది.



వచ్చనూర్‌లో వృద్ధురాళ్ల వరుస హత్యల కేసు ఛేదన



నలుగురు నిందితుల అరెస్ట్, ఒకరు పరారీ

కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త : తిమ్మాపూర్ మండలం వచ్చనూర్ గ్రామంలో ఒంటరి వృద్ధురాళ్లను లక్ష్యంగా చేసుకుని దారుణ హత్యలకు పాల్పడుతున్న నలుగురు సభ్యుల దొంగల ముఠాను కరీంనగర్ పోలీసులు శనివారం అరెస్ట్ చేశారు. బంగారు, వెండి ఆభరణాల కోసమే ఈ హత్యలు జరిగినట్లు పోలీసులు నిర్ధారించారు. అరెస్టయిన నిందితుల నుంచి రెండు ద్విచక్ర వాహనాలు, వెండి కడియాలు, 5 మొబైల్ ఫోన్లు, నేరానికి ఉపయోగించిన ఆయుధాలను స్వాధీనం చేసుకున్నారు. అనుమానం రాకుండా పక్కా ప్లాన్: పోలీసు కమిషనర్ గౌస్ ఆలం తెలిపిన వివరాల ప్రకారం... వచ్చనూర్ గ్రామానికి చెందిన ఉప్పులేటి భూదమ్మ (103) ఇంట్లోకి ఆగస్టు 16న మొదటి నిందితుడు మద్దూరి సాయి తన సహచరులతో కలిసి చొరబడ్డాడు. ఆమెకు ఊపిరాడకుండా చేసి హత్య చేసి, ఒంటిపై ఉన్న వెండి కడియాలు, బంగారు ముక్కుపుడకను దొంగిలించారు. వృద్ధాప్యం వల్ల చనిపోయిందని భావించిన కుటుంబ సభ్యులు అంత్యక్రియలు పూర్తి చేయడంతో నిందితుల ప్లాన్ పారింది. అదే ధైర్యంతో అక్టోబర్ 31న అదే గ్రామానికి చెందిన ఉప్పులేటి లక్ష్మి అలియాస్ లచ్చవ్వ (80) ఇంట్లోకి చొరబడి ఆమెను కూడా



ఊపిరాడకుండా చేసి హతమార్చారు. ఆమె వద్దనున్న బంగారు నల్లపూసల గొలుసు, చెవికమ్మలు, వెండి కడియాలను అపహరించి హైదరాబాద్, కరీంనగర్‌లలో విక్రయించారు. అలుగునూర్ వద్ద చెక్‌పోస్ట్ తనిఖీల్లో పట్టుబడ్డ ముఠా: వృద్ధురాలి అనుమానాస్పద మృతిపై తీవ్రంగా దర్యాప్తు జరిపిన పోలీసులు, శనివారం అలుగునూర్ చౌరస్తా వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా స్కూటీపై వస్తున్న ఇద్దరు నిందితులు పట్టుబడ్డారు. విచారణలో వారు తామే రెండు హత్యలు చేసినట్లు అంగీకరించడంతో, వారి సమాచారం ఆధారంగా మూడో నిందితుడిని కూడా అదుపులోకి తీసుకున్నారు. అరెస్టయిన వారు: ఈ కేసులో మద్దూరి సాయి (24), కిన్నెర రాజు (25), ఎల్క తుర్తి రాజు (25), మానుకోల పవన్ కుమార్ (28)లను అరెస్ట్ చేయగా, కనపర్తి మణికంఠ అనే నిందితుడు పరారీలో ఉన్నట్లు పోలీసులు తెలిపారు. పోలీసుల హెచ్చరిక: ఈ కేసును త్వరితగతిన ఛేదించిన రూరల్ ఏసీపీ, తిమ్మాపూర్ సీఐ, ఎస్సైలు సిబ్బందిని సీపీ గౌస్ ఆలం అభినందించారు. గ్రామీణ ప్రాంతాల్లో వృద్ధులను ఒంటరిగా ఉంచవద్దని, వారి ఒంటిపై విలువైన ఆభరణాలు వేయకూడదని ఈ సందర్భంగా సీపీ ప్రజలకు సూచించారు. గ్రామాల్లో నేరాల అదుపునకు ప్రతి వీధిలో స్వచ్ఛందంగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని కోరారు.



సొంతింట్లో తొలి దీపావళి.. ఇందిరమ్మ కుటుంబాల్లో పండుగ వెలుగులు..!

మా ఇందిరమ్మ ఇంట్లో దీపావళి పోస్టర్ ఆవిష్కరణ : జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా పిలుపు

ప్రభాతవార్త, కరీంనగర్,ప్రతినిధి : సొంతింటి కల సాకారమై.. తమ ఇంట్లో తొలి దీపావళి జరుపుకుంటున్న ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల కుటుంబాల్లో పండుగ వెలుగులు నిండాలని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా ఆకాంక్షించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "మా ఇందిరమ్మ ఇంట్లో దీపావళి కార్యక్రమాన్ని లబ్ధిదారుల ఇళ్లలో పండుగ వాతావరణం ఉట్టిపడేలా ఘనంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను శనివారం ఐడీఓసీలోని తన ఛాంబర్‌లో అధికారులతో కలిసి కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల కుటుంబాలతో ప్రజాప్రతిని ధులు, అధికారులు మమేకమై దీపావళి వేడుకల్లో పాల్గొనాలని సూచించారు. లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి వారితో కలిసి పండుగను జరుపుకోవాలని తెలిపారు. సొంతింటి సంతోషాన్ని పండుగ సంబరాలతో పంచుకునేలా ఈ కార్యక్రమాన్ని నిర్వహించాలని, ప్రతి లబ్ధిదారుడి కుటుంబంలో ఆనందం వెల్లివిరిసేలా అధికారులు సమన్వయంతో చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ (రెవెన్యూ) డి.శ్రీనివాస్ రెడ్డి, డీఆర్ఓ స్వామి, గృహ నిర్మాణ శాఖ ప్రాజెక్టు డైరెక్టర్,హౌసింగ్ పీడీ సుదర్శన్ పలువురు అధికారులు పాల్గొన్నారు.

హోంగార్డుకు రూ. 40 వేల ఆర్థిక సాయం

కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త : విధులు ముగించుకుని ఇంటికి వెళ్తున్న క్రమంలో రోడ్డు ప్రమాదానికి గురై చేయి విరిగిన సైదాపూర్ పోలీస్ స్టేషన్ హోంగార్డు (డ్రైవర్) ఎండీ ముజీబ్‌కు పోలీస్ శాఖ అండగా నిలిచింది. కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం మానవతా దృక్పథంతో స్పందించి, హోంగార్డు వెల్ఫేర్ ఫండ్ నుండి రూ. 40,000 ఆర్థిక సాయం అందజేశారు. సిబ్బందికి ఎలాంటి కష్టం వచ్చినా కమిషనరేట్ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని సీపీ స్పష్టం చేయగా, తక్షణమే స్పందించి ఆదుకున్నందుకు హోంగార్డు ముజీబ్ సీపీకి కృతజ్ఞతలు తెలిపారు.





24 గంటల్లోనే చోరీ కేసు ఛేదన..

నిందితుడి అరెస్ట్! రూ.95,500 నగదు పూర్తిగా స్వాధీనం.. ఎన్‌టీపీసీ పోలీసుల చాకచక్యం

ఎన్టీపీసీ,ప్రభాతవార్త:

ఇంటి తాళం పగులగొట్టి నగదు అపహరించిన చోరీ కేసును ఎన్‌టీపీసీ పోలీసులు కేవలం 24 గంటల్లోనే ఛేదించారు. పాత నేరస్థుడైన ఐత వెంకటేష్ (26)ను అరెస్టు చేసి, చోరీకి గురైన రూ.95,500 నగదును పూర్తిగా స్వాధీనం చేసుకున్నారు.ఎన్‌టీపీసీ పోలీస్‌స్టేషన్ పరిధిలోని కృష్ణానగర్‌కు చెందిన రఫీక్ ఖాన్ కుటుంబ సభ్యులతో కలిసి నవంబరు 5న కరీంనగర్‌లో జరిగిన శుభకార్యానికి హాజరయ్యేందుకు ఇంటికి తాళం వేసి వెళ్లారు. మరుసటి రోజు రాత్రి తిరిగి ఇంటికి చేరుకోగా, ఇంటి తాళం పగులగొట్టి ఉండటాన్ని గుర్తించారు. గుర్తుతెలియని వ్యక్తులు ఇంట్లోకి చొరబడి బీరువాలో భద్రపరిచిన రూ.95,500 నగదును అపహరించినట్లు గుర్తించి పోలీసులకు ఫిర్యాదు చేశారు.బాధితుడి ఫిర్యాదు మేరకు ఎస్ఐ వెంకట్ కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. రామగుండం సీఐ కృష్ణకుమార్ ఆధ్వర్యంలో ఎస్ఐ వెంకట్, కానిస్టేబుళ్లు తొడేటి అంజి, తీట్ల శ్రీనులతో ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసి దర్యాప్తు వేగవంతం చేశారు. పోలీసుల సమన్వయంతో సాగించిన విచారణలో పాత నేరస్థుడైన ఐత వెంకటేష్‌ను గుర్తించి అదుపులోకి తీసుకున్నారు. అతని వద్ద నుంచి చోరీకి గురైన మొత్తం రూ.95,500 నగదును స్వాధీనం చేసుకున్నారు.కేసు నమోదైన 24 గంటల్లోనే నిందితుడిని అరెస్టు చేసి, చోరీ సొత్తును పూర్తిగా రికవరీ చేసిన పోలీసు అధికారులను, సిబ్బందిని ఉన్నతాధికారులు అభినందించారు.

నేరాలు-దారుణాలు

చోరీ జరిగింది.. సీసీఎస్ రంగంలోకి దిగింది..

త్వరితగతిన కేసు ఛేదన!

గత అనుభవంతో రంగంలోకి అమీన్ సాబ్.. నిందితుడి పట్టివేత, నగదు రికవరీ...?

ఎన్టీపీసీ, ప్రభాతవార్త: తాళం పగులగొట్టి ఇంట్లోకి చొరబడి నగదు అపహరించిన చోరీ కేసును రామగుండం సీసీఎస్ పోలీసులు చాకచక్యంగా ఛేదించారు. రామగుండం ఎన్టీపీసీ లో ఓ కుటుంబం శుభకార్యం నిమిత్తం కరీంనగర్‌కు వెళ్లిన సమయంలో గుర్తుతెలియని దుండగుడు ఇంటి తాళం పగులగొట్టి బీరువాలోని నగదును అపహరించాడు.బాధితుల ఫిర్యాదుతో స్థానిక పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈ క్రమంలో రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని సీసీఎస్ బృందం కేసు ఛేదనపై ప్రత్యేక దృష్టి సారించింది. గతంలో అదే ప్రాంతంలో విధులు నిర్వహించిన అనుభవం ఉన్న అమీన్ సాబ్‌ను దర్యాప్తులో భాగస్వామ్యం చేయడంతో ఆయన తనకున్న స్థానిక పరిచయాలు, అనుభవం, ప్రత్యేక దర్యాప్తు నైపుణ్యంతో రంగంలోకి దిగారు. తనదైన శైలిలో చాకచక్యంగా వ్యవహరించి త్వరితగతిన నిందితుడిని పట్టుకోవడంతో పాటు చోరీకి గురైన నగదును కూడా రికవరీ చేసినట్లు సమాచారం.? సీసీఎస్ బృందం సమన్వయం.. అమీన్ సాబ్ అనుభవం.. వెరసి చోరీ కేసు త్వరితగతిన కొలిక్కి రావడంతో పోలీసుల పనితీరుపై ప్రశంసలు వ్యక్తమవుతున్నాయి. ఈ కేసు ఛేదనలో సీసీఎస్ సిబ్బంది చూపిన చొరవను ఉన్నతాధికారులు సైతం అభినందించినట్లు విశ్వసనీయ సమాచారం.?

మనోవేదనతో యువకుడి ఆత్మహత్య



చందుర్తి, నవంబర్ 07: ప్రభాతవార్త చిన్నతనంలోనే తల్లిదండ్రులు చనిపో యారనే మనోవేదనతో ఓ యువకుడు ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడిన ఘటన చందుర్తి మండలం తిమ్మా పూర్ గ్రామంలో శనివారం చోటు చేసుకుంది... పోలీసుల కథనం ప్రకారం గ్రామానికి చెందిన కొమ్ము శివతేజ (19) అనే యువకుడు చిన్నత నంలోనే తల్లిదండ్రులు చనిపోవ డంతో నానమ్మ పెద్దనాన్న సంరక్షణ లో ఉంటున్నాడు. పలుమార్లు నాకెవ్వరూ లేరు అంటూ బాధపడేవాడని, నేను బ్రతకడం వృధా అని పలుమార్లు ఏడ్చేవారని పెద్దనాన్న వెల్లడించారు. ఈ క్రమంలో శుక్రవారం రాత్రి పని పై బయటకు వెళ్ళొస్తానని చెప్పి అర్ధరాత్రి సుమారు 12 గంటలకు తాను ఉంటున్న ఇంట్లోని గదిలో లుంగీతో ఫ్యాన్ కు ఉరివేసు కొని ఆత్మహత్య చేసుకున్నట్లు పోలీసులు సమాచారం ఇచ్చారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేస్తున్న దర్యాప్తు చేపట్టినట్లు ఎస్సై రమేష్ తెలిపారు.

మండలంలో ఘోర రోడ్డు ప్రమాదం

ఎండపల్లి ప్రభాతవార్త ఎండపల్లి మండలం మారేడుపల్లి గ్రామంలోని ఐకెపి వద్ద ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ద్విచక్ర వాహనాన్ని లారీ ఢీకొట్టడంతో ద్విచక్ర వాహనంపై వెళ్తున్న భార్యాభర్తలకు తీవ్ర గాయాల య్యాయి. క్షతగాత్రులను స్థానికులు హుటాహుటిన ఆసుపత్రికి తరలిస్తుం డగా మార్గమధ్యలో భార్య ఆవుల ప్రణీత మృతి చెందారు. భర్త పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.



ఇందిరమ్మ ఇళ్లలో వెలుగుల దీపావళి

లబ్ధిదారుల కుటుంబాలతో కలిసి పండుగ సంబరాల్లో పాల్గొన్న చైర్‌పర్సన్ సమిండ్ల వాణి శ్రీనివాస్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త



:జగిత్యాల పట్టణంలో ప్రభుత్వం ప్రతిష్మాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకంలో భాగంగా, ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల కుటుంబాలతో కలిసి దీపావళి పండుగ వేడుకలను ఆనందోత్సాహాల మధ్య నిర్వహించారు.ఈ సందర్భంగా పట్టణంలోని 43వ వార్డులో గోడకాడి రాజేశ్వరి, 16వ వార్డులో దుమాల భాగ్యలక్ష్మి మ్మ శ్రీనివాస్ నివాసాల్లో నిర్వహించిన దీపావళి వేడుకల్లో మున్సిపల్ చైర్‌పర్సన్ సమిండ్ల వాణి శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ సత్యప్రణవ్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా లబ్ధిదారుల కుటుంబ సభ్యులను శాలువాలతో ఘనంగా సత్కరించి, స్వీట్లు తినిపించి దీపావళి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం కుటుంబ సభ్యులతో కలిసి దీపాలు వెలిగించి, టపాసులు కాల్చి పండుగ సంబరాల్లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ.. ప్రజల సొంతింటి కలను సాకారం చేసే గొప్ప సంకల్పంతో రూపొందించిన పథకమే ఇందిరమ్మ ఇళ్ల పథకమని పేర్కొన్నారు. ఈ పథకం ద్వారా పేద కుటుంబాలకు సొంతింటి కల నెరవేరడమే కాకుండా, తమ సొంతింటిలో కుటుంబ సభ్యులతో కలిసి పండుగలు జరుపుకోవడం వారి జీవితాల్లో కొత్త వెలుగులు నింపుతోందని అన్నారు.పేద, నిరుపేద కుటుంబాలకు సొంతింటి కలను సాకారం చేసేందుకు ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని ప్రతిష్మాత్మకంగా అమలు చేస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్‌లకు ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల తరఫున కృతజ్ఞతలు తెలియజేశారు.అలాగే, జగిత్యాల పట్టణ ప్రజలందరికీ దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలియజేస్తూ, ప్రతి ఇంటా దీపాల వెలుగులు నిండి, ప్రతి కుటుంబంలో సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు వెల్లివిరియాలని చైర్‌పర్సన్ ఆకాంక్షి ంచారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు దుమాల రాజ్ కుమార్, ఖాజా కమలుద్దీన్, హౌసింగ్ ఏఈ వందన, మున్సిపల్ అధికారులు, వార్డు అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

యూపఈ లో ఉద్యోగ అవకాశాలు

దరఖాస్తులకు ఆహ్వానం

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

యూఏఈ లోని నిర్మాణ రంగంలో ఉన్న వివిధ ఉద్యోగాల భర్తీకి అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా ఉపాధి కల్పనాధికారి బి.సత్యమ్మ ఒక ప్రకటనలో తెలిపారు.తెలంగాణ ప్రభుత్వ పరిధిలోని తెలంగాణ ఓవర్సీస్ మ్యాన్‌పవర్ కంపెనీ లిమిటెడ్ ఆధ్వర్యంలో ఈ ఎంపిక ప్రక్రియ జరుగుతుందని,జగిత్యాల జిల్లాకు చెందిన ఆసక్తిగల నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు.ఈ ప్రకటన ప్రకారం సాధారణ సహాయకులు,షట్టరింగ్ వడ్రంగులు,స్టీల్ ఫిక్సర్లు,మేస్త్రీలు ఖాళీలను భర్తీ చేయనున్నారు.సాధారణ సహాయకులకు ఎలాంటి నైపుణ్య పరీక్ష ఉండదని,వీరికి నెలకు ఏఈడి 1,050 వేతనం అందిస్తారని తెలిపారు. అలాగే మిగిలిన వృత్తిపరమైన పోస్టులకు నెలకు ఏఈడి 1,350 చొప్పున వేతనంతో పాటు కంపెనీ నిబంధనల ప్రకారం అదనపు బోనస్ ఇవ్వబడుతుందని వెల్లడించారు.ఈ ఉద్యోగాలకు 22 నుండి 42 సంవత్సరాల వయోపరిమితి కలిగిన అభ్యర్థులు అర్హులని, ఎంపికైన వారికి 2 సంవత్సరాల ఒప్పంద కాలపరిమితి ఉంటుందని పేర్కొన్నారు.ఎంపికైన అభ్యర్థులకు కంపెనీ నిబంధనల ప్రకారం ఉచిత విమాన టికెట్,ఉచిత వసతి,రోజుకు మూడు పూటలా భోజనం ఉచిత రవాణా సౌకర్యం కల్పిస్తారని తెలిపారు.ఆసక్తి ఉన్న అభ్యర్థులు 08035524946 నంబర్‌కు మిస్డ్ కాల్ ఇవ్వడం ద్వారా లేదా ప్రకటనలో ఇచ్చిన క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేసి తమ పేర్లను నమోదు చేసుకోవచ్చని తెలిపారు.ఇతర వివరాలకు కార్యాలయ ఫోన్ నంబర్ 04023342040 లేదా అధికారిక వెబ్‌సైట్ ను సంప్రదించవచ్చని ఉపాధి కల్పనాధికారి వివరించారు.

సుదర్శన్ గౌడ్ పార్థివ దేహానికి నివాళులర్పించిన మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి

జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:



ఉక్రెయిన్ యుద్ధంలో దురదృష్టవశాత్తు ప్రాణాలు కోల్పోయిన జగిత్యాల మండలం హస్నాబాద్ గ్రామానికి చెందిన వావిలాల సుదర్శన్ గౌడ్ పార్థివ దేహానికి మాజీ మంత్రి,ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి శనివారం పూలమాలలు వేసి అశ్రునయనాల మధ్య నివాళులర్పించారు. ఉపాధి నిమిత్తం సుదూర ప్రాంతమైన ఉక్రెయిన్‌కు వెళ్లిన సుదర్శన్ గౌడ్ యుద్ధ వాతావరణంలో ప్రాణాలు కోల్పోవడం తీరని విషాదమని ఆవేదన వ్యక్తం చేశారు.హస్నాబాద్‌కు చేరుకున్న సుదర్శన్ గౌడ్ భౌతికకాయాన్ని చూసి విలపిస్తున్న ఆయన కుటుంబ సభ్యులను జీవన్ రెడ్డి పరామర్శించి ఓదార్చారు.కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ,ఈ తీవ్ర దుఃఖ సమయంలో అధైర్యపడవద్దని,తామంతా అండగా ఉంటామని హామీ ఇచ్చారు.ఉపాధి కోసం వెళ్లి ఇలా అకాల మరణం చెందడం ఆ కుటుంబానికి తీరని లోటని ఆయన ఆవేదన చెందారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు,వివిధ రంగాల ప్రముఖులు గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని సుదర్శన్ గౌడ్‌కు తుది నివాళులు అర్పించారు.

హ్యూమన్ రైట్స్ జస్టిస్ ఫోరమ్ మహిళా ప్రెసిడెంట్ గా కూచన నాగ జ్యోతి

నాగజ్యోతి నియామకం పట్ల పలువురి హర్షం

జగిత్యాల టౌన్,ప్రభాత వార్త



నవంబర్ ..తెలంగాణ రాష్ట్రంలో కార్యకలాపాలు కొనసాగిస్తున్న తెలంగాణ హ్యూమన్ రైట్స్ జస్టిస్ ఫోరం వరంగల్ జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలిగా కూచన నాగ జ్యోతిని నియామకం పట్ల శనివారం ఒక ప్రకటనలో పలువురు హర్షం వ్యక్తం చేశారు. నాగజ్యోతి పాత్రికేయురాలిగా చాలా కాలం పనిచేశారాని, ఆమెకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నెరవేర్చరాని, అలాగే సమస్యలపై స్పందిస్తూ పోరాట పటిమ గల మంచి నాయకురాలని పలువురు కొనియాడారు. ఈ బాధ్యతను అప్పగించిన చైర్మన్ డా.వ్యాసభట్ శ్రీవాణికి, నియామకానికి కృషి చేసిన డా.సత్యనారాయణ దేవరకొండ (సనత్) కి, జగిత్యాల జిల్లా సర్పంచుల సంఘం మాజీ అధ్యక్షులు, జగిత్యాల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎన్నం కిషన్ రెడ్డి తో పాటు పలువురు కృతజ్ఞతలు తెలిపారు.మానవ హక్కుల పరిరక్షణ కోసం శక్తి మేరకు పనిచేయడమే కాకుండా బాధితులకు అండగా నిలిచి సామాజిక బాధ్యతను పెంచుతూ, సంస్థ అభివృద్ధికి తొడ్పాటు అందించాలని వారు ఆకాంక్షించారు.జగిత్యాల, కరీంనగర్ జిల్లాల నుండి కూచన నాగజ్యోతి నియామకం పట్ల గోళ్ళ తిరుపతి, మంద మధు, గంగారెడ్డి, జానకి, శిరీష,పద్మారెడ్డి, లావణ్య,సుజాత,వనజ, అపర్ణ, శారదా, స్వాతి, సులోచన,లక్షి మ్మ, స్వప్న, గంగలక్షి మ్మ, అనూష తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

రైతులు ఆరుతడి పంటలు వేసుకోవాలి

మల్యాల ,ప్రభాతవార్త;



రాబోయే యాసంగిలో రైతులు ఆరుతడి పంటలే వేసుకోవాలని మల్యాల మండల వ్యవసాయ అధికారి చంద్ర దీపక్ కోరారు, శనివారం మండలంలోని తాటి పల్లిలో రైతులకు అవగాహన కల్పించారు, ప్రభుత్వం ఆదేశాల మేరకు, భూగర్భ జలాలు తగ్గినందున రాబోయే కరువు పరిస్థితులను ఎదుర్కొనేందుకు రైతులు ఆరుతడి పంటలు వేసుకోవడం మేలని అన్నారు, పంట పొలాలలో ఫామ్ పాండ్ ఏర్పాటు వల్ల భూగర్భ జలాలు పెరుగుతాయి అన్నారు, అంతేకాకుండా ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో తక్కువ నీటితో ఎక్కువ లాభాలు వచ్చే కూరగాయల సాగు ఆయిల్ ఫామ్ సాగు, మామిడి తోటల పెంపకం పై రైతులు దృష్టి సారించాలన్నారు, రైతులకు సోలార్ పెన్సిల్ డ్రిప్ పరికరాలు రాయితీ కొరకు ఉద్యాన శాఖ అధికారులను సంప్రదించాలన్నారు, కార్యక్రమంలో సర్పంచ్ మెట్పల్లి లత, ఉపసర్పంచ్ లక్ష్మణచారి, ఏ ఈ ఓ శ్రీనివాస్, పంచాయతి కార్యదర్శి శివ ప్రసాద్ పాల్గొన్నారు,

కోరుట్ల వార్త



కథలాపూర్ పిహెచ్సి సందర్శించిన డిప్యూటీ డిఎంహెచ్ఓ

కథలాపూర్, ప్రభాతవార్త :



మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జగిత్యాల జిల్లా డిప్యూటీ డాక్టర్ ఎన్. శ్రీనివాస్ శనివారం తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా హాస్పిటల్ లోని ఓపిడి రిజిస్టర్స్, వ్యాక్సినేషన్ ఐఎల్ఆర్ మెయింటెనెన్స్, ల్యాబ్ నిక్షయ్ ఎంట్రన్స్ పరిశీలించారు. ఆరోగ్య కేంద్రంలోని సిబ్బంది పనితీరు, అటెండర్ అటెండెన్స్ రిజిస్టర్ లను పరిశీలించి పలు సూచనలు ఇచ్చారు. కేంద్రానికి వచ్చే రోగుల పట్ల మర్యాదగా వ్యవహరిస్తూ వారికి అన్ని రకాల వైద్య సదుపాయాలు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్య, ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

పాడుబడిన బావిలో మందులు, వైద్య సామగ్రి పడవేతపై విచారణ

కోరుట్ల, ప్రభాతవార్త :



పట్టణంలోని అయ్యప్పగుట్ట సమీపంలోని ఒక పాడుబడిన బావిలో మందులు, మెడికల్ సర్జికల్ సామగ్రిని పడవేసినట్లు పలు వార్తాపత్రికల్లో వచ్చిన కథనాల నేపథ్యంలో ఆ ప్రాంతాన్ని డిప్యూటీ డిఎంహెచ్ఓ శ్రీనివాస్ సందర్శించి ప్రాథమిక పరిశీలించారు. ప్రాథమిక పరిశీలనలో కొన్ని గడువు ముగిసిన మందులు ఉన్నట్లు గుర్తించగా, 2023-24 సంవత్సరాలకు సంబంధించినవిగా ప్రాథమికంగా తెలుస్తోందన్నారు. ప్రజారోగ్య పరిరక్షణకు వైద్య ఆరోగ్యశాఖ కట్టుబడి ఉందన్నారు.

పద్మశాలి సంఘ కమ్యూనిటీ హాల్ కై నిధుల మంజూరీ

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త :



.కోరుట్లమండలంలోని పైడిమడుగు గ్రామంలో పద్మశాలి సంఘం కమ్యూనిటీ హాల్ కోసం నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ ఎంపీ నిధుల నుండి రూ.2లక్షల 50వేలు మంజూరు కాగా, ఇందుకు సంబంధించిన ప్రొసీడింగ్ కాపీని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ వై. అనూప్ రావు, బీజేపీ జగిత్యాల జిల్లా అధ్యక్షులు రాచకొండ యాదగిరి బాబు పద్మశాలి సంఘం సభ్యులకు గ్రామ బీజేపీ నాయకులతో కలిసి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజల సంక్షేమం అభివృద్ధి కోసం ఎంపీ ధర్మపురి అరవింద్ ప్రత్యేక చొరవ చూపుతున్నారని తెలిపారు. అభివృద్ధికి సహకరించిన ఎంపీకి పద్మశాలి సంఘం తరఫున కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బడుగు భూమేష్, ఉప సర్పంచ్ గాంధారి సుజాత శ్రీనివాస్, వార్డు మెంబర్ ఆకుపత్తిని నిరంజన్, మండల అధ్యక్షులు పంచిరి విజయ్, జిల్లా ఉపాధ్యక్షులు గుగ్గిల తుకారాం గౌడ్, జిల్లా కార్యదర్శి సుధవేణి మహేష్ గౌడ్, జిల్లా ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షులు అంబల్ల సుదర్శన్, సీనియర్ నాయకులు సంకు నరేంధర్, తోట పెద్ద లింగారెడ్డి,పద్మశాలి సంఘం అధ్యక్షులు అంకం బాబులల్లు ఉపాధ్యక్షులు అంకం శ్రీధర్, సంఘ కార్యవర్గ సభ్యులు, మహిళలు, బీజేపీ నాయకులు శ్రీపతిరెడ్డి,చంద్రశేఖర్, అశోక్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పెద్దపల్లి అభివృద్ధికి అన్ని వర్గాల ప్రజల సహకారం అవసరం

పెద్దపల్లి మున్సిపల్ చైర్మన్ నూగిల్ల మల్లయ్య ... మున్సిపల్ కార్యాలయంలో సాధారణ సమావేశం

పెద్దపల్లి, ప్రభాతవార్త: పెద్దపల్లి పట్టణంలో చేపట్టే అభివృద్ధి కార్యక్రమాలకు ప్రజలు, వ్యాపార వర్గాలు సహకరించాలని మున్సిపల్ చైర్మన్ నూగిల్ల మల్లయ్య విజ్ఞప్తి చేశారు. శనివారం మున్సిపల్ కార్యాలయంలో ఆయన అధ్యక్షతన సాధారణ సమావేశం నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు ఆధ్వర్యంలో మున్సిపల్ కౌన్సిల్ సహకారంతో పట్టణ అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు తెలిపారు. జెండా చౌరస్తా నిత్యం రద్దీగా ఉండే ప్రధాన కూడలి కావడంతో అక్కడ 150 అడుగుల భారత జాతీయ పతాకంతో కూడిన ఫ్లాగ్ మాస్ట్ ఏర్పాటు చేయాలని ప్రతిపాదించినట్లు చెప్పారు. ఈ ఏర్పాటు ద్వారా పౌరుల్లో దేశభక్తిని పెంపొందించడంతో పాటు పట్టణ సౌందర్యాన్ని మెరుగుపరచి పౌర గర్వాన్ని చాటిచెప్పవచ్చని పేర్కొన్నారు. మరోవైపు, కమాన్ చౌరస్తా వద్ద ఉన్న ఇరుకైన అర్చ్ కారణంగా రాకపోకలకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని, పట్టణంలో రద్దీ పెరిగి రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని వివరించారు. ప్రస్తుత కమాన్‌ను తొలగించి దాని స్థానంలో నూతన అర్చ్ నిర్మించనున్నట్లు వెల్లడించారు. మెయిన్ రోడ్డు విస్తరణ పనుల్లో భాగంగా రహదారి మధ్యలో ఉన్న రాళ్లచెట్టును తొలగించేందుకు ప్రధాన రహదారి వ్యాపారులు, ఇతర పెద్దమనుషులతో చర్చించి చర్యలు తీసుకుంటామని



తెలిపారు. పట్టణ, వ్యాపార, వాణిజ్య, వర్తక సంఘాల నాయకులు ఈ పనులకు తోడ్పడాలని కోరారు. సమావేశంలో ఇతర అభివృద్ధి పనులకు సంబంధించిన అంశాలపై కౌన్సిల్ సభ్యులు ఏకగ్రీవంగా తీర్మానాలు ఆమోదించారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్, వైస్ చైర్ పర్సన్ ముస్కాన్ నాజ్ నయ్యర్ అలీ, కౌన్సిల్ సభ్యులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

రాష్ట్రంలో సాగునీటి అవసరాలకు కాళేశ్వరం అత్యంత కీలకం



అన్నారం, సుందిళ్ల బ్యారేజీల మరమ్మత్తులు వెంటనే ప్రారంభించాలి

రాబోయే నీటి సంక్షోభాన్ని కి ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలి..

మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్

మానకొండూర్, ప్రభాతవార్త: తెలంగాణలో రాబోయే నీటి సంక్షోభాన్ని దృష్టిలో ఉంచుకొని కాళేశ్వరం ప్రాజెక్టులో భాగమైన అన్నారం, సుందిళ్ల బ్యారేజీల మరమ్మత్తులను ప్రభుత్వం తక్షణమే ప్రారంభించాలని కరీంనగర్ మాజీ ఎంపీ వినోద్ కుమార్ డిమాండ్ చేశారు. శనివారం మానకొండూర్ మండల కేంద్రంలోని బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జి.వి. రామకృష్ణారావు నివాసంలో ఏర్పాటుచేసిన విలేక రుల సమావేశంలో మాజీ ఎంపీ వినోద్ కుమార్ మాట్లాడుతూ అన్నారం, సుందిళ్ల బ్యారేజీల మరమ్మత్తులను ఆరు మాసంలో, మేడిగడ్డ బ్యారేజీ మరమ్మత్తులను వచ్చే ఏడాది జూన్ 28 నాటికి పూర్తి చేస్తామని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించినట్లు పత్రికల్లో వచ్చిన వార్తలను ప్రస్తావించారు. ఈ మరమ్మతులు త్వరగా పూర్తిచేస్తామని ప్రభుత్వం చెబుతు న్నప్పుడు, గత మూడు సంవత్సరాలుగా ఎందుకు జాప్యం చేసిందని ప్రశ్నించారు. ఎన్ డి ఎస్ ఏ నివేదిక పేరుతో కాలయాప ననేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ నివేదికను సాకుగా చూపిస్తూ రాష్ట్ర ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్టు మరమ్మతుల విషయంలో కాలయాపన చేసిందని వినోద్ కుమార్ ఆరోపించారు. తెలంగాణ రాష్ట్రంలో నీటి సంక్షోభం ముంచుకొస్తున్నా ప్రభుత్వానికి ముందుచూపు లేదన్నారు. నవంబర్, జూన్, జూలై వరకు వర్షాలు లేకుండా ఉండే పరిస్థితుల్లో తెలంగాణలో తాగునీరు, సాగునీటి అవసరాలను ఎలా తీర్చాలనే దానిపై ప్రభుత్వం ముందస్తు ప్రణాళిక రూపొందించుకోవాలని సూచించారు. ఎల్‌నినో ప్రభావం వల్ల వర్షాలు తగ్గే ప్రమాదం ఉందని బీఆర్ఎస్ నాయకత్వం గత ఆరు నెలలుగా హెచ్చరిస్తోం దన్నారు. ముఖ్యంగా పూర్వ కరీంనగర్ జిల్లాతో పాటు వరంగల్, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మెదక్, నిజామాబాద్ జిల్లాల ప్రజలు, రైతులు నీటి కొరతను ఎదుర్కొనే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. తాగునీరు, సాగునీరు మాత్రమే కాకుండా ప్రజల నిత్యావసరాలకు కూడా నీటి కొరత ఏర్పడే పరిస్థితి రావచ్చని హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు పట్టిన శని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత కేసీఆర్, బీఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో ఎల్లంపల్లి, సుందిళ్ల, అన్నారం, మేడిగడ్డ, సమ్మక్క- సారక్క, సీతారామ ప్రాజెక్టుల నిర్మాణం చేపట్టమన్నారు. రాజకీయ విమర్శలు పక్కనపెట్టి ప్రజల ప్రయోజనాలకు ప్రాధాన్యత ఇవ్వాలి కాళేశ్వరం ప్రాజెక్టును గతంలో 'కూలేశ్వరం' అంటూ విమర్శించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఇప్పుడు అదే ప్రాజెక్టు బ్యారేజీల మరమ్మతులను చేపట్టాల్సిన అవస రాన్ని అంగీకరించారని వాక్యానించారు. ఈ సమావేశంలో మానకొండూర్ మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్, మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణ రావు, మాజీ జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ సిద్ధం వేణు, జి.వి. రామకృ ష్ణారావు, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు తాళ్ల పెల్లి శేఖర్ గౌడ్, శ్రీనివాస్ రెడ్డి, దేవేందర్ రెడ్డి, రమేష్, నాగి శేఖర్, సర్పంచులు ఎరుకల శ్రీనివాస్ గౌడ్, పార్నంది కిషన్, శ్రీనివాస్ నాయకులు పాల్గొన్నారు.

నిజామాబాద్‌లో జాతీయ అధ్యక్షుడు

నితిన్ నబీన్ పర్యటన

ఎంపీ అర్వింద్ ధర్మపురి విజ్ఞప్తికి సానుకూల స్పందన

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త: దేశవ్యాప్తంగా భారతీయ జనతా పార్టీ చేపడుతున్న వివిధ యాత్రలు, కార్యక్రమాల్లో భాగంగా నిజామాబాద్‌లో కూడా పర్యటించి, యాత్ర నిర్వహించాలని నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అర్వింద్ బీజేపీ జాతీయ అధ్యక్షులు నితిన్ నబీన్‌ను కోరడంతో సానుకూలంగా స్పందించాలని ఎంపీ అరవిందు పేర్కొన్నారుఈ సందర్భంగా ఎంపీ అర్వింద్ మాట్లాడుతూ, నిజామాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం పార్టీకి ప్రత్యేక ప్రాధాన్యత కలిగిన ప్రాంతమని, ఇక్కడ పార్టీ కార్యకర్తలు ప్రజలతో మమేకమై వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని వివరించారు. జాతీయ స్థాయి నాయకత్వం నిజామాబాద్‌లో పర్యటించడం ద్వారా పార్టీ శ్రేణుల్లో మరింత ఉత్సాహం



నెలకొనడంతో పాటు, ప్రజలతో ప్రత్యక్షంగా మమేకమయ్యే అవకాశం కలుగుతుందని తెలిపారు.ఎంపీ అర్వింద్ విజ్ఞప్తిపై జాతీయ అధ్యక్షులు నితిన్ నబీన్ సానుకూలంగా స్పందించారు. ప్రస్తుతం తెలంగాణ రాష్ట్ర పర్యటనకు సంబంధించిన షెడ్యూల్ ఇంకా ఖరారు కాలేదని, పర్యటన తేదీలు, కార్యక్రమాలు ఖరారైన వెంటనే నిజామాబాద్‌లో కూడా యాత్ర నిర్వహించే అంశాన్ని పరిశీలిస్తానని ఎంపీకి తెలిపారు.జాతీయ అధ్యక్షులు తన విజ్ఞప్తిపై సానుకూలంగా స్పందించడం పట్ల ఎంపీ అర్వింద్ ధర్మపురి సంతోషం వ్యక్తం చేశారు. తెలంగాణ పర్యటన ఖరారైన అనంతరం నిజామాబాద్ పర్యటనకు సంబంధించి తగిన ఏర్పాట్లు, కార్యక్రమాల రూపకల్పనపై పార్టీ నాయకులు, కార్యకర్తల తో సమన్వయం చేసుకుంటామని తెలిపారు. దీపావళి పండుగ అనంతరం ఢిల్లీలో జాతీయ అధ్యక్షులు నితిన్ నబీన్‌ను ప్రత్యక్షంగా కలిసి, నిజామాబాద్ పర్యటనకు అధికారికంగా ఆహ్వానించనున్నట్లు ఎంపీ అర్వింద్ వెల్లడించారు. జాతీయ అధ్యక్షుల పర్యటన ద్వారా నిజామాబాద్ ప్రాంతంలో పార్టీ కార్యక్రమాలకు మరింత ప్రాధాన్యత లభిస్తుందని, కార్యకర్తలకు జాతీయ నాయకత్వంతో నేరుగా మమేకమయ్యే అవకాశం కలుగుతుందని ఎంపీ అర్వింద్ పేర్కొన్నారు.



దీపావళి పండుగను ఆనందోత్సాహాలతో జరుపుకోవాలి

ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి నరేందర్ రెడ్డి

కొత్తపల్లి ప్రభావత వార్త

హిందూ సంప్రదాయాలలో దీపావళి పండుగకు చాలా ప్రత్యేకత ఉందని దీపాల పండుగతో ప్రతి ఒక్క ప్రతి ఇంట్లో ఐశ్వర్యం, ఆరోగ్యం కలుగుతాయని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ నరేందర్ రెడ్డి స్థానిక కొత్తపల్లి లోనీ ఆల్ఫోర్స్ ఈ టెక్నో స్కూల్లో నిర్వహించిన దీపావళి , మిస్ మ్యాచింగ్ కార్యక్రమాలకు ముఖ్య అతిథిగా హాజరైన వారు మాట్లాడారు ప్రాంగణంలో ఏర్పాటు చేసినటు వంటి దీపాలను వెలిగించి శ్రీ మహాలక్ష్మి మాత చిత్రపటానికి పూలమాల వేసి ప్రత్యేక పూజలు కార్యక్రమాన్ని నిర్వహించి దీపావళి వేడుకలను ప్రారం భించారు. దీపాల వెలుగులు ప్రతి ఇంట ఆనందాన్ని ప్రతి కుటుంబంలో సంతోషాన్ని ప్రతి ఒక్కరి జీవితంలో నూతన ఆశలను నింపుతుందని అన్నారు. దీపావళి పండుగ మనకు ఐక్యత, ప్రేమా, సోదర భావం, ధర్మం, మరియు మానవతా విలువలను చాటిచెప్పుతున్నదని పేర్కొన్నా రు. విద్యార్థులు, యువత, పర్యావరణహిత దీపావళిని జరుపుకోవాలని బాణాసంచా వినియోగంలో తగిన జాగ్రత్తలు పాటించాలని మరియు కాలుష్యాన్ని తగ్గించే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని సూచించారు. ఈ దీపావళి పండుగ ప్రతి ఒక్కరి జీవితాల్లో సుఖ సంతోషాలు ఆయురా రోగ్యాలు,



ఐశ్వర్యం మరియుమరియు విద్యార్థులు విజయాలు తీసుకురా వాలని ఆకాంక్షిస్తూ ప్రజలందరికీమరియు దీపావళి శుభాకాంక్షలు తెలిపా రు. వేడుకలలో భాగంగా విద్యార్థులు ప్రదర్శించినటువంటి పలు సాంస్కృతిక కార్యక్రమాలు చాలా అలరించాయి. మిస్ మ్యాచింగ్ కార్యక్రమంలో భాగంగా అనేక కార్యక్రమాలను చేపట్టారు మిస్ మ్యాచింగ్ లో భాగంగా ఒక వస్తువు మరొక వస్తువుకు భేదం, ప్రత్యేకతను ప్రస్ఫుటంగా చూపెట్టారు. కార్యక్రమం లో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీఐ రక్షక్ కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా అట్ల శ్రీనివాస్ రెడ్డి నియామకం

అవినీతి నిర్మూలనే నా లక్ష్యం – అట్ల శ్రీనివాస్ రెడ్డి



జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త: ప్రజల హక్కుల పరిరక్షణ, ప్రభుత్వ పాలనలో పారదర్శకత, అవినీతి నిర్మూలన లక్ష్యంగా పనిచేస్తున్న ఆర్టీఐ రక్షక్ కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా అట్ల శ్రీనివాస్ రెడ్డిని రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు ఆర్టీఐ సతీష్ నియమించారు. ఈ సందర్భంగా రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు ఆర్టీఐ సతీష్ మాట్లాడుతూ, సమాచార హక్కు చట్టంపై ప్రజల్లో అవగాహన పెంపొందించి, ఆర్టీఐ ఉద్యమాన్ని గ్రామస్థాయి వరకు విస్తరించాలని సూచించారు. జిల్లా అధ్యక్షులు చెన్నూరి ప్రవీణ్ మాట్లాడుతూ శ్రీనివాస్ రెడ్డి సేవలు, అనుభవం సంస్థ బలోపేతానికి ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు. నూతన ప్రధాన కార్యదర్శి అట్ల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, తనకు ఈ బాధ్యత అప్పగించిన రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు ఆర్టీఐ సతీష్, జిల్లా అధ్యక్షులు చెన్నూరి ప్రవీణ్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రతి మండలంలో యువతకు సమాచార హక్కు చట్టంపై అవగాహన కల్పించడం, ప్రభుత్వ పథకాలు మరియు నిధుల వినియోగంపై ప్రజలకు సమాచారం అందించడం, అవినీతి, అక్రమాలపై చట్టబద్ధంగా పోరాడటం తన ప్రధాన లక్ష్యాలని అన్నారు. అవినీతి నిర్మూలన కోసం ప్రజలతో కలిసి నిరంతరం కృషి చేస్తాను అని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కార్యవర్గ సభ్యులు, సంస్థ నాయకులు, కార్యకర్తలు నూతన ప్రధాన కార్యదర్శికి అభినందనలు తెలిపారు.

కోరుట్ల నియోజకవర్గ అభివృద్ధికి సహకరించండి

సీఎం రేవంత్ రెడ్డిని కోరిన కొమిరెడ్డి కరంచంద్

మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌తో కలిసి ముఖ్యమంత్రితో భేటీ

మెట్ పల్లి డివిజన్, ప్రభాతవార్త

:టీపీసీసీ సీనియర్ నాయకులు కొమిరెడ్డి కరంచంద్ శనివారం హైదరాబాద్‌లోని ముఖ్యమంత్రి నివాసంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డిని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌తో కలిసి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నియోజకవర్గ అభివృద్ధికి సంబంధించిన పలు కీలక అంశాలపై ముఖ్యమంత్రితో చర్చించారు.నియోజకవర్గంలో ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పన, పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులు, ప్రజా సమస్యల పరిష్కారం తదితర అంశాలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. నియోజకవర్గ సమగ్ర అభివృద్ధికి అవసరమైన నిధులు మంజూరు చేయడంతో పాటు, అభివృద్ధి కార్యక్రమాలకు ప్రభుత్వ పరంగా సహకారం అందించాలని కోరారు.ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులకు



ప్రాధాన్యత కల్పించాలని, నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రిని కోరినట్లు పేర్కొన్నారు. ఈ భేటీలో మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కూడా పాల్గొన్నారు.నియోజకవర్గ అభివృద్ధి, ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వ పెద్దల దృష్టికి స్థానిక సమస్యలను తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తున్నట్లు కొమిరెడ్డి కరంచంద్ స్థానిక విలేకరులతో తెలిపారు.

కపై మీ సేవ కేంద్రాల్లో పహాణీ నకళ్లురైతులకు అందుబాటులోకి కొత్త సేవ.

. బయోమెట్రిక్ విధానంపై వెసులుబాటు కల్పించాలని విజ్ఞప్తి

ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు వ్యవసాయ భూములకు సంబంధించిన పహాణీ నకళ్లను ఇకపై మీ సేవ కేంద్రాల ద్వారా అందించేందుకు చర్యలు చేపట్టింది. ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుకు తెలంగాణ మీసేవ ఫెడరేషన్ ప్రతినిధులు పహాణీ సేవలను మీ సేవ కేంద్రాల ద్వారా అందుబాటులోకి తీసుకురావాలని విజ్ఞప్తి చేశారు. దీనిపై మంత్రి సానుకూలంగా స్పందించి సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేయడంతో శనివారం నుంచి రాష్ట్రవ్యాప్తంగా మీ సేవ కేంద్రాల్లో పహాణీ సేవలు అందుబాటులోకి వచ్చాయి.అయితే పహాణీ నకలు పొందాలంటే రైతు స్వయంగా మీ సేవ కేంద్రానికి వెళ్లి బయోమెట్రిక్ ద్వారా వేలిముద్ర ధ్రువీకరణ చేయించుకుని, నిర్ణీత రుసుము చెల్లించాల్సి ఉంటుంది. ఈ విధానం వృద్ధ రైతులు, దూర ప్రాంతాల్లో నివసించే రైతులకు కొంత ఇబ్బందికరంగా మారే అవకాశం ఉందని పలువురు అభిప్రాయపడుతున్నారు.ఈ నేపథ్యంలో బయోమెట్రిక్ విధానానికి బదులుగా ఓటీపీ ద్వారా పహాణీ నకళ్లను పొందే వెసులుబాటు కల్పించాలని రైతులు, ప్రజలు ప్రభుత్వాన్ని కోరుతున్నారు. ఓటీపీ విధానం అమలులోకి వస్తే రైతులకు మరింత సౌకర్యవంతంగా సేవలు అందుతాయని వారు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. పహాణి నకళ్ళ సర్వీసు అందుబాటులోకి రావడంతో మీసేవ నిర్వాహకులు తమకు కొంత ఆదాయం పెంచుకునే అవకాశం కలిగిందని ఇందుకు సహకరించిన మంత్రి శ్రీధర్ బాబుకు, సంబంధిత అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.

వెలుగుల వేడుకకు వేళాయే

నేడు దీపావళి
పేలిన టపాసుల ధరలు !
కిటకిటలాడిన మార్కెట్లు
(పరకాల ప్రభాత వార్త)

వెలుగు జిలుగుల దీపావళి వచ్చేసింది. సరదాలు.. సంబురాలు.. చిటపటలాడే పటాకులు.. సయ్యని వెళ్లే రాకెట్లు.. చిచ్చుబుడ్ల జిగేళ్లు.. విష్ణుచక్రాల కాంతులు.. కితకితలు పెట్టే భూచక్రాలు.. కొత్త బట్టల మెరుపులు.. మిఠాయిలు ఘుమఘుమలు.. ఇలా చిన్నా పెద్ద అందరూ సరదాగా గడిపే పటాకుల పండుగ.. అదివారం పండుగను కనుల పండువగా నిర్వహించేందుకు పరకాల డివిజన్ సిద్ధమైంది. పటాకులు, స్వీట్ల దుకాణాలు, బస్టాండ్లు కిటకిటలాడుతుండగా.. షాపింగ్ మాల్స్ జనాలతో నిండిపోయాయి. పరకాల డివిజన్ ప్రజలు దీపావళిని ఘనంగా జరుపుకోవడానికి సిద్ధమయ్యారు. ఆదివారం ధనలక్ష్మీ దేవి పూజలను నిర్వహించేందుకు వాణిజ్య సంస్థలు, దుకాణాదారులు, ప్రజలు ఏర్పాట్లు చేసుకున్నారు. పటాకులు, నోరూరించే మిఠాయిలు, పేనీల అమ్మకాలు జోరందుకున్నాయి. దుకాణాలను విద్యుత్ కాంతులతో వెలిగిపోయేలా ముస్తాబుచేశారు. దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకొని పండుగకు అవసరమైన వస్తువుల అమ్మకాలు కొనుగోళ్లతో మార్కెట్ సందడిగా మారింది. పూలు, పూజాసామగ్రి, ఖాతా పుస్తకాలు భారీగా విక్రయిస్తున్నారు. అందరూ అమితానందంగా ఇష్టపడే పేనీలకు డిమాండ్ పెరిగింది.

జోరుగా పటాకుల విక్రయాలు...

దీపావళి పండుగ అంటేనే రక్కున గుర్తొచ్చేది పటాకులు.. వివిధ రకాల క్రాకర్స్‌ను కాల్చడంతో చిన్నారుల నుంచి పెద్దల వరకు ఎంతో ఉత్సాహం చూపుతారు. మూడు రోజుల ముందు నుంచే పటాకుల దుకాణాలు వెలిశాయి. దీంతో కొనుగోళ్లు షురూ అయ్యాయి. పరకాల పట్టణ కేంద్రంలోని జూనియర్ కళాశాల మైదానంలో దుకాణాలు ఏర్పాటు చేశారు. 20 స్టాల్స్‌ను ఏర్పాటు చేయగా అందులో వివిధ రకాల పటాకులు ఉన్నాయి. సురుసుర బత్తులు, మిరపకాయ టపాసులు, ఎల్లిపాయ బోనాలు, పెన్సిల్ బోనాల్, చిట్‌పట్‌లు, గన్నులు, రీల్ బోనాలు, లక్ష్మీ బోనాలు, అగ్గిపెట్టె బోనాలు, పాము బోనాలు, చిచ్చుబుడ్లతోపాటు 12 షాట్స్, 60 షాట్స్, 120 షాట్స్, హండ్రెడ్ వాలా, టుహండ్రెడ్ వాలా, టూథౌసెండ్ వాలా..,



ఫైథౌసెండ్ వాలాలు ఉన్నాయి. రూ.5 నుంచి రూ.5 వేల వరకు ధరల అందుబాటులో ఉన్నాయి. ఈ ఏడాది నూతనంగా బుల్లెట్ గన్, కలర్‌షాక్‌లు కూడా వచ్చాయి. వివిధ డిజైన్లలో లాంతర్లు, ఏనుగు బొమ్మలతో ఆకట్టుకునేలా దీపాలు ఉన్నాయి. అమావాస్యనాడు వెలిగించే దీపాలతో వచ్చే అగ్నితో తేజస్సు, ఆహారాన్ని పొందుతారు. దీంతో దీపాల్లోని నీలం, పసుపు, తెలుపు రంగులు మానవ మనుగడకు సమస్త గుణముల సమ్మేళనంగా చెబుతుంటారు. కొత్తగా వెండి, బంగారం ఆభరణాలు కొనుగోలు చేసి లక్ష్మీ పూజలో పెడితే ఐశ్వైర్యాలు సిద్ధిస్తాయని, ధనలక్ష్మీ, కుబేరులను భక్తి శ్రద్ధలతో పూజిస్తారు. ఇలా ధనత్రయోదశి రోజు ఏ వస్తువు కొన్నా అది అమృతభాండం అవుతుందని నమ్ముతారు.

పెరిగిన ధరలు...

గతేడాది కన్నా ఈసారి 30 శాతం ధరలు అదనంగా పెరిగాయి. దీంతో అమ్మకాలు తక్కువగా జరిగే అవకాశం ఉన్నదని, లాభాలు కూడా అంతంతే వస్తున్నాయని వ్యాపారులు వాపోతున్నారు. ధరలు పెరుగుతున్నా పండుగ రోజు క్రాకర్స్‌ను కాల్చాక తప్పదు. ధర ఎంతున్నా కొనుగోళ్లు చేయాల్సింది.

మార్కెట్లలో సందడి...

దీపావళి పండుగ రోజు ఇండ్లల్లో దీపాలు వెలిగించుకుంటారు. మట్టితో తయారు చేసిన ప్రమిదలు మార్కెట్‌లోకి వివిధ రకాల్లో వచ్చాయి. సైజుల మేరకు ధర నిర్ణయించి విక్రయిస్తున్నారు. ఈ మట్టి ప్రమిదలను వెలిగించిస్తుంటారు. ఈ సీజన్‌లో వచ్చే బంతి, చామంతి పూలు కూడా రానులుగా పోసి అమ్ముతున్నారు. నోములకు ప్రత్యేకమైన మట్టికుండలతోపాటు రంగురంగులతో కూడిన కుండలు కూడా మార్కెట్ అందుబాటులో ఉన్నాయి. అలాగే మిఠాయి దుకాణాలు, వస్త్ర దుకాణాలు కొనుగోలుదారులతో కిక్కిరిసి దర్శనమిస్తున్నాయి. మార్కెట్ సందడిగా మారాయి. ఆదివారం మరింత రద్దీ కనిపించే అవకాశం ఉన్నది.

జిల్లా స్థాయి వ్యాసరచనలో అభిరాం నాయక్ ప్రతిభ

బయ్యారం, ప్రభాతవార్త, నవంబర్ 7:

జిల్లా స్థాయి వ్యాసరచన పోటీల్లో బయ్యారం మండల విద్యార్థి అభిరాం నాయక్ ప్రథమ స్థానంలో నిలిచి తన ప్రతిభను నిరూపించుకున్నాడు. తెలంగాణ గుర్తింపు పొందిన పాఠశాలల యాజమాన్య సంఘం మహబూబాబాద్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన పోటీల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి ఈ విజయాన్ని అందుకున్నాడు. పీఆర్టీయూ బయ్యారం మండల అధ్యక్షుడు మోహన్ నాయక్ కుమారుడైన అభిరాంకు జిల్లా రవాణా అధికారి శంకర్ నాయక్,రూరల్ సీఐ అంజలి చేతుల మీదుగా జ్ఞాపికతో పాటు రూ.5 వేల నగదు బహుమతిని అందజేశారు.ఈ విజయంతో అభిరాం బయ్యారం మండలానికి ప్రత్యేక గుర్తింపు తీసుకొచ్చాడు. తమ కుమారుడి విజయానికి ప్రోత్సాహం అందించిన గీతాంజలి పాఠశాల యాజమాన్య బృందానికి మోహన్ నాయక్ దంపతులు కృతజ్ఞతలు తెలిపారు. విద్యార్థుల ఆసక్తి, ప్రతిభను గుర్తించి ప్రోత్సహించడం ద్వారా వారు మరిన్ని విజయాలు సాధించేందుకు అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. అభిరాంను ఉపాధ్యాయులు, కుటుంబ సభ్యులు, పలువురు అభినందించారు.



అంగన్వాడి విద్యార్థులకు యూనిఫామ్ లు పంపిణి

మెట్‌పల్లి రూరల్,ప్రభాతవార్త:



మండలంలోని జగ్గాసాగర్ గ్రామ అంగన్వాడీ కేంద్రంలో విద్యార్థులకు సర్పంచ్ పుల్ల జగన్ గౌడ్ శనివారం యూనిఫామ్ లు పంపిణీ చేశారు.ఈసందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. అంగన్వాడీకి వచ్చే పిల్లలు ప్రతిరోజు యూనిఫాంలో రావాలని,గ్రామస్తులు అంగన్వాడి సేవలను సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు.ఈకార్యక్రమంలో అంగన్వాడి సూపర్వైజర్ హేమలత,ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుజాత,అంగన్వాడీ టీచర్లు పద్మ,శారద, పూలమ్మ,తదితరులు పాల్గొన్నారు.

రజత పథకం అందుకున్న షణ్ముఖి శర్మకు సన్మానం

మెట్‌పల్లి రూరల్,ప్రభాతవార్త:



సామవేదం పూర్వ భాగం (మూలాంతం) విభాగంలో ఉత్తమ శ్రేణిలో ప్రతిభ కనబరిచి రాష్ట్ర గవర్నర్ శివప్రతాప్ శుక్ల చేతుల మీదుగా రజత పథకం అందుకొన్న సందర్భంగా.. ఆత్మకూర్ గ్రామానికి చెందిన మునుగోటి రవిశర్మ ప్రవంతి ల కుమారుడు షణ్ముఖ శర్మ ను సర్పంచ్ చిట్యాల రాజారామ్ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా సన్మానించారు.షణ్ముఖ శర్మ రాష్ట్ర స్థాయిలో ప్రతిభ కనబర్చడం గ్రామానికే గర్వ కారణమని గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కసాడి తిరుపతి,పంచాయతీ కార్యదర్శి కందరి మహేష్ రెడ్డి,నాయకులు కాటిపల్లి సురేష్ రెడ్డి,మొండి ప్రశాంత్,దుద్దుల తిరుపతి,మాకునూరి రాజేష్,మ్యాన ప్రసాద్,మారిశెట్టి రాజం, తదితరులు పాల్గొన్నారు.

రైతులకు మద్దతు ధర అందకుండా చేస్తున్న దళారులపై చర్యలు తీసుకోవాలి

బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అల్లూరి మహేందర్ రెడ్డి డిమాండ్

మెట్‌పల్లి డివిజన్, ప్రభాతవార్త



:రైతులు పండించిన ధాన్యానికి గిట్టుబాటు ధర లభించకుండా అడ్డుపడుతూ, సిండికేట్‌గా ఏర్పడి రైతులను దోపిడీ చేస్తున్న దళారులపై ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అల్లూరి మహేందర్ రెడ్డి డిమాండ్ చేశారు.శనివారం మెట్‌పల్లిలో విలేకరులతో మాట్లాడుతూ.. రైతులు ఎంతో కష్టపడి పండించిన పంటకు మద్దతు ధర లభిస్తుందన్న ఆశతో ఉన్న తరుణంలో, జిల్లాలో ధాన్యం ధరలు ఆశించిన స్థాయిలో లేకపోవడం ఆందోళన కలిగిస్తోందన్నారు. ప్రస్తుతం సన్న వడ్లకు క్వింటాలుకు రూ.2,500 నుంచి రూ.2,700 వరకు మాత్రమే ధర చెల్లిస్తున్నారని తెలిపారు. ఇదే సమయంలో ఇటీవల పక్కనే ఉన్న నిజామాబాద్ జిల్లాలో రైతులకు క్వింటాలుకు రూ.3,700 నుంచి రూ.4,200 వరకు ధర లభించిందని పేర్కొన్నారు.మన జిల్లాలో దళారులు సిండికేట్‌గా ఏర్పడి ధాన్యం కొనుగోళ్లలో కృత్రిమ పరిస్థితులు సృష్టిస్తూ క్వింటాలుకు రూ.400 నుంచి రూ.500 వరకు రైతులకు నష్టం కలిగిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇదే పరిస్థితి కొనసాగితే అన్నదాతలు తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందని హెచ్చరించారు.ప్రభుత్వం వెంటనే స్పందించి దళారుల అక్రమాలకు అడ్డుకట్ట వేయాలని, రైతులు పండించిన ధాన్యానికి సరైన మద్దతు ధర లభించేలా చర్యలు చేపట్టాలని కోరారు. ఈ సమస్యను స్థానిక ప్రజాప్రతినిధులు, సంబంధిత మంత్రి దృష్టికి తీసుకెళ్లి రైతులకు న్యాయం జరిగేలా కృషి చేస్తానని అల్లూరి మహేందర్ రెడ్డి తెలిపారు.

ఆన్‌లైన్ గేమింగ్ వ్యసనం..యువత జీవితాలు ఛిన్నాభిన్నం

!అప్పుల ఊబిలో యువత..ఆందోళనలో తల్లిదండ్రులుపోలీసుల చర్యలకు వేడుకోలు

ఇల్లంతకుంట, ప్రభాతవార్త

మండలంలోని పలు గ్రామాల్లో ఆన్‌లైన్ గేమింగ్ వ్యసనం యువత జీవితాలను అస్తవ్యస్తం చేస్తోంది.స్మార్ట్‌ఫోన్లలో వివిధ రకాల ఆన్‌లైన్ ఆటలకు అలవాటుపడుతున్న యువకులు విలువైన సమయాన్ని వృథా చేసుకుంటూ భవిష్యత్తును ప్రశ్నార్థకంగా మార్చుకుంటున్నారు .తెల్లవారుజాము నుంచి అర్ధరాత్రి వరకు ఫోన్లలోనే మునిగిపోతూ చదువు,ఉపాధి,కుటుంబ బాధ్యతలను విస్మరిస్తున్నారనే ఆందోళన వ్యక్తమవుతోంది.ముఖ్యంగా డబ్బులతో కూడిన ఆన్‌లైన్ గేమ్స్ యువతను అప్పుల ఊబిలోకి నెడుతున్నాయి.ఆటల్లో డబ్బులు పోగొట్టుకున్న వారు తిరిగి గెలవాలనే ఆశతో మరింత నగదు పెట్టుబడి పెడుతూ అప్పులు చేస్తున్నారు.ఈ క్రమంలో కొందరు కుటుంబ సభ్యుల వద్ద డబ్బులు తీసుకోవడం,ఇతరుల నుంచి అప్పులు చేయడం వంటి చర్యలకు పాల్పడుతున్నట్లు తెలుస్తోంది. ఆన్‌లైన్ గేమింగ్ ప్రభావంతో కుటుంబాల్లో గొడవలు పెరుగుతున్నాయి.పిల్లల భవిష్యత్తుపై ఆశలు పెట్టుకున్న తల్లిదండ్రులు తమ కుమారులు గేమ్స్‌కు బానిసలవుతుండటంతో తీవ్ర ఆవేదన చెందుతున్నారు.చదువుపై ఏకాగ్రత తగ్గడం,పనులపై ఆసక్తి లేకపోవడం,ఆర్థిక ఇబ్బందులు ఎదురవడం వంటి సమస్యలు కుటుంబాలను చిన్నాభిన్నం చేస్తున్నాయి.మొబైల్ ఫోన్లలోగంటల తరబడి గడుపుతున్న యువతను సరైన మార్గంలో నడిపించాల్సిన బాధ్యత తల్లిదండ్రులతో పాటు సమాజంపై కూడా ఉందని పలువురు అభిప్రాయపడుతున్నారు.ఆన్‌లైన్ గేమింగ్ వ్యసనంపై యువతకు అవగాహన కల్పించడంతో పాటు ప్రమాదకరమైన డబ్బులతో కూడిన ఆటలపై నియంత్రణ అవసరమని సూచిస్తున్నారు.మండలంలోని గ్రామాల్లో యువత ఆన్‌లైన్ గేమింగ్ వ్యసనానికి బానిస కాకుండా స్థానిక పోలీసులు ప్రత్యేక చర్యలు చేపట్టాలని తల్లిదండ్రులు కోరుతున్నారు.యువత భవిష్యత్తును కాపాడేందుకు గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించి,మండలములోని ఆయా గ్రామాల్లో గేమింగ్ వ్యసనానికి గురైన వారిని గుర్తించి తగిన కౌన్సెలింగ్ అందించాలని పోలీసు వారిని వేడుకుంటున్నారు.

నెహ్రూనగర్ బడిలో 'వెలుగుల' విన్యాసం

దీపం ఆకారంలో కూర్చుని ఆకట్టుకున్న చిన్నారు

ఘనంగా ముందస్తు దీపావళి వేడుకలు

సిరిసిల్ల అర్బన్ ప్రభాత వార్త:

చీకటిని తరిమి వెలుగులు నింపే దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకుని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ముందస్తు సంబరాలు అంబరాన్నంటాయి. పండుగ నేపథ్యాన్ని విద్యార్థులకు అర్థమయ్యేలా వివరిస్తూ పాఠశాల ప్రాంగణంలో వినూత్న కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా చిన్నారులంతా క్రమపద్ధతిలో ఒకచోట చేరి ప్రమిద (దీపం) ఆకారంలో కూర్చొని ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. అనంతరం ప్రధానోపాధ్యాయులతో పాటు ఉపాధ్యాయులు వాసాల హరిప్రసాద్, ఊరడి రవి, వేదప్రకాష్ జోషి, ప్రసన్న, కరుణ, రూపలు విద్యార్థులనుద్దేశించి ప్రసంగించారు. భారతీయ సంస్కృతిలో దీపాల పండుగకున్న విశిష్టతను, చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా దీపాలు వెలిగించే



సంప్రదాయాన్ని వారు క్షుణ్ణంగా వివరించారు.పండుగ వేళ ఆనందోత్సాహాల నడుమ ప్రమాదాలు జరగకుండా టపాసులు కాల్చే సమయంలో తీసుకోవాల్సిన రక్షణ చర్యలపై చిన్నారులకు దిశానిర్దేశం చేశారు. పెద్దల పర్యవేక్షణలోనే బాణసంచా కాల్చాలని, సురక్షి తమైన పద్ధతులను పాటించి పర్యావరణహితంగా పండుగ జరుపుకోవాలని సూచించారు. ఉపాధ్యాయుల చొరవతో నిర్వహించిన ఈ వినూత్న కార్యక్రమం చిన్నారుల్లో పండుగ ఉత్సాహాన్ని రెట్టింపు చేసింది.

బాధిత కుటుంబాలకు రసమయి పరామర్శ

ఇల్లంతకుంట, ప్రభాతవార్త

మండలంలోని వెంకట్రావుపల్లె,తాళ్లపెల్లి గ్రామాల్లోఅనారోగ్యంతో మృతి చెందిన వారి కుటుంబాలను మానకొండూరు మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ శనివారం పరామర్శించారు.అధైర్యపడవద్దని,అండగా ఉంటానని భరోసా ఇచ్చారు.అనంతరం ఇల్లంతకుంట మండల యాదవ సంఘం అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికైన వెంకట్రావుపల్లెకు చెందిన ఓర్పుల రాములు యాదవ్,గౌడ సంఘం అధ్యక్షుడిగా ఎన్నికైన సోమారిపేటకు చెందిన నర్సా గౌడ్‌లను శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు



తెలిపారు.కార్యక్రమంలో జెడ్పీ మాజీ వైస్ చైర్మన్ సిద్ధం వేణు,చెరుకుపల్లి రాజిరెడ్డి,ఏంద్ర చందన్,రడం ప్రవీణ్,ఐరెడ్డి రవీందర్‌రెడ్డి,దుద్దెడ బాలగౌడ్,పత్రి అంజయ్య,వంగ జ్ఞానేశ్వర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ కార్మికుల సమ్మె విరమణ

హామీ ఇచ్చిన అధికారులు, పాలకవర్గం

మద్దతు తెలిపిన సీపీఎం నేత స్క్రైలాబ్ బాబు

సిరిసిల్ల అర్బన్ ప్రభాత వార్త

:సమస్యలు పరిష్కరించాలంటూ సిరిసిల్ల మున్సిపల్ కార్మికులు చేపట్టిన సమ్మె మూడో రోజుకు చేరింది. శుక్రవారం కార్మికులు బల్దియా కార్యాలయంలో బైఠాయించి ఆందోళనకు దిగారు. ఈ నిరసనకు సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు టి.స్క్రైలాబ్ బాబు హాజరై సంఘీభావం తెలిపారు. కార్మికుల న్యాయమైన సమస్యలను అధికారులు, పాలకవర్గం వెంటనే పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు.దీనిపై స్పందించిన మున్సిపల్ ఛైర్మన్, కమిషనర్, వైస్ ఛైర్మన్‌లు కార్మిక సంఘ ప్రతినిధులతో చర్చలు



జరిపారు. సమస్యల పరిష్కారానికి స్పష్టమైన హామీ ఇవ్వడంతో కార్మికులు తమ సమ్మెను తాత్కాలికంగా విరమిస్తున్నట్లు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి మూశం రమేశ్, సీఐటీయూ జిల్లా కార్యదర్శి కోడం రమణ, నాయకులు అన్నల్దాస్ గణేశ్, శంకర్, అర్జున్, బాబా కిషన్, విజయ, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇళ్లలో దీపావళి వేడుకలు.

నేడు అన్ని గ్రామాల్లో 'మా ఇందిరమ్మ ఇంట్లో దీపావళి' కార్యక్రమం.

పోస్టర్ ఆవిష్కరించిన అదనపు కలెక్టర్ సంపత్‌రావు.

ముల్లుగు ప్రభాతవార్త నవంబరు 7:

రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీల పరిధిలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు పూర్తిచేసుకున్న లబ్ధిదారుల ఇళ్లలో ఆదివారం (నవంబరు 8) 'మా ఇందిరమ్మ ఇంట్లో దీపావళి' కార్యక్రమం నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్లను శనివారం ముల్లుగు జిల్లా కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) ఎం. సంపత్‌రావు ఆవిష్కరించారు. ప్రాజెక్టు డైరెక్టర్ జి. కృష్ణప్రసాద్ సమక్షంలో జిల్లా స్థాయి అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

అన్ని గ్రామాల్లో వేడుకలకు ఏర్పాట్లు..

జిల్లాలోని అన్ని గ్రామాల్లో కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలని ఎంపీడీఓలు, ఎంపీఓలు, ఆసిస్టెంట్ ఇంజినీర్లు, హౌసింగ్ అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, సర్పంచులు, వార్డు సభ్యులు, మండల, గ్రామస్థాయి ప్రజాప్రతినిధులకు ఆదేశాలు జారీ చేసినట్లు ప్రాజెక్టు డైరెక్టర్ తెలిపారు. పూర్తయిన ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులను భాగస్వాములను చేస్తూ దీపావళి వేడుకలు నిర్వహించాలని సూచించారు.

ఎమ్మెల్యే తెల్లం కు ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు చిట్యాల సాగర్ వినతి

వెంకటాపురం అర్బన్ ప్రభాతవార్త



ముల్లుగు జిల్లా వెంకటాపురం మండల కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు చిట్యాల సాగర్ భద్రాచలం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు ను మర్యాదపూర్వకంగా కలిశారు. వెంకటాపురం మండలంలోని పలు సమస్యలను ఎమ్మెల్యే గారి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలని కోరినట్లు తెలిపారు. వెంకటాపురం మండలంలోఎస్సీ కాలనీల్లో రోడ్ల సమస్య తీవ్రంగా ఉందని, వెంటనే రోడ్లు వేసే విధంగా కృషి చేయాలని కోరారనీ పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇండ్ల పథకంలో ఎస్సీ సెల్ డిపార్ట్మెంట్ నుండి ప్రత్యేకంగా ఇండ్లు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు .ఎస్సీ సబ్ ప్లాన్ నిధులు వెంటనే వచ్చే విధంగా కృషి చేసి, అర్హులైన ప్రతి ఎస్సీ కుటుంబానికి ఆసరాగా నిలవాలని కోరారు.ఈ విషయాలపై సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే తప్పకుండా పరిష్కరిస్తామని హామీ ఇచ్చినట్లు ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు చిట్యాల సాగర్ తెలిపారు.



అనారోగ్య బాధితుడికి బండి సంజయ్ భరోసా

రూ.50 వేల ఆర్థిక సాయం అందజేత

సిరిసిల్ల అర్బన్ ప్రభాత వార్త:

తీవ్ర అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితుడికి కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కుమార్ అండగా నిలిచారు. చందుర్తి మండలం కిష్టంపేటకు చెందిన మరిపెల్లి రాకేష్(34) పచ్చకామెర్ల వ్యాధితో సిరిసిల్ల ప్రభుత్వ ప్రాంతీయ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. కుటుంబ దీనస్థితిని తెలుసుకున్న మంత్రి, వైద్య ఖర్చుల నిమిత్తం రూ.50 వేల ఆర్థిక సాయం ప్రకటించారు.ఈ మొత్తాన్ని భాజపా జిల్లా అధ్యక్షుడు రెడ్డబోయిన గోపి శనివారం ఆసుపత్రిలో బాధితుడి కుటుంబసభ్యులకు అందజేశారు. అనంతరం వైద్యులతో మాట్లాడి మెరుగైన చికిత్స అందించాలని కోరారు. ఆపదలో ఆదుకున్న కేంద్ర మంత్రికి కుటుంబీకులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు సిరికొండ శ్రీనివాస్, మార్త సత్తయ్య, మోకిలి విజయేందర్, దుమాల శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు

ఇల్లంతకుంట, ప్రభాతవార్త

ఇల్లంతకుంట బస్టాండ్ ఆవరణంలో ఆదివారం ఉదయం11గంటలకు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించనున్నట్లు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కోమటిరెడ్డి భాస్కర్ రెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమానికి మండలంలోని అన్ని గ్రామాల సర్పంచులు,ఉప సర్పంచులు,ప్యాక్స్, మార్కెట్ కమిటీ ప్రతినిధులు,మహిళా కాంగ్రెస్, బీసీ, ఎస్సీ ,మైనార్టీ విభాగాల నాయకులు,పార్టీ సీనియర్ నాయకులు,గ్రామ శాఖ అధ్యక్షులు,కార్యకర్తలు, రైతులు హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు.

పండుగ కానుక పేరుతో మోసం!

ఇల్లంతకుంట, ప్రభాతవార్త

దీపావళి సందర్భంగా కేంద్ర ప్రభుత్వం దేశ ప్రజలకు రూ.8 వేల నగదు అందిస్తుందంటూ సామాజిక మాధ్యమాల్లో వస్తున్న తప్పుడు సందేశాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సమాచార హక్కు వికాస సమితి రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షుడు మంద వంశీకృష్ణ శనివారం ఒక ప్రకటనలో సూచించారు.సైబర్ నేరగాళ్లు ఇలాంటి సందేశాల ద్వారా ప్రజలను మోసం చేసేందుకు ప్రయత్నిస్తున్నారని తెలిపారు.తెలియని లింకులను తెరవవద్దని,నగదు ఆశతో ఆధార్,బ్యాంకు వివరాలు,రహస్య సంకేతాలు ఎవరికీ ఇవ్వవద్దని కోరారు. తప్పుడు సందేశాలు వస్తే వెంటనే 1930కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలని కోరారు.

శుభోదయ పాఠశాలలో దీపావళి సంబరాలు..

తంగళ్ళపల్లి,ప్రభాతవార్త.



.తంగళ్ళపల్లి మండల కేంద్రంలోని సరస్వతి ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో శనివారం ముందస్తుగా దీపావళి పండుగను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ దీపావళి అనగా దీపాల వరుస అని,ఇది హిందువుల ముఖ్యమైన పండుగ అని తెలిపారు.రావణుడిని సంహరించిన అనంతరం శ్రీరాముడు లంక నుంచి అయోధ్యకు తిరిగి వచ్చిన సందర్భంగా ప్రజలు దీపాలతో స్వాగతం పలికారని,అప్పటి నుంచి ఈ పండుగను జరుపుకుంటున్నారని చరిత్ర చెబుతోందని ఆయన వివరించారు.దీపావళి రోజున ఇళ్లను శుభ్రపరిచి మామిడి ఆకులు, పువ్వులతో అలంకరించి లక్ష్మీ పూజ నిర్వహిస్తారని, కుటుంబ సభ్యులందరూ ఆయురారోగ్యాలు, ఐశ్వర్యాలతో ఉండాలని దేవుణ్ని ప్రార్థిస్తారని తెలిపారు.చెడును పారద్రోలి మంచిని స్వీకరించడం,చీకటిని తొలగించి వెలుతురు నింపడం,అజ్ఞానాన్ని తొలగించి జ్ఞానాన్ని నింపడమే దీపావళి ముఖ్య ఉద్దేశమని శ్రీనివాస్ యాదవ్ పేర్కొన్నారు.అలాగే దీపావళి రోజున బాణాసంచా కాల్చేటప్పుడు విద్యార్థులందరూ తప్పనిసరిగా ముందు జాగ్రత్తలు తీసుకోవాలని, పెద్దల సమక్షంలోనే బాణాసంచా కాల్చాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ శ్రీనివాస్ యాదవ్,ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు..

ఆరుతడి పంటల సాగుకు ప్రాధాన్యత ఇవ్వాలి

రైతులకు కేత్ బచావో అభియాన్‌పై అవగాహన

కొడిమ్యాల, ప్రభాతవార్త:

ఎల్‌నినో ప్రభావంతో భవిష్యత్తులో నీటి ఎద్దడి ఏర్పడే అవకాశం ఉన్నందున రైతులు ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటూ పంటలను సంరక్షి ంచుకోవాలని మండల వ్యవసాయ అధికారి పి. జ్యోతి సూచించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు శనివారం కొడిమ్యాల మండలం రామకిష్టాపూర్ గ్రామంలో రైతులకు కేత్ బచావో అభియాన్ (సాగు పొలాల సంరక్షణ కార్యక్రమం) నిర్వహించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎల్‌నినో ప్రభావం అధికంగా ఉండే అవకాశాలను దృష్టిలో ఉంచుకొని రైతులు పంటల సాగులో తగిన జాగ్రత్తలు పాటించాలని సూచించారు. యాసంగి సీజన్‌లో భూగర్భ జలమట్టాలు తగ్గే పరిస్థితులు ఉన్నందున అధిక నీరు అవసరమయ్యే వరి సాగును తగ్గించి, నీటి వినియోగం తక్కువగా ఉండే ఆరుతడి పంటల వైపు మొగ్గు చూపాలన్నారు. మొక్కజొన్న, పెసర, మినుములు, శనగలు, నువ్వులు వంటి పంటలను సాగు చేయడం ద్వారా నీటిని ఆదా చేయడంతో పాటు వాతావరణ పరిస్థితులను సమర్థంగా ఎదుర్కోవచ్చని తెలిపారు. వరి కోతల అనంతరం పంట అవశేషాలను పొలాల్లో కాల్చడం వల్ల నేలలోని సూక్ష్మ జీవులు



నశించడంతో పాటు భూసారం తగ్గి పర్యావరణ కాలుష్యం ఏర్పడుతుందని వివరించారు. అందువల్ల పంట అవశేషాలను పశుగ్రాసంగా వినియోగించుకోవాలని లేదా నేలలో కలియదున్ని భూసారాన్ని పెంపొందించుకోవాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఉద్యానవన శాఖ హెచ్ఈఓ ఎన్. అనిల్ మాట్లాడుతూ కూరగాయల సాగు, ఆయిల్‌పామ్ సాగు విధానాలు, వాటి ద్వారా కలిగే ప్రయోజనాలు, ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీ వివరాలను రైతులకు వివరించారు. గ్రామ సర్పంచ్ నేరెళ్ల మహేష్ మాట్లాడుతూ రైతులు సంప్రదాయ వరి సాగుపై ఆధారపడకుండా నీటి లభ్యతకు అనుగుణంగా ఆరుతడి పంటలను సాగు చేయాలని కోరారు. ఎల్‌నినో ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు నీటి పొదుపు పద్ధతులను పాటిస్తూ వ్యవసాయ శాఖ సూచనలను అనుసరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ తేజస్విని, పంచాయతీ కార్యదర్శి నవీన్, గ్రామ రైతులు పాల్గొన్నారు.

జగిత్యాల వార్త

రాష్ట్రస్థాయి ఎన్ సిఎస్ సి పోటీలకు కండ్లపల్లి మోడల్ స్కూల్ విద్యార్థులు ఎంపిక

జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:



జగిత్యాలలోని టీచర్స్ భవన్ లో నిర్వహించిన జిల్లా స్థాయి నేషనల్ చిల్డ్రన్ సైన్స్ కాంగ్రెస్ పోటీలలో కండ్లపల్లి మోడల్ స్కూల్ విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు.పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న విద్యార్థినులు పేరాల కృష్ణిక, తుమ్మనపల్లి వైష్ణవిలు గైడ్ టీచర్ సి.శివకృష్ణ నేతృత్వంలో "ఆహారంవ్యవసాయం ఆరోగ్యం" అనే ఉప అంశంపై "రైతుల ఆరోగ్యం" అనే ప్రాజెక్ట్‌ను తయారు చేసి ప్రదర్శించారు.ఈ ప్రాజెక్ట్ జిల్లా స్థాయిలో వినూత్నంగా నిలిచి రాష్ట్రస్థాయికి ఎంపికైంది.ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారి రాము,జిల్లా సైన్స్ ఆఫీసర్ మచ్చ రాజశేఖర్,న్యాయనిర్ణేతలుగా వ్యవహరించిన వివిధ డిగ్రీ కళాశాలల అసిస్టెంట్ ప్రొఫెసర్లు విద్యార్థులను అభినందించి,ప్రశంసా పత్రాలు,జ్ఞాపికలను అందజేశారు.రాష్ట్రస్థాయి పోటీలలోనూ ఇదే తరహా ప్రతిభ కనబరచి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షి ంచారు.రాష్ట్రస్థాయికి ఎంపికైన విద్యార్థినులను,గైడ్ టీచర్‌ను కండ్లపల్లి మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ డి.సరితా దేవి,వైస్ ప్రిన్సిపాల్ నాగేష్,పాఠశాల ఉపాధ్యాయ బృందం ప్రత్యేకంగా అభినందించారు.

ఈ.వీ.ఎం. గోదాము ను తనిఖీ చేసిన జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ బి. సత్యప్రసాద్

భద్రతా ఏర్పాట్లు, సీసీ కెమెరాల పనితీరు, ఇతర సాంకేతిక అంశాల పరిశీలన

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



ఎన్నికల సంఘం ఆదేశానుసారం సాధారణ తనిఖీ లో భాగంగ ధరూర్ క్యాంప్‌లోని ఈవీఎం (ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలు) గోదామును జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ శనివారం తనిఖీ చేశారు.ప్రతి నెల నిర్వహించే సాధారణ తనిఖీల్లో భాగంగా గోదాములో భద్రపరిచిన ఈవీఎం యంత్రాల భద్రత, గోదాము వద్ద చేపట్టిన రక్షణ ఏర్పాట్లు, సీసీ కెమెరాల పనితీరు, ఇతర సాంకేతిక అంశాలను కలెక్టర్ క్షుణ్ణంగా పరిశీలించారు. గోదాము పరిసరాల్లో భద్రతా ఏర్పాట్లు, సీసీ



కెమెరాల ద్వారా నిరంతర పర్యవేక్షణ జరుగుతున్న తీరును సమీక్షి ంచారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ఈవీఎంల భద్రత విషయంలో ఎలాంటి నిరక్ష్యానికి తావులేకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. గోదాము వద్ద ఏర్పాటు చేసిన భద్రతా వ్యవస్థ నిరంతరం పనిచేసేలా చూడాలని, సీసీ కెమెరాల పనితీరును ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని, విధులు నిర్వహించే సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. ఎన్నికల సంఘం మార్గదర్శకాలు, నిబంధనల ప్రకారం ఈవీఎంల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని స్పష్టం చేశారు.ఈ తనిఖీలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఎన్. ప్రసూనాంబ, జగిత్యాల ఆర్డీఓ మధుసూదన్, ఎలక్షన్ సూపరింటెండెంట్ జ్యోతి జగిత్యాల అర్బన్ తహసీల్దార్ రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

ప్లాస్టిక్ రహిత గ్రామాలే లక్ష్యం

.. పర్యావరణ పరిరక్షణే ధ్యేయం.

. ఎన్ఎస్ఎస్ శిబిరంలో వాలంటీర్ల సేవా స్ఫూర్తి..

రామకృష్ణాపూర్‌లో ప్లాస్టిక్ వ్యర్థాల తొలగింపు

కొడిమ్యాల, ప్రభాతవార్త :

విద్యతో పాటు సామాజిక బాధ్యతను అలవర్చుకోవడమే ఎన్ఎస్ఎస్ శిబిరాల ప్రధాన ఉద్దేశమని చాటుతూ కొడిమ్యాల ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు శీతాకాల ప్రత్యేక శిబిరంలో భాగంగా రెండో రోజు రామకిష్టాపూర్ గ్రామంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచడంతో పాటు ప్లాస్టిక్ రహిత వాతావరణం కల్పించాలనే లక్ష ్యంతో వాలంటీర్లు గ్రామంలోని పలు వీధుల్లో పర్యటించి ప్లాస్టిక్ వ్యర్థాలను సేకరించి తొలగించారు. ఈ సందర్భంగా గ్రామంలో అవగాహన ర్యాలీ నిర్వహించి ప్లాస్టిక్ వినియోగం వల్ల కలిగే అనర్థాలను ప్రజలకు వివరించారు. ప్లాస్టిక్ వ్యర్థాలు భూమి సారాన్ని దెబ్బతీయడంతో పాటు పర్యావరణానికి తీవ్ర నష్టం కలిగిస్తాయని, వాటి వినియోగాన్ని తగ్గించి పరిశుభ్రమైన పరిసరాల నిర్మాణానికి ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకోవాలని సూచించారు. అనంతరం మధ్యాహ్నం నిర్వహించిన సామాజిక చైతన్య కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ పి. గోపాల్ మాట్లాడుతూ విద్యార్థులు శిబిరంలో కేటాయించిన ఏడు రోజులు



క్రమశిక్షణతో గడుపుతూ గ్రామ ప్రజలతో మమేకం కావాలని, గ్రామాభివృద్ధికి ఉపయోగపడే కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనాలని సూచించారు. పుస్తకాల్లో నేర్చుకున్న విషయాలతో పాటు సమాజంలో ఎదురయ్యే సమస్యలపై అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న ప్రముఖ గాయకుడు వెంగలి నాగరాజు తన గీతాల ద్వారా విద్యార్థుల్లో సామాజిక చైతన్యాన్ని నింపారు. సామాజిక విలువలు, సమాజం పట్ల బాధ్యతను వివరిస్తూ పలు సామాజిక గీతాలను ఆలపించి విద్యార్థులను ఆకట్టుకున్నారు. మరో అతిథి సామాజిక కార్యకర్త, నాయకుడు అక్కనపెల్లి కరుణాకర్ మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే చదువుకు ప్రాధాన్యతనిస్తూ నాయకత్వ లక్షణాలను పెంపొందించుకోవాలని సూచించారు. ప్రతి వాలంటీర్ తనలో మార్పు తెచ్చుకోవడంతో పాటు తన గ్రామంలోనూ మార్పు తీసుకువచ్చేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ బండ్ల భాస్కర్, అధ్యాపకులు చిట్టె నర్సయ్య, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

రాష్ట్ర ప్రభుత్వ సెలవుల క్యాలెండర్‌లో మార్పులు చేయాలి

టి.జి.యు.యస్. జగిత్యాల జిల్లా శాఖ వినతి..

.జగిత్యాల టౌన్,ప్రభాత వార్త.

.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన 2026 సంవత్సర సెలవుల క్యాలెండర్‌లో అవసరమైన మార్పులు చేపట్టాలని తెలంగాణ గిరిజన ఉపాధ్యాయ సంఘం (టి.జి.యు.యస్.) జగిత్యాల జిల్లా అధ్యక్షులు

నునావత్ రాజు, ప్రధాన కార్యదర్శి జరుపుల గోవింద్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.దీపావళి పండుగను పురస్కరించుకొని ప్రకటించిన సెలవు తేదీని ప్రజల, ఉద్యోగుల, ఉపాధ్యాయుల సౌకర్యార్థం నవంబర్ 09వ తేదీకి మార్చాలని కోరుతున్నాము.అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులు, విద్యార్థుల అవసరాలు, వివిధ ప్రాంతాల పండుగలు, సంప్రదాయాలు మరియు ప్రజల మనోభావాలను దృష్టిలో ఉంచుకొని సాధారణ సెలవులు , ఐచ్ఛిక సెలవులు ప్రకటించడంలో తగిన మార్పులు, చేర్పులు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.

నేడే శ్రీలక్ష్మీ నరసింహస్వామి 4వ గిరి ప్రదక్షిణ మహోత్సవం

..స్వాతి నక్షత్ర వేడుకలు - గిరి ప్రదక్షి ణకు భక్తులు తరలిరావాలి



ఆలయ చైర్మన్ చిర్నేని శ్రీనివాస్ పిలుపు

బీర్ పూర్ ప్రభాత వార్త.

జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీ లక్ష్మీనరసింహ స్వామి దేవస్థానంలో స్వామివారి జన్మ నక్షత్రమైన స్వాతి నక్షత్రాన్ని పురస్కరించుకుని నేడు ఆదివారం రోజున 4వ "గిరి ప్రదక్షి ణ" మహోత్సవాన్ని అత్యంత వైభవంగా నిర్వహించనున్నట్లు ఆలయ చైర్మన్ చిర్నేని శ్రీనివాస్ మరియు ఆలయ పాలకమండలి సభ్యులు తెలిపారు. బీర్పూర్ గుట్టలపై వెలసిన ఈ దివ్య క్షేతం ప్రకృతి రమణీయతకు నిలయంగా భాసిల్లుతోంది. చుట్టూ అలుముకున్న పచ్చని గుట్టలు, ఆహ్లాదకరమైన వాతావరణం భక్తులకు కనువిందు చేస్తాయని నిర్వాహకులు పేర్కొన్నారు. నిత్యం స్వామివారి దివ్య శక్తితో పాటు ఇక్కడి ప్రశాంతమైన ప్రకృతి సౌందర్యం భక్తులకు ఆధ్యాత్మిక ప్రశాంతతను అందిస్తుందని తెలిపారు. కోరిన కోర్కెలు తీర్చే కొంగుబంగారంగా వెలసిన లక్ష్మీనరసింహ స్వామి జన్మ నక్షత్రం నాడు ఈ పవిత్ర గిరి ప్రదక్షిణ జరగడం ఎంతో విశేషమని వారు వెల్లడించారు. ఈ కార్యక్రమం ఉదయం 8 గంటలకురథశాల నుండి గిరి ప్రదక్షిణ శోభాయమానంగా ప్రారంభమవుతుంది. ఈ పవిత్ర మహోత్సవ సందర్భంగా వేములవాడకు చెందిన ఐలేని కృష్ణారావు మంజూల, అనురాగ్, లహరి కుటుంబసభ్యులు ప్రసాద దాతలుగా వ్యవహరిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

కరీంనగర్ కార్పొరేషన్ లో ఘనంగా దీపావళి వేడుకలు.

దీపాలు వెలిగించి, ధనలక్ష్మీ పూజలు నిర్వహించిన మేయర్ కొలగాని.శ్రీనివాస్.

నగర ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు తెలిపిన మేయర్,

కరీంనగర్,ప్రభాతవార్త :

కరీంనగర్ నగరపాలక సంస్థ కార్యాలయంలో దీపావళి వేడుకలు ఘనంగా జరిగాయి. శనివారం నగర మేయర్ కొలగాని శ్రీనివాస్, ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. డిప్యూటీ మేయర్ యాదగిరి సునీల్ రావు. కార్పొరేటర్లు, మున్సిపల్ అధికారులు, ఉద్యోగ సిబ్బంది తో కలిసి దీపావళి సంబరాలు నిర్వహించారు. కార్యాలయ ఆవరణను ప్రమిదలతో సుందరంగా అలంకరించి, మేయర్, డిప్యూటీ మేయర్, కార్పొరేటర్లు దీపాలను వెలిగించారు. అనంతరం క్యాష్ రూంలో శ్రీ ధనలక్ష్మీ దేవికి శాస్త్రోక్తంగా ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా మేయర్ కొలగాని శ్రీనివాస్ మాట్లాడుతూ కరీంనగర్ నగర ప్రజలందరికీ దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. నగర ప్రజలు ప్రశాంత వాతావరణంలో కుటుంబ సమేతంగా దీపావళి వేడుకలను ఆనందోత్సవాల మధ్య జరుపుకోవాలని పిలుపు నిచ్చారు. బాణాసంచాలు పేల్చే సమయంలో తగు జాగ్రత్తలు పాటించాలని... ముఖ్యంగా చిన్న పిల్లలు బాణాసంచాలకు దూరంగా ఉండేలా చూడాలన్నారు. లక్ష్మీ దేవి ఆశీస్సులు నగర ప్రజలందరి



కలిగియుండి...ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలతో పాటు ఆర్థిక పురోగతిని సాధించాలన్నారు. కరీంనగర్ నగరపాలక సంస్థ మంచి ఆర్థికాభివృద్ధి సాధించి...నగరం అన్ని రంగాల్లో అభివృద్ధి చెంది తెలంగాణ రాష్ట్రం లోనే అగ్రస్థానంలో నిలవాలన్నారు. ఈ వేడుకల్లో డిప్యూటీ మేయర్ యాదగిరి సునీల్ రావు,కార్పొరేటర్లు మాసం గణేష్ చాడగొండ కవిత బుచ్చిరెడ్డి, సరిల్ల రాజకుమారి ప్రసాద్, అదనపు కమీషనర్ ఆయాజ్, డిప్యూటీ కమీషనర్లు వేణు మాధవ్ ఖాధర్ మోహియోద్దిన్, అసిస్టెంట్ కమీషనర్ రాజమనోహర్, ఉద్యోగులు వెంకటేష్, సునీల్, నర్సయ్య, విజయలక్ష్మీ తేజశ్వినీ, తదితరులు పాల్గొన్నారు.

పదో తరగతి విద్యార్థులకు అండగా నిలిచిన కేంద్ర మంత్రి బండి సంజయ్ .

..10,959 మంది విద్యార్థుల పరీక్ష ఫీజు చెల్లింపు.

..కరీంనగర్ ప్రభాతవార్త

:కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలోని ప్రభుత్వ పాఠశాలల్లో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులందరికీ ఈ ఏడాది పరీక్ష ఫీజును కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ స్వయంగా చెల్లించారు. ఈ మేరకు శనివారం కరీంనగర్, రాజన్న సిరిసిల్ల, సిద్దిపేట, హనుమకొండ, జగిత్యాల జిల్లాల బీజేపీ నేతల ఆధ్వర్యంలో ఆయా జిల్లాల కలెక్టర్లకు చెక్కులను అందజేశారు.మంత్రి తీసుకున్న ఈ నిర్ణయంతో పార్లమెంట్ పరిధిలోని 10,959 మంది పేద విద్యార్థులకు ప్రత్యక్షంగా లబ్ధి చేకూరనుంది.పదో తరగతి విద్యార్థులకు కేంద్ర మంత్రి బండి సంజయ్ కొండంత అభయం: 10,959 మందికి ఉచితంగా పరీక్ష ఫీజు చెల్లింపుకరీంనగర్:కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలోని ప్రభుత్వ పాఠశాలల్లో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులందరికీ ఈ ఏడాది కూడా పరీక్ష ఫీజును కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ స్వయంగా చెల్లించారు. ఈ మేరకు శనివారం కరీంనగర్, రాజన్న సిరిసిల్ల, సిద్దిపేట, హనుమకొండ, జగిత్యాల జిల్లాల బీజేపీ నేతల ఆధ్వర్యంలో ఆయా జిల్లాల కలెక్టర్లకు చెక్కులను అందజేశారు.మంత్రి తీసుకున్న ఈ నిర్ణయంతో పార్లమెంట్ పరిధిలోని 10,959 మంది పేద విద్యార్థులకు ప్రత్యక్షంగా లబ్ధి చేకూరనుంది. జిల్లాల వారీగా విద్యార్థుల. చెల్లించిన మొత్తం వివరాలు:.. కరీంనగర్ జిల్లా: 4,356 మంది విద్యార్థులు5,44,500.. రాజన్న సిరిసిల్ల జిల్లా: 3,920 మంది విద్యార్థులు (..4,90,000/).. సిద్దిపేట జిల్లా: 1,133 మంది విద్యార్థులు (..1,37,140/).. జగిత్యాల జిల్లా: 1,087 మంది విద్యార్థులు (..1,35,875/).. హనుమకొండ జిల్లా: 463 మంది విద్యార్థులు



(..57,875/)ఈ సందర్భంగా బీజేపీ నాయకులు మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసేందుకు , పేద విద్యార్థులను ప్రోత్సహించేందుకు బండి సంజయ్ నిరంతరం కృషి చేస్తున్నారని కొనియాడారు. గతంలో సి ఎస్ ఆర్ నిధులు ఇతర సంస్థల సహకారంతో ప్రభుత్వ పాఠశాలల్లో అదనపు గదులు, శౌచాలయాల నిర్మాణం చేపట్టిన విషయాన్ని గుర్తుచేశారు. అంతేకాకుండా విద్యార్థులకు ఉచితంగా బ్రాండెడ్ సైకిళ్ల పంపిణీతో పాటు, గత ఏడాది కూడా టెన్త్ విద్యార్థుల పరీక్ష ఫీజును ఆయనే భరించిన విషయాన్ని ప్రస్తావించారు.పేదరికంలో ఉండి పరీక్ష ఫీజు చెల్లించలేక ఇబ్బందులు పడుతున్న విద్యార్థుల పరిస్థితిని గమనించి, బండి సంజయ్ కుమార్ తక్షణమే స్పందించి ఈ నిధులను విడుదల చేశారని తెలిపారు. కేంద్ర మంత్రి చేసిన ఈ మహత్కార్యం పట్ల విద్యార్థులు, వారి తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ కోలగాని శ్రీనివాస్, రాష్ట్ర అధికార ప్రతినిధి, డిప్యూటీ మేయర్ సునీల్ రావు, మాజీ జిల్లా అధ్యక్షులు బాస సత్యనారాయణ రావు, పార్లమెంట్ కన్వీనర్ బోయిన్పల్లి ప్రవీణ్ రావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోమల ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

కరీంనగర్‌ను కరువు జిల్లాగా ప్రకటించాలి

నిత్యావసర వస్తువుల బ్లాక్ మార్కెట్‌ను అరికట్టాలి.

. కేంద్రం రూ.50 వేల కోట్ల ప్రత్యేక ప్యాకేజీ ప్రకటించాలిసీపీఎం జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవరెడ్డి డిమాండ్

కరీంనగర్, ప్రభాతవార్త:

ఎల్‌నినో ప్రభావంతో జిల్లాలో నెలకొన్న వర్షాభావ పరిస్థితుల దృష్ట్యా కరీంనగర్‌ను కరువు జిల్లాగా ప్రకటించి ప్రజలను ఆదుకోవాలని సీపీఎం జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవరెడ్డి డిమాండ్ చేశారు. శనివారం జిల్లా కలెక్టరేట్ ఎదుట సీపీఎం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి, అనంతరం జాయింట్ కలెక్టర్ డి. శ్రీనివాస్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా వాసుదేవరెడ్డి మాట్లాడుతూ జిల్లాలోని 16 మండలాల్లో కరువు పరిస్థితులు నెలకొన్నాయని, ప్రభుత్వం కేవలం మూడు మండలాలనే కరువు మండలాలుగా ప్రకటించి చేతులు దులుపుకుందని విమర్శించారు. అన్ని మండలాలను కరువు మండలాలుగా గుర్తించి, జిల్లాను కరువు ప్రాంతంగా ప్రకటించాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం జాతీయ విపత్తుగా ప్రకటించి తెలంగాణకు రూ.50 వేల కోట్ల ప్రత్యేక ప్యాకేజీ, కరీంనగర్ జిల్లాకు రూ.2 వేల కోట్ల నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు.పంట నష్టాలను శాస్త్రీయంగా అంచనా వేసి వాణిజ్య పంటలకు ఎకరాకు రూ.50 వేలు, ఇతర పంటలకు రూ.30 వేల చొప్పున పరిహారం చెల్లించాలని అన్నారు. రైతులకు రూ.2 లక్షల లోపు పంట రుణాలతో పాటు ఇతర వ్యవసాయ రుణాలను మాఫీ చేయాలని, రైతు భరోసా మొత్తాన్ని రెట్టింపు చేయాలని కోరారు. సాగు చేయలేని రైతులకూ రైతు భరోసా, పీఎం కిసాన్ పథకాలను వర్తింపజేయాలన్నారు.ఎల్‌నినో ప్రభావాన్ని సాకుగా చూపుతూ కొందరు వ్యాపారులు నిత్యావసర వస్తువులను నిల్వ చేసి అధిక ధరలకు విక్రయిస్తున్నారని ఆరోపించారు. బియ్యం కిలో రూ.100 వరకు



విక్రయిస్తున్న పరిస్థితి ఉందని, బ్లాక్ మార్కెట్‌ను అరికట్టి వ్యాపారులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. తెల్ల రేషన్ కార్డుదారులకు ఒక్కొక్కరికి 12 కిలోల బియ్యంతో పాటు 14 రకాల నిత్యావసర వస్తువులను ఉచితంగా పంపిణీ చేయాలని కోరారు.గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి లేక వలసలు పెరుగుతున్నాయని, ఉపాధి హామీ పనులను ఏడాదికి 200 రోజులకు పెంచి రోజువారీ కూలీని రూ.800కు చేర్చాలని అన్నారు. వ్యవసాయ కూలీల కుటుంబాలకు రూ.12 వేల ఆర్థిక సాయం అందించాలని డిమాండ్ చేశారు. కరువు నివారణ చర్యల్లో ప్రభుత్వం నిరక్ష్యాన్ని వీడి తక్షణమే ప్రజలకు ఉపశమనం కల్పించాలని కోరారు.ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు గిట్ల ముకుందరెడ్డి, గుడికందుల సత్యం, జై భీమ్ సాహెబ్, జిల్లా కమిటీ సభ్యులు ఎడ్ల రమేష్, జి. రాజేశం, డి. నరేష్ పటేల్, యు. శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

కరీంనగర్ వార్త

విజన్ హై స్కూల్ లో ఘనంగా దీపావళి వేడుకలు

కొత్తపల్లి, ప్రభాతవార్త



కరీంనగర్ రేకుర్తి లోని విజన్ హై స్కూల్ లో దీపావళి వేడుకలను ఘనంగా నిర్వహించారు. దీపావళి వేడుకల కార్యక్రమాన్ని విజన్ హై స్కూల్ కరస్పాండెంట్ సిరిపురం ప్రసాద్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు..ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులు సాంప్రదాయ దుస్తులు ధరించి స్కూల్ కు విచ్చేసి రకరకాల దీపాలతో దీపాలంకరణ చేశారు అనంతరం సాంస్కృతిక ప్రదర్శనలో భాగంగా . చేసిన నృత్యాలు, నాటిక అందరిని అలరించాయి. స్కూల్ కరస్పాండెంట్ సిరిపురం ప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థులందరూ టపాసులకు దూరంగా ఉంటూ వాతావరణము కాపాడుతూ గ్రీన్ దీపావళిని జరుపుకోవాలని వెల్లడించారు దీపావళి పండుగను దీపాలతో అలంకరించి మహోన్నతంగా జరుపుకోవాలని సూచించారు. విద్యార్థులు అందరి చేత గ్రీన్ దీపావళి జరుపుకోవాలని ప్రతిజ్ఞ చేయించారు విద్యార్థిని విద్యార్థులందరికీ తల్లిదండ్రులకు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులకు, శ్రేయోభిలాషులందరికీ దీపావళి శుభాకాంక్షలు తెలిపారు . ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ సందవేణి వెంకట్ , ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపాల్ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు ,విద్యార్థిని విద్యార్థులు తదితరు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్ర పటానికి పాలాభిషేకం

.కరీంనగర్,ప్రభాతవార్త



:బీసీ కుల ఆత్మ గౌరవ భవనాల నిర్మాణాల్లో భాగంగా ఉప్పల్ భగాయత్ లే అవుట్ లో గంగపుత్ర భవనం నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం 5 కోట్ల రూపాయల నిధులు కేటాయించిన సందర్భంగా కరీంనగర్ ఫిష్ మార్కెట్ లో ప్రదేశ్ కాంగ్రెస్ ఫిషరీస్ కమిటీ ప్రధాన కార్యదర్శి నాగుల సతీష్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్ర పటానికి పాలాభిషేకం కార్యక్రమానికి సుడా మాజీ చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ ఇచ్చిన మాట నిలబెట్టుకునే ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమని గత కేసీఆర్ ప్రభుత్వం మాట ఇచ్చి తప్పిందని అన్నారు.ఈ కార్యక్రమంలో గుండాటి శ్రీనివాస్ రెడ్డి,గడప అజయ్,మార్క రాజాగౌడ్,మిరాజ్,భారీ,బషీర్ తదితరులు పాల్గొన్నారు.

ఓట్ల తొలగింపు ప్రక్రియ రద్దు చేయాలి: సీపీఎం

సిరిసిల్ల అర్బన్ ప్రభాత వార్త



:దేశంలో ఓట్లను తొలగించే ఖిసర్‌ఖి ప్రక్రియను తక్షణమే రద్దు చేయాలని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు టి.స్కైలాబ్ బాబు డిమాండ్ చేశారు. శనివారం బీవై నగర్‌లో నిర్వహించిన సదస్సులో ఆయన మాట్లాడుతూ.. కేంద్రం ప్రజా వ్యతిరేక విధానాలు వీడాలన్నారు. నవంబర్ 15న నల్గొండలో జరిగే కిసాన్ సభలకు రైతులు తరలిరావాలని పిలుపునిచ్చారు. జిల్లాలో కరువు సహాయక చర్యలు చేపట్టాలని, ఐకేపీ కేంద్రాలు తెరిచి ధాన్యం కొనుగోలు చేయడంతో పాటు యూరియా కొరత తీర్చాలని కోరారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి మూషం రమేష్ తదితరులు పాల్గొన్నారు.

జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ బర్త్ డే గిఫ్ట్ ఆటో డ్రైవర్లకు ఇన్సూరెన్స్

జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త

: జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్) పుట్టినరోజు సందర్భంగా జమ్మికుంట పట్టణ పరిధిలోని ఆటో డ్రైవర్ సోదరులకు తన బర్త్డే గిఫ్ట్ గా ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్) మాట్లాడుతూ ఈరోజు నా పుట్టినరోజు సందర్భంగా పట్టణంలో ఉన్నటువంటి ఆటో కుటుంబ సభ్యులందరికీ కూడా ఒక మంచి కార్యక్రమం చేయాలని గెలాక్సీ అనే ఒక ఇన్సూ రెన్స్ సంస్థ ద్వారా ప్రమాద బీమా రూ 5 లక్షలకు తీసుకోవడం జరిగిందని తెలిపారు. ఆటో డ్రైవర్ సోదరులకు ఇన్సూ రెన్స్ తీసుకోవడానికి కారణం మా తమ్ముడు చింటూ తండ్రి చొక్కారపు శ్రీనివాస్ ఆటో డ్రైవర్ గా ఉండేవారనీ ప్రమాద వశాత్తు ఆయన ఆటో బోల్తా పడి మృతి చెందడం జరిగిందని తీరా సమయానికి మేం చూస్తే దానికి ఇన్సూ రెన్స్ లేదనీ అంటే ఇలాంటి సంఘటనల వల్ల ఒక చిన్న కుటుంబం చతిలబడిపోయే పరిస్థితి ఉంటదనీ తెలిపారు. ఒక ఇన్సూ రెన్స్ అనేది ఆ కుటుంబానికి మనం ఇచ్చే ఒక భరోసా మన బాధ్యతగా ఈ రోజు ఈ కార్యక్రమాన్ని చేయాలని అనుకోవడం జరిగిందనీ తెలిపారు.ఈ కార్యక్రమంలో మేకల సాగర్ రెడ్డి మిత్రులు జక్కే శివ చింటూ అందరం కలిసి ఈ కార్యక్రమాన్ని చేద్దాం అని అనుకోవడం జరిగిందనీరోజు ఉదయం మనం రోడ్డు మీదకి వెళ్లి మళ్ళీ తిరిగి వస్తాం క్షేమంగా రావాలని



కోరుకుంటాం కానీ చింటూ వాళ్ళ నాన్న లాగా అనుకోని పరిస్థితుల్లో జరిగిన సంగతి జరిగినప్పుడు ఇన్సూ రెన్స్ లేకపోవడం వల్ల ఆ కుటుంబం చాలా ఇబ్బంది పడిందని అందువల్లనే ఈరోజు మిత్రుల సలహాల తో ఈరోజు ఈ కార్యక్రమం చేపట్టడం జరిగిందనిఇక్కడున్నటువంటి ఆటో యూనియన్ సభ్యులందరికీ కూడా పట్టణంలో ఏ ఒక్కరు కూడా ఇన్సూ రెన్స్ లేకుండా ఉండద్దు అందరినీ కూడా ఈ యూనియన్ అధ్యక్షులు ఫాలో అప్ చేసి ఈ గెలాక్సీ చేస్తున్నటువంటి కార్యక్రమంలో అందరూ పాల్గొనేటట్టు అందరికీ ఇన్సూ్యరెన్స్ పూర్తి అయ్యేంత వరకు ఎవరైనా ఒకరు బాధ్యత తీసుకోవాలని తెలిపారు. నా పుట్టినరోజు సందర్భంగా ఇంత మంచి కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన చింటూ,సాగర్ రెడ్డి,శివ లకి కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు.

రైతులు ఆరుతడి పంటలను పండించాలి

ఏడిఏ సునీల్

హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:

ప్రస్తుతం ఎల్ నినో ప్రభావం ఎదుర్కొంటున్న నేపథ్యంలో రైతులు ఆరుతడి పంటలు పండించాలని హుజురాబాద్ వ్యవసాయ సహాయ సంచాలకులు జి. సునీత అన్నారు. శనివారం హుజురాబాద్ మున్సిపల్ పరిధిలోని ఇప్పల్ నర్సింగాపూర్ లో రైతు గూడూరి స్వామి రెడ్డి వ్యవసాయ క్షేతంలో వ్యవసాయ శాఖ, ఆత్మ సంయుక్త ఆధ్వర్యంలో పొలంబడి కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ...ఎల్ నినో ప్రభావం వల్ల నీటికి కొరత ఏర్పడే అవకాశం ఉన్నందున, రైతులు రాబోయే నష్టాల పట్ల అవగాహన ఉండి పంటల మార్పిడి చేసుకోవడానికి సిద్ధంగా ఉండాలని, నేలల సంరక్షణ కొరకు వరి కొయ్యకాలు కాల్చకుండా పొలంలోనే కలియదున్ని పంటకు ఉపయోగపడే సూక్ష్మజీవులు సేంద్రియ కర్బనాన్ని నేలకు అందే విధంగా నేలను సంరక్షి ంచాలని అన్నారు. ప్రకృతి వ్యవసాయం, సేంద్రియ వ్యవసాయం చేసి ఆరోగ్యకరమైన పంట ఉత్పత్తులను పండించాలని సూచించారు. కెవికె శాస్త్రవేత్త విజయ్ మాట్లాడుతూ... కేవలం వరి పంటపై ఆధారపడుతున్న రైతులు ఇతర



పంటలైన నూనె గింజలు, పప్పు ధాన్యాలు, కూరగాయలు, ఆయిల్ ఫామ్ పంటలు పండించి ఎక్కువ ఆదాయాన్ని పొందవచ్చు అని అన్నారు. హుజురాబాద్ ఏవో భూమి రెడ్డి మాట్లాడుతూ... ఆయిల్ ఫామ్ పంట పండిస్తున్న రైతులు అంతర పంటగా సరివి, కూరగాయలు, చిరుధాన్యాలు వంటి పంటలు కూడా పండించి ఆదాయాన్ని పొందవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట ఏవో ఖాదర్ హుస్సేన్, ఏఈఓ నిఖిల్ కుమార్, ఆత్మ ఏటిఎం స్రవంతి, రైతులు పాల్గొన్నారు.

అమృతకు బండి ఆపన్న హస్తం

.తక్షణ సాయంగా రూ.50 వేలు పంపిన కేంద్ర మంత్రి.
తక్షణమే డబుల్ బెడ్రూం ఇల్లు మంజూరు చేయండి.
సిరిసిల్ల జిల్లా కలెక్టర్ ను కోరిన బండి సంజయ్.
ఇల్లు మంజూరయ్యాక కుటుంబానికి అవసరమైన సరుకులన్నీ ఇవ్వండి

.కరీంనగర్,ప్రతినిధి

:సొంత ఇల్లు లేక స్మశానమే నివాసంగా మార్చుకుని అనారోగ్యంతో బాధపడుతున్న కుమారుడితో కలిసి దుర్భర జీవితాన్ని గడుపుతున్న చందుర్తి మండలం కిష్టంపేటకు చెందిన మర్రిపల్లి అమృతకు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ బాసటగా నిలిచారు. అమృతకు తక్షణ సాయంగా రూ.50 వేలు పంపారు. ఈ నగదు మొత్తాన్ని బీజేపీ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు రెడ్డబోయిన గోపి ద్వారా బాధితురాలకు అందజేశారు. దీంతోపాటు జిల్లా కలెక్టర్ గరీమా అగర్వాల్ తో కేంద్ర మంత్రి



ఫోన్లో మాట్లాడుతూ అమృత దుస్థితిని వివరించారు. అమృతకు తక్షణమే డబుల్ బెడ్రూం ఇల్లు మంజూరు చేయాలని కోరారు. సానుకూలంగా స్పందించిన కలెక్టర్ డబుల్ బెడ్రూం ఇల్లు మంజూరు చేస్తామని తెలిపారు. మరోవైపు అనారోగ్యం బారిన పడిన కొడుకుతో కలిసి శ్మశానంలో నివసిస్తూ పుట్టెడు దుఃఖంలో ఉన్న అమృతకు అన్ని విధాలా అండగా ఉండాలని బండి సంజయ్ పార్టీ శ్రేణులను ఆదేశించారు. డబుల్ బెడ్రూం ఇల్లు మంజూరైన వెంటనే ఆ ఇంటికి అవసరమైన సామాగ్రితోపాటు కుటుంబానికి సరిపడా నిత్యావసర సరుకులను అందించాలని కోరారు.

పారమిత విద్యాసంస్థలలో ఘనంగా ముందస్తు దీపావళి వేడుకలు

కరీంనగర్ ఎడ్యుకేషన్, ప్రభాతవార్త :

స్థానిక కరీంనగర్ లోని పారమిత విద్యాసంస్థలలో ముందస్తు దీపావళి వేడుకలు నయనానందకరంగా నిర్వహించారు. ఇట్టి వేడుకల్లో విద్యార్థిని విద్యార్థులు దీపావళి పండుగ ప్రాముఖ్యతను పాటల రూపంలో, నాటక రూపంలో, నృత్య రూపంలో కళ్ళకు కట్టిన విధంగా వివరించారు. ఈ సందర్భంగా విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆద్యంతం ఆహుతులను అలరించాయి.ఈ సందర్భంగా పారమిత విద్యాసంస్థల డైరెక్టర్లు, ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ చెడు పైన మంచి సాధించిన విజయానికి ప్రతీకగదీపావళి పండుగను ఆనందంగా నిర్వహించుకుంటామని, ఈ సంతోషకర సమయంలో తల్లి దండ్రులు చెప్పిన సూచనలకు తగ్గట్టుగా దీపాలు వెలిగించే సమయంలో, టపాసులు పేల్చే సమయంలో జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.ఈ సందర్భంగా పారమిత పాఠశాలల చైర్మన్ డా ఇనుగంటి ప్రసాదరావు తల్లిదండ్రులకు,విద్యార్థులకు, ఉపాధ్యాయులకు,



కరీంనగర్ పట్టణ ప్రజలందరికీ ముందస్తు దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.ఇట్టి కార్యక్రమంలో పారమిత విద్యాసంస్థల డైరెక్టర్లు ప్రసూన, అనూకర్ రావు, రశ్మిత, వి.యు.ఎం. ప్రసాద్, వినోద్ రావు, హన్మంతరావు, ప్రధానోపాధ్యాయులు గోపీకృష్ణ, ప్రశాంత్, బాలాజీ , శ్రీకర్, కవిత ప్రసాద్ సమన్వయ కర్తలు ఉపాధ్యాయని, ఉపాధ్యాయులు, విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

హుజూరాబాద్ వార్త



విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

నేషనల్ స్పోర్ట్స్ పర్సన్ డాక్టర్ దిలీప్ రావు

జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త



విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని నేషనల్ స్పోర్ట్స్ పర్సన్ డాక్టర్ ఎన్ దిలీప్ రావు అన్నారు.యునైటెడ్ నేషనల్ ఓటర్ సోషల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శనివారం జమ్మికుంట పట్టణంలోని న్యూ మిలియన్ ఇంగ్లీష్ మీడియం స్కూల్లో ట్రూత్ అబౌట్ డ్రగ్ అనే కార్యక్రమం నిర్వహించారు.పాఠశాల విద్యార్థులకు డ్రగ్స్ పైన అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా నేషనల్ స్పోర్ట్స్ పర్సన్ డాక్టర్ దిలీప్ రావు, మండల విద్యాధికారి మంతెన హేమలత మాట్లాడుతూ డ్రగ్స్ వినియోగం వలన వ్యక్తిగతంగా కుటుంబ పరంగా సమాజపరంగా అనేక తీవ్రమైన నష్టాలు కలుగుతాయనీ అన్నారు. పిల్లల్లో డ్రగ్స్ ఉపయోగించడం వలన అనేక దుష్పలితాలు కలుగుతాయని ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించి డ్రగ్స్ కు దూరంగా ఉండాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి ఎం హేమలత స్థానిక ఎస్ఐ ఎన్ రవి న్యూ మిలియన్స్ స్కూల్ కరస్పాండెంట్ ముసిపట్ల తిరుపతిరెడ్డి, ప్రిన్సిపాల్ విశ్వనాథ్ రెడ్డి, తెలంగాణ అధికార ప్రతినిధి కొంగంటి రాజ్ కుమార్, తెలంగాణ రాష్ట్ర సెక్రెటరీ మీసాల విజయ్, హుజురాబాద్ నియోజకవర్గ అధ్యక్షుడు చెరుకు పైడయ్య, జమ్మికుంట మున్సిపాలిటీ ప్రెసిడెంట్ బైరి రవీందర్, పర్లపల్లి వెంకటేశ్వర్లు సామల లావణ్య తదితరులు పాల్గొన్నారు.

ప్లాస్టిక్ వాడకంతో మానవాళి మనుగడకు ప్రమాదం

ఎస్సై ప్లాస్టిక్ ను నిషేధించాలని న్యూ మినియం విద్యార్థుల ర్యాలీ

వీణవంక, ప్రభాత వార్త:



ప్లాస్టిక్ వాడకంతో మానవాళి మనుగడతో పాటు జీవకోటికి ప్రమాదకరమని ఎస్సై ఆవుల తిరుపతి అన్నారు.శనివారం వీణవంక మండల కేంద్రంలో. జమ్మికుంట న్యూ మినియం స్కూల్ విద్యార్థులు ప్లాస్టిక్ ను నిషేధించాలని కోరుతూ వివిధ వేషధారణలతో పాటు,ప్లస్ కార్డులు పట్టుకొని జూనియర్ కళాశాల నుండి బస్ స్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించి,అనంతరం మానవహారంగా ఏర్పడి ప్లాస్టిక్ వస్తువులను దగ్ధం చేశారు.దీనికి ముఖ్య అతిథిగా హాజరైన ఎస్సై మాట్లాడుతూ ప్రస్తుతం ప్రపంచ ఆధునీకరణలో మరింత పెరిగిందని,ఇది భూమిలో,నీటిలో కరిగి పోవడానికి చాలాకాలం పడుతున్నందున వాతావరణము కాలుష్యంతో కలుషితమైందన్నారు.దీనికి వాడకం ద్వారా జల,వాయు ,నీటిలో కాలుష్య మై భయంకరమైన క్యాన్సర్,చర్మ వ్యాధులు సంబంధించి మరణిస్తున్న రని,మనమంతా ప్లాస్టిక్ వాడకం తగ్గించి పేపర్,జ్యూట్ ,బట్టలకు సంబంధించిన బ్యాగులను వాడాలని సూచించారు.మిలీనియం గ్రూప్ ఆఫ్ స్కూల్స్ చైర్మన్ ముసిపట్ల తిరుపతి రెడ్డి మాట్లాడుతూ ప్రజలలో ప్లాస్టిక్ వాడకం వలన మానవాళికి జరిగే అనర్థాలకు గురించేందుకు మాస్కూల్ విద్యార్థుల ద్వారా ప్లాస్టిక్ నిషేధించాలని ర్యాలీ నిర్వహించమన్నాడు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దాసారపు సరోజన రాజేంద్రప్రసాద్, ఉప సర్పంచ్ తాళ్ళ పల్లి మహేష్,ఆ పాఠశాల ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

ఉపాధి హామీ పనులను వేగవంతం చేయాలి

పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలి: జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

ఓదెల, ప్రభాత వార్త: వీబీజీ రామ్‌జీ పథకాన్ని సమర్థవంతంగా వినియోగించుకొని గ్రామాల్లో ఉపాధి హామీ పనులను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అధికారులను ఆదేశించారు. గ్రామాల్లో స్థానిక అవసరాలను గుర్తించి, ప్రజలకు ఉపయోగపడే అభివృద్ధి పనులను ఉపాధి హామీ పథకం కింద చేపట్టాలని సూచించారు.శనివారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ఓదెల మండలంలో విస్తృతంగా పర్యటించి గోపరపల్లి, హరిపురం గ్రామాల్లో కొనసాగుతున్న వీబీజీ రామ్‌జీ ఉపాధి హామీ పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అనంతరం ఓదెల మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయాన్ని సందర్శించి కార్యాలయ నిర్వహణ, పథకం అమలు, పనుల పురోగతిని సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామాల్లోని సాగునీటి కాలువల పూడికతీత పనులను నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని ఆదేశించారు. కాలువల్లో పూడిక తొలగించడం ద్వారా నీటి ప్రవాహానికి ఆటంకాలు తొలగించి, రైతులకు సాగునీరు సక్రమంగా అందేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రతి గ్రామంలో స్థానిక అవసరాలను గుర్తించి, ఉపాధి హామీ పథకం కింద చేపట్టేందుకు అనువైన పనులను ప్రాధాన్యత క్రమంలో ఎంపిక చేయాలని సూచించారు. గ్రామపంచాయతీ కార్యాలయ భవనాలు, మహిళా సంఘాల భవనాల నిర్మాణాలను నిబంధనలకు అనుగుణంగా చేపట్టి, అసంపూర్తిగా ఉన్న నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. ఇందుకు అవసరమైన ప్రణాళికలు సిద్ధం చేసి పనుల పురోగతిని నిరంతరం



పర్యవేక్షించాలని తెలిపారు. ఉపాధి హామీ పనులకు ప్రతిరోజూ హాజరయ్యే కూలీల సంఖ్యను మరింత పెంచాలని కలెక్టర్ స్పష్టం చేశారు. గ్రామాల్లో కూలీలకు అందుబాటులో ఉన్న పనులపై విస్తృతంగా అవగాహన కల్పించి ఎక్కువమందిని పనుల్లో పాల్గొనేలా చర్యలు తీసుకోవాలని పనులు జరిగే ప్రాంతాల్లో కూలీలకు తాగునీరు నీడ వంటి కనీస సౌకర్యాలు కల్పించాలని పనుల నిర్వహణలో కూలీల హాజరు మాస్టారు రూల్స్ నమోదు పనుల కొలతలు నిధుల వినియోగంలో పూర్తి పారదర్శకత పాటించాలని తెలిపారు ప్రతి పనిని క్షేత్రస్థాయిలో పర్యవేక్షిస్తూ నాణ్యతతో పూర్తి చేయాలని అమలులో ఎదురయ్యే సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు మండలంలోని అన్ని గ్రామాలలో ఉపాధి హామీ పథకం ద్వారా చేపట్టే పనులపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించి నిర్దేశించిన లక్ష్యాలను నిర్ణీత సమయంలో పూర్తి చేసేలా సమన్వయంతో పని చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సూచించారు వీరి వెంట ఎంపీడీవో అనిల్ రెడ్డి తో పాటు ఇతర అధికారులు సర్పంచులు పాల్గొన్నారు.



ఆరుతడి పంటల మీద రైతులకు అవగాహన

జూలపల్లి,ప్రభాతవార్త: జూలపల్లి మండలం వెంకట్రావుపల్లి గ్రామంలో ప్రస్తుత ఎల్ నినో పరిస్థుతులలో పంటల సాగు,పంటల మార్పిడి మీద అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో యాసంగి సీజనుకి ఎల్ నినో ప్రభావం వలన వచ్చే నీటి ఎద్దడిని తట్టుకునేందుకు వరికి ప్రత్యా మ్నాయంగా తక్కువ నీటితో పండే ఆరుతడి పంటలు అయిన మినుములు, పెసర్లు,శనగ, ,వేరుశనగ,మొక్కజొన్న,జొన్న,నువ్వులు,పొద్దు తిరుగుడు పంటలు సాగు చేసుకోవాలని, వరి పంట కోసిన తర్వాత పంట వ్యర్థాలను, వరి కొయ్యలు కాల్చడం వలన జరిగే అనర్థాలను గురించి వివరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎఈఓ రాకేష్ రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ప్రతి ఇంటా ఆనందాల దీపావళి కావాలి....

ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత నరేందర్ రెడ్డి..

సుల్తానాబాద్, ప్రభాతవార్త: దీపావళి పండుగ ప్రతి ఒక్కరి జీవితాల్లో సుఖసంతోషాలు నింపాలని ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత నరేందర్ రెడ్డి ఆకాంక్షించారు. పట్టణంలోని ఆల్ఫోర్స్ పాఠశాలలో శనివారం ముందస్తు దీపావళి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రాంగణం పండుగ శోభను సంతరించుకుంది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చెడుపై మంచి సాధించిన విజయానికి, అజ్ఞానంపై జ్ఞానం సాధించిన విజయానికి దీపావళి ప్రతీకగా నిలుస్తుందన్నారు. భారతీయ సంస్కృతి, సంప్రదాయాలు, పండుగల విశిష్టతను విద్యార్థులకు చిన్ననాటి నుంచే తెలియజేయాలనే ఉద్దేశంతో విద్యాసంస్థల్లో ఏటా అన్ని పండుగలను ముందస్తుగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. తద్వారా విద్యార్థులకు పండుగల వెనుక ఉన్న అంతరార్థం, సంప్రదాయాలపై అవగాహన కల్పిస్తున్నామన్నారు. దీపావళిని పర్యావరణహితంగా జరుపుకోవాలని, టపాసులకు దూరంగా ఉంటూ దీపాలు వెలిగించి పండుగ ఆనందాన్ని పంచుకోవాలని సూచించారు. దీపాల వెలుగులు ప్రతి ఇంటా సంతోషాలు నింపాలని, సమాజంలో శాంతి, సౌభ్రాతృత్వం వెల్లివిరియాలని ఆకాంక్షించారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు, నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. సంప్రదాయ వాతావరణంలో సాగిన వేడుకలతో విద్యార్థులు ఉత్సాహంగా గడిపారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు, అధ్యాపక బృందం తదితరులు పాల్గొన్నారు.





45 రోజుల పాలనపై మండల సర్వసభ్య సమావేశం

ఓదెల,ప్రభాతవార్త: ఓదెల మండల పరిషత్ సమావేశ మందిరంలో 45 రోజుల పాలనపై మండల సర్వసభ్య సమావేశం ఎంపీడీవో అనిల్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి మండల ప్రత్యేక అధికారి వి మల్లేశం తహసిల్దార్ ఎండి షఫీ పాల్గొన్నారు ఈ సందర్భంగా మండలంలోని వివిధ గ్రామాల అభివృద్ధి పనులు, ప్రజా సమస్యలు, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు తదితర అంశాలపై సభ్యులు చర్చించారు. ఈ సందర్భంగా గ్రామాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను వివిధ గ్రామాల సర్పంచులు అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. ముఖ్యంగా తాగునీరు, పారిశుధ్యం, రహదారులు, విద్యుత్, ఇతర మౌలిక సదుపాయాల సమస్యలపై సంబంధిత అధికారులను ప్రశ్నించారు. పలు అంశాలపై ప్రజాప్రతినిధులు, అధికారుల మధ్య వాడివేడిగా చర్చ సాగింది. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారంలో అధికారులు నిర్లక్ష్యం వహించకుండా సత్వర చర్యలు తీసుకోవాలని సభ్యులు కోరారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా చర్యలు చేపట్టాలని సూచించారు. మండల అభివృద్ధి కోసం అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని ప్రత్యేక అధికారి మల్లేశం సూచించారు అనంతరం నూతనంగా బాధ్యతలు చేపట్టిన తహసిల్దార్ షఫీ ని మండల సర్పంచుల ఫోరం తరపున ఘనంగా సన్మానించి ప్రజలకు అందుబాటులో ఉండి రెవెన్యూ సమస్యలు ఉంటే పరిష్కారం చేయాలని కోరారు ఈ సమావేశంలో వివిధ గ్రామాల సర్పంచులు వివిధ శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

నవంబర్ 9న కామ్రేడ్ తాళ్లపల్లి రమేష్ సంస్మరణ సముఖ్య

అతిథులుగా ఎమ్మెల్యేలు కూనంనేని.. చింతకుంట



ఓదెల, ప్రభాతవార్త: ఓదెల మండల సీపీఐ పార్టీ సహాయ కార్యదర్శి, కనగర్తి గ్రామానికి చెందిన కామ్రేడ్ తాళ్లపల్లి రమేష్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. ఈ నేపథ్యంలో నవంబర్ 9న కనగర్తి గ్రామంలోని భగత్ సింగ్ నగర్ లో ఆయన స్వగృహం వద్ద సంస్మరణ సభ నిర్వహించనున్నట్లు దళిత సంఘం రాష్ట్ర నాయకులు, సీపీఐ పార్టీ జిల్లా నాయకులు కామ్రేడ్ తాళ్లపల్లి లక్ష్మణ్ తెలిపారు. ఈ సంస్మరణ సభకు ముఖ్య అతిథులుగా సీపీఐ పార్టీ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు హాజరుకానున్నట్లు పేర్కొన్నారు. వీరితో పాటు సీపీఐ పార్టీ రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, ఇతర పార్టీల నాయకులు పాల్గొననున్నట్లు తెలిపారు. కామ్రేడ్ తాళ్లపల్లి రమేష్‌కు నివాళులర్పించేందుకు పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో హాజరై సంస్మరణ సభను విజయవంతం చేయాలని కామ్రేడ్ తాళ్లపల్లి లక్ష్మణ్ ఒక ప్రకటనలో కోరారు.

పెద్దపల్లి వార్త





ఐపీఎస్ పాఠశాలలో ఘనంగా దీపావళి వేడుకలు..

సంప్రదాయ దుస్తుల్లో విద్యార్థుల సందడి

సుల్తానాబాద్,ప్రభాతవార్త: పట్టణంలోని ఇండియన్ పబ్లిక్ పాఠశాల (ఐపీఎస్)లో ముందస్తు దీపావళి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రాంగణం పండుగ శోభను సంతరించుకుంది. విద్యార్థులు సంప్రదాయ దుస్తులు ధరించి వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. పాఠశాల ఆవరణలో అందమైన రంగవల్లులు తీర్చిదిద్ది, దీపాలను వెలిగించి దీపావళి సంబరాలను ఆనందోత్సాహాల మధ్య జరుపుకున్నారు. విద్యార్థుల సందడితో పాఠశాలలో పండుగ వాతావరణం నెలకొంది.ఈ కార్యక్రమానికి పాఠశాల చైర్మన్ మాటేటి సంజీవ్ కుమార్, ప్రిన్సిపల్ మాటేటి కృష్ణప్రియ హాజరై విద్యార్థులకు దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. దీపావళి పండుగ చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీక అని, భారతీయ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతిబింబమని పేర్కొన్నారు. ఇటువంటి పండుగల నిర్వహణ ద్వారా విద్యార్థులకు మన సంస్కృతి, సంప్రదాయాలపై అవగాహన పెరుగుతుందని తెలిపారు. దీపావళి పండుగను సంతోషంగా జరుపుకోవాలని, బాణసంచా కాల్చే సమయంలో తగిన జాగ్రత్తలు పాటించాలని సూచించారు. పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యతనిస్తూ సురక్షితమైన దీపావళిని జరుపుకోవాలని విద్యార్థులకు హితవు పలికారు.ఈ వేడుకల్లో పాఠశాల వైస్ ప్రిన్సిపల్ సునీత ఉపాధ్యాయినులు, విద్యార్థినీలు పాల్గొన్నారు.

రామగుండం సమగ్రాభివృద్ధి నా ప్రధాన లక్ష్యం

అంతర్గాం, ప్రభాత వార్త : రామగుండం నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో సమగ్రంగా అభివృద్ధి చేయడమే నా ప్రధాన లక్ష్యం అని రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాగూర్ అన్నారు. శనివారం రామగుండం పట్టణం లోని మజీద్ టర్నింగ్ వద్ద సెంట్రల్ లైటింగ్ సిస్టమ్ ను ప్రారంభించి ఈ మేరకు మాట్లాడారు. గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం రామగుండం అభివృద్ధి పై నిర్లక్ష్యం వహించిందని ఆరోపించారు. ప్రస్తుతం సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వం లోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమ మే లక్ష్యం గా పెద్ద ఎత్తున నిధులు కేటాయించి అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తూ అభివృద్ధి కి బాటలు వేస్తున్నదని కొనియాడారు. తాను ఎమ్మెల్యే గా గెలిచిన రోజు నుండి రామగుండం పట్టణాన్ని సుందర నగరంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పని చేస్తూ పెద్ద ఎత్తున నిధులు కేటాయించి ప్రతి గల్లీకి రోడ్లు,అండర్ గ్రౌండ్ డ్రైనేజీ లు నిర్మాణాలు చేపడుతున్నామని పేర్కొన్నారు.కార్యక్రమం లో మేయర్ మహంకాళి స్వామి,అదనపు కలెక్టర్ అరుణ శ్రీ, కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు ఠాగూర్ అయోధ్య సింగ్, డిప్యూటీ మేయర్ పాతిపల్లి ఎల్లయ్య,జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు దీటి బాల రాజు, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు ఇష్తే కార్ అహ్మద్,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఈదునూరి హరి ప్రసాద్, బల్వా న్ సింగ్,కార్పొరేటర్లు ఇసంపల్లి అంజులు,అయేషా వాజీద్ ఖాన్,సిరిశెట్టి సతీష్ గౌడ్, బాధావత్ నర్సమ్మ సారయ్య నాయక్, దారంగుల కుమార్, మాజీ కార్పొరేటర్ కన్నూరి సతీష్ కుమార్, సంఘన వేణి శేఖర్ తదితరులు పాల్గొన్నారు...



నాణ్యత సాధించేందుకు శాస్త్రీయ సాగు పద్ధతులను పాటించాలి

వెదురుగట్టలో వరి సాగులో సమగ్ర పంటల యాజమాన్య పద్ధతులపై ఎఫ్ ఎఫ్ ఎస్ నాలుగో విడత శిక్షణ

చొప్పదండి,ప్రభాతవార్త: చొప్పదండి మండలంలోని వెదురుగట్ట గ్రామంలో ఎ టి ఎం ఎ పథకం ఆధ్వర్యంలో వరి సాగులో సమగ్ర పంటల యాజమాన్య పద్ధతులపై రైతు క్షేత్ర పాఠశాల నాలుగో విడత శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా చొప్పదండి వ్యవసాయ డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకురాలు ప్రియదర్శిని మాట్లాడుతూ, వరి పంటలో అధిక దిగుబడులతో పాటు నాణ్యత సాధించేందుకు శాస్త్రీయ సాగు పద్ధతులను పాటించాలని, పంట పక్వదశలో సరైన యాజమాన్య పద్ధతులు, కోత సమయంపై రైతులు అవగాహన కలిగి ఉండాలని సూచించారు. మండల వ్యవసాయ అధికారి అంజిత్ కుమార్ వరి పంటలో సమగ్ర యాజమాన్య పద్ధతులు, పంట కోతకు ముందు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ధాన్యం నాణ్యతను కాపాడుకోవడం, సరైన కోత సమయం, కోత అనంతర నిర్వహణపై రైతులకు వివరించారు. జమ్మికుంట కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త డాక్టర్ మహేష్ వరి పంటలో పక్వదశ లక్షణాలు, ధాన్యం తేమ శాతం, సరైన కోత సమయం, నూర్పిడి, ధాన్యం ఆరబెట్టడం మరియు నిల్వ



పద్ధతులపై శాస్త్రీయ అవగాహన కల్పించారు. కోత ఆలస్యం చేయడం లేదా ముందుగానే కోయడం వల్ల కలిగే నష్టాలను వివరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి సంపత్, వెదురుగట్ట గ్రామ సర్పంచ్, బి టి ఎం శ్రావంతి, ఎ టి ఎం సుమంజలి, రైతులు పాల్గొన్నారు.

ఉప సర్పంచ్, వార్డు సభ్యులకు గౌరవ వేతనం ఇవ్వాలి

ఉప సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు ముత్యంరెడ్డి



మల్యాల, ప్రభాతవార్త: గ్రామాలలో ప్రజాభిమానం తో ఎన్నుకోబడిన గ్రామపంచాయతీ వార్డు సభ్యులకు, ఉప సర్పంచ్ లకు ప్రభుత్వం గౌరవ వేతనం ఇవ్వాలని మల్యాల మండల ఉప సర్పంచుల ఫోరం అధ్యక్షులు కందిరి ముత్యంరెడ్డి కోరారు, వార్డు స్థాయి నుండి ప్రజా సమస్యల పరిష్కా రం, గ్రామ అభివృద్ధి కి అహర్నిశలు పాటుపడుతున్న వార్డు సభ్యులు, ఉప సర్పంచ్ల కృషికి ఫలితంగా ప్రభుత్వం గౌరవ వేతనం అందివ్వాలని ఆయన అన్నారు, ఈ మేరకు తమ డిమాండ్ల సాధనకు సంఘం ఆధ్వర్యంలో ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసినట్లు కూడా తెలిపారు, అంతేకాకుండా చెక్ పవర్ విషయంలో ఉప సర్పంచ్లకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రభుత్వం సహకరించాలని ఆయన కోరారు,



ఘనంగా తాజా మాజీ జెడ్పీటిసి రామ్మోహన్ రావు బర్త్ డే వేడుకలు

మల్యాల, ప్రభాతవార్త: మల్యాల మండల సీనియర్ నాయకులు, తాజా మాజీ జెడ్పీటిసి కొండపలకల రామ్ మోహన్ రావు బర్త్ డే వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా, ఆయన స్వగ్రామమైన పోతారంలో జరిగిన కార్యక్రమంలో రామ్ మోహన్ రావు ను మల్యాల మండల కేంద్రం కు చెందిన తెలంగాణ విద్యార్థి ఉద్యమ నాయకుడు మల్యాల రమేష్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు, అంతేకాకుండా వేడుకలకు పలువురు అభిమానులు, నాయకులు, ప్రజా ప్రతినిధులు హాజరై రామ్ మోహన్ రావు ను కలిసి బర్త్ డే విషెస్ తెలిపారు, కార్యక్రమంలో సురేష్ ,మధు, నరసయ్య ,విష్ణు, ఆదిత్య, నితిన్, అభినవ్ పాల్గొన్నారు.



కొండగట్టులో చందనోత్సవ ఏర్పాట్ల పరిశీలన

మల్యాల, ప్రభాతవార్త: కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి ఆలయంలో ఈనెల 16 నుండి శ్రీ స్వామివారికి నిర్వహించనున్న చందనోత్సవ కార్యక్రమాల ఏర్పాట్లను శనివారం ఆలయ ఈవో అంజన రెడ్డి తోపాటు ఇంజనీరింగ్ అధికారి రాజేష్ పరిశీలించారు, భక్తులకు మౌలిక సదుపాయాలు, ఆలయం లో చందనోత్సవ ఏర్పాట్లు పై ఈ సందర్భంగా ఇంజనీరింగ్ అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపారు, ఈ కార్యక్రమానికి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చే అవకాశం ఉన్నందున ఇంజనీరింగ్ విభాగానికి చెందిన వివిధ పనులను చేపట్టేందుకు ఈ సందర్భంగా అంచనా నివేదికలను రూపొందించారు,



విద్యార్థులలో శాస్త్రీయ విజ్ఞానం పెంపొందాలి

మల్యాల, ప్రభాతవార్త: విద్యార్థులలో శాస్త్రీయ విజ్ఞానం పెంచే విధంగా బోధన జరగాలని మల్యాల మండల విద్యాధికారి జయసింహారావు సూచించారు, శనివారం నూక పల్లి పాఠశాల ఆవరణలో జన విజ్ఞాన వేదిక టాలెంట్ టెస్ట్ పోస్టర్ ను ఆవిష్కరించారు, విద్యార్థులు చెకుముకి సైన్సు టాలెంట్ టెస్ట్ ద్వారా శాస్త్రయ విజ్ఞానాన్ని పెంపొందాలని, ప్రభుత్వ పాఠశాలలో 8 9 10 తరగతి తరగతులకు చెందిన విద్యార్థులకు ఈ టెస్ట్ లు నిర్వహిస్తామని జనవిజ్ఞాన వేదిక నాయకులు నరసయ్య తెలిపారు, కార్యక్రమంలో హెడ్మాస్టర్ శ్రీలత, ఉపాధ్యాయ సంఘ నాయకులు జమీల్ పాల్గొన్నారు,

రైతులు ఆరుతడి పంటలు వేసుకోవాలి

మల్యాల ,ప్రభాతవార్త;

రాబోయే యాసంగిలో రైతులు ఆరుతడి పంటలే వేసుకోవాలని మల్యాల మండల వ్యవసాయ అధికారి చంద్ర దీపక్ కోరారు, శనివారం మండలంలోని తాటి పల్లిలో రైతులకు అవగాహన కల్పించారు, ప్రభుత్వం ఆదేశాల మేరకు, భోగపదలాలు తగ్గినందున రాబోయే కరువు పరిస్థితులను ఎదుర్కొనేందుకు రైతులు ఆరుతడి పంటలు వేసుకోవడం మేలని అన్నారు, పంట పొలాలలో ఫామ్ పాండ్ ఏర్పాటు వల్ల భూగర్భ జలాలు పెరుగుతాయి అన్నారు, అంతేకాకుండా ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో తక్కువ నీటితో ఎక్కువ లాభాలు వచ్చే కూరగాయల సాగు ఆయిల్ ఫామ్ సాగు, మామిడి తోటల పెంపకం పై రైతులు దృష్టి సారించాలన్నారు, రైతులకు సోలార్ పెన్సిల్ డ్రిప్ పరికరాలు రాయితీ కొరకు ఉద్యాన శాఖ అధికారులను సంప్రదించాలన్నారు, కార్యక్రమంలో సర్పంచ్ మెట్పల్లి లత,



ఉపసర్పంచ్ లక్ష్మణచారి, ఏ ఈ ఓ శ్రీనివాస్, పంచాయతి కార్యదర్శి శివ ప్రసాద్ పాల్గొన్నారు,

చొప్పదండి వార్త



చొప్పదండి విద్యార్థినికి తెలంగాణ రాష్ట్ర స్థాయిలో బంగారు పతకం

చొప్పదండి,ప్రభాతవార్త:

థాంగ్ తా మార్షల్ ఆర్ట్స్ గేమ్స్ లో చొప్పదండి మండల కేంద్రానికి చెందిన విద్యార్థిని వెంగల సాయి హర్షిని తెలంగాణ రాష్ట్ర స్థాయిలో బంగారు పతకం సాధించి మండలానికి పేరు తెచ్చింది. సాయి హర్షిని నందిమేడారం లోని గురుకుల జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ రెండవ సంవత్సరం చదువుతోంది. రాష్ట్ర స్థాయిలో బంగారు పతకం సాధించడంతో సాయి హర్షిని జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైంది. ఈ విషయం తెలుసుకున్న విద్య ఫౌండేషన్ చైర్మన్ పచ్చునూరి తిరుపతి, సభ్యులతో కలిసి సాయి హర్షిని ఇంటికి వెళ్లి జాతీయ స్థాయి పోటీల కోసం ఢిల్లీ వెళ్లడానికి అవసరమైన ఖర్చుల నిమిత్తం రూపాయలు10,000 ఆర్థిక సహాయం అందించారు. అనంతరం సాయి హర్షిని ఢిల్లీలో జరిగిన జాతీయ స్థాయి పోటీలలో పాల్గొని తిరిగి వచ్చింది. ఢిల్లీ నుంచి తిరిగి వచ్చిన తర్వాత సాయి హర్షిని ని శనివారం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎలిగేటి తిరుపతి, విద్య ఫౌండేషన్ సభ్యులు సామల వెంకటేష్, మహేషుని మల్లేశం, దాసరి మునిందర్ తదితరులు పాల్గన్నారు.



ప్రభుత్వం రిటైర్డ్ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలి

మల్యాల, ప్రభాతవార్త: రిటైర్డ్ ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని మల్యాల మండల రిటైర్డ్ ఉద్యోగుల అసోసియేషన్ అధ్యక్షులు బోయినపల్లి సుభాష్ రావు, కార్యదర్శి గాలి పెళ్లి అంజయ్య లు కోరారు, శనివారం జరిగిన రిటైర్డ్ ఎంప్లాయిస్ సమావేశంలో వివిధ ప్రభుత్వ శాఖల లో ఇటీవల పదవి విరమణ పొందిన అంజయ్య, సత్యనారాయణ, జాన్ వెస్లీ లకు నూతన సభ్యత్వాలను అందజేశారు, ఈ సందర్భంగా మాట్లాడుతూ, ప్రభుత్వం ఉద్యోగుల పి.ఆర్.సి నివేదికను తెప్పించుకొని దాని ఆధారంగా జీతభత్యాలు పెన్షన్లను అమలు చేయాలని, ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన ఉద్యోగుల హెల్త్ స్కీం ద్వారా ఆస్పత్రులలో పూర్తిస్థాయిలో సేవలు, కార్డు అమలు జరిగేలా చర్యలు తీసుకోవాలని కోరారు, అంతేకాకుండా, అపరిస్కృతంగా ఉన్న డీఎలను కూడా చెల్లించాలని ప్రభుత్వాన్ని కోరారు, కార్యక్రమంలో అసోసియేషన్ ప్రచార కార్యదర్శి భూక్య మంగీ లాల్ తో పాటు పలువురు సంఘ సభ్యులు పాల్గొన్నారు,

దీపావళి శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ నేతలు

ప్రభుత్వ విప్‌ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసిన
వేములవాడ రూరల్ మండల కాంగ్రెస్ ఎస్సీ, బీసీ సెల్ అధ్యక్షులు

వేములవాడ రూరల్ ప్రభాత వార్త

వేములవాడ రూరల్ మండల కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఎడపెల్లి అనిల్, బీసీ సెల్ అధ్యక్షుడు వంగపల్లి మల్లేశం హైదరాబాద్‌లో ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు పుష్పగుచ్ఛం అందజేసి దీపావళి



పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా నాయకులు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌తో కొద్దిసేపు ఆత్మీయంగా మాట్లాడారు. ప్రజా ప్రభుత్వంలో చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు మరింత చేరువ కావాలని ఆకాంక్షించారు. దీపావళి పండుగ ప్రతి ఒక్కరి జీవితాల్లో వెలుగులు నింపాలని, ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని వారు ఆకాంక్షించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

మానసిక మతి స్థిమితం తో యువకుడు ఆత్మహత్య.

.ప్రభాత వార్త కోనరావుపేట



మతి స్థిమితం తో బాధపడుతున్న యువకుడు ఇంట్లో ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలోని నిజామాబాద్ గ్రామంలో శనివారం చోటుచేసుకుంది. కుటుంబీకుల వివరాల ప్రకారం గ్రామానికి చెందిన మహమ్మద్ చాంద్ పాషా (39), అనే యువకుడు కొంతకాలంగా ఆరోగ్యం బాగాలేక, మానసికంగా అస్థిమితంగా ఉంటున్నాడు. కుటుంబ సభ్యులు ఆసుపత్రికి వెళ్దామని చెప్పినా సహకరించలేదు. అతనికి ఇంకా వివాహం కాలేదు. శనివారం మధ్యాహ్నం 12 గంటలకు అతని తల్లి మహమ్మద్ సుల్తానా ఇంటి నుండి బయటకు వెళ్లి, తిరిగి ఒంటిగంటకు ఇంటికి వచ్చి చూసేసరికి ఇంటి తలుపులు మూసి ఉన్నాయి. లోపల చూడగా చాంద్ పాషా ఆత్మహత్య చేసుకుని మృతి చెంది కనిపించాడు. అని తల్లి పేర్కొన్నారు ఎస్సై రామ్మోహన్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

కల్వర్టును ఢీకొన్న కారుఇద్దరికీ తీవ్ర గాయాలు

చందుర్తి, ప్రభాతవార్త



చందుర్తి మండల కేంద్రంలో శుక్రవారం అర్ధరాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో కారు కల్వర్టును ఢీకొనడంతో ఇద్దరు యువకులకు తీవ్ర గాయాలయ్యాయి... స్థానికుల కథనం ప్రకారం మల్యాల గ్రామానికి చెందిన ఇద్దరు యువకులు శుక్రవారం రాత్రి వేములవాడ వైపు కారులో వేగంగా వెళ్తుండగా మండల కేంద్రంలోని మూల మలుపు వద్ద ఉన్న కల్వర్టును ఢీకొనడం ఇద్దరికీ తీవ్ర గాయాలయ్యాయి... ఈ ప్రమాద ఘటనలో గాయపడ్డ ప్రశాంత్ తలను తీవ్ర గాయాలవ్వగా, రాముకు పక్క ఎముకలకు గాయాలయ్యాయి. గాయపడ్డ యువకులు స్థానికుల సహాయంతో 108 అంబులెన్స్ లో వేములవాడ ఏరియా ఆసుపత్రికి తరలించారు. ఈ సంఘటనపై పోలీసులు విచారణ చేపడుతున్నారు.

తాళ్ల పద్మావతి కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్, కాజీపేట,అసిస్టెంట్ ప్రొఫెసర్ జె.శిల్పకు (డాక్టరేట్)

కాజీపేట్ మండలం(ప్రభాతవార్త)
నవంబర్ 07



కాజీపేట సోమిడి లోని తాళ్ల పద్మావతి కాలేజ్‌ఆఫ్ ఇంజనీరింగ్‌లో జె.శిల్పా, సిఎస్ఈ, డిపార్ట్‌మెంట్, హెచ్ఓడిగాపనిచేస్తున్నారు. అసిస్టెంట్, ప్రొఫెసర్, జి.శంకర్, లింగం, డాక్టర్, పిజెఎస్, కుమార్, మార్గదర్శకత్వంలో"అల్జీమర్స్ వ్యాధి తీవ్రత స్థాయి అంచనా"పై శిల్పా పరిశోధనథీసిస్‌ను సమర్పించారు. తాళ్ల పద్మావతి కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్,డైరెక్టర్లు డా.తాళ్ల వంశీ, డా.చైతన్య, ప్రిన్సిపల్ డా.ఆర్.వేలు, డా.విజయలక్ష్మి, అధ్యాపకులు విద్యార్థులు శిల్పాలను అభినందించారు.

లక్ష్మీ దేవి కృపా కటాక్షాలు ప్రతి ఒక్కరి పై ఉండాలి

మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ లెంకల సత్యనారాయణ రెడ్డి

బోయిన్ పల్లి ప్రభాత వార్త



బోయిన్ పల్లి మండలం లోని మర్ల పేట గ్రామ ప్రజలకు ,బోయిన్ పల్లి మండల ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు తెలిపారు.ప్రతి ఒక్కరి కి లక్ష్మీ దేవి కృపా కటాక్షాలు ఉండాలి దేవుడిని ప్రార్థిస్తున్నట్లు పేర్కొన్నారు. ఆయన వెంట పలువురు నాయకులు ఉన్నారు.

నీలోజీ పల్లి గ్రామ సభ

రైతులు ఎలినో పట్ల జాగ్రత్తలు పాటించాలి



బోయిన్ పల్లి ప్రభాత వార్త

బోయిన్ పల్లి మండలం లోని నీలోజీ పల్లి గ్రామంలో గ్రామ సభ సర్పంచ్ అను ముల భాస్కర్ ఆధ్వర్యం లో నిర్వహించారు. ఈ మండల వ్యవసాయ అధికారి హాజరై రైతుల పలు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. ఎలినో ప్రభావం రైతుల పై పంటలపై ఉంటుంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ పాలక వర్గం సభ్యులు,ప్రజలు పాల్గొన్నారు.

హిందు సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక దీపావళి

నీలోజీ పల్లి గ్రామ సర్పంచ్ అను ముల భాస్కర్

బోయిన్ పల్లి ప్రభాత వార్త



హిందూ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక దీపావళి అని నిలోజిపల్లి గ్రామ సర్పంచ్ అనుముల భాస్కర్ అన్నారు. నిలోజి పల్లి గ్రామ ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. శ్రీ లక్ష్మీ దేవి కరుణ కటాక్షాలు ప్రతి ఒక్కరిపై ఉండాలని దేవుడిని ప్రార్థిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట పలువురు గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు పాల్గొన్నారు.

దీపావళి ప్రజల జీవితాల్లో వెలుగులు నింపాలి

బోయిన్ పల్లి ప్రభాత వార్త



బోయిన్ పల్లి మండలం లో మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు బోయిని ఎల్లేష్ మాట్లాడుతూ లక్ష్మీ దేవి కరుణ కటాక్షాలు ప్రతి ఒక్కరిపై ప్రజలపై ఎల్లప్పుడూ ఉండాలని దేవుడిని ప్రార్థిస్తున్నట్లు పేర్కొన్నారు. ఆయన వెంట పలువురు కాంగ్రెస్ నేతలు పాల్గొన్నారు.

మార్గదర్శి లో ముందస్తు దీపావళి వేడుకలు.

.ప్రభాత వార్త కోనరావుపేట



మార్గదర్శి విద్యానికేతన్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ లో ముందస్తు దీపావళి పండగను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ మండల చిరంజీవి గారు విద్యార్థులకు దీపావళి పండగ విశిష్టత, ప్రాముఖ్యత గురించి వివరించారు.దీపాలు, కొవ్వొత్తులతో పాఠశాల మొత్తం అంగరంగ వైభవంగా ముస్తాబై పండగ వాతావరణం నెలకొంది. ఈ వేడుకల్లో ఉపాధ్యాయులు, ఉపాధ్యాయినులు, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ఉపాధ్యాయురాలు విద్యార్థులు పాల్గొన్నారు



ఐఎన్‌టియుసి యూనియన్ కృషి ఫలితంగా ఆర్టిజన్లకు ఏడు కీలక ఉత్తర్వులు

-రాష్ట్ర జనరల్ సెక్రటరీ శ్రీధర్‌కు ఘన సన్మానం
మహబూబాబాద్ టౌన్,నవంబర్7,ప్రభాతవార్త:



తెలంగాణ విద్యుత్ రంగంలో క్షేత్రస్థాయిలో పనిచేస్తున్న ఆర్టిజన్ కార్మికులకు రెగ్యులర్ ఉద్యోగులతో సమానమైన ప్రయోజనాలు కల్పించాలనే లక్ష్యంతో ఐఎన్‌టియుసి-327 యూనియన్ చేసిన నిరంతర కృషి ఫలించిందని జిల్లా యూనియన్ నాయకులు తెలిపారు. తెలంగాణ పవర్ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ మరియు జెన్కో, ట్రాన్స్కో, డిస్కంల సీఎండీల ఆధ్వర్యంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సహకారంతో ఆర్టిజన్లకు అనుకూలంగా ఏడు కీలక ఉత్తర్వులు వెలువడ్డాయని, ఇందులో ముఖ్యంగా ఆర్టిజన్లకు గ్రాట్యుటీ కొరకు భవిష్యత్ సర్వీస్ రిస్క్ కవరేజ్, పేరు నమోదు కాని డిస్ట్రిబ్యూషన్ అసిమ్యూన్ కార్మికులు వారి కుటుంబాలకు రూ.10లక్షల గ్రూప్ హెల్త్ ఇన్సూరెన్స్ కవరేజ్ వంటి కీలక ఉత్తర్వులు ఉన్నాయని పెర్కొన్నారు. సర్వీసులో ఉండగా మరణం సంభవించినా కుటుంబానికి అదనపు ఆర్థిక భరోసా లభించేలా ఈ ఉత్తర్వులు ఉపయోగపడతాయన్నారు. ఈ సందర్భంగా యూనియన్ రాష్ట్ర సెక్రటరీ జనరల్ ఇనుగాల శ్రీధర్‌ను ఘనంగా సన్మానించారు. అనంతరం ఇనుగాల శ్రీధర్ మాట్లాడుతూ విద్యుత్ రంగంలో కేవలం రెగ్యులర్ ఉద్యోగుల సమస్యలే కాకుండా, క్షేత్రస్థాయిలో పనిచేస్తున్న ప్రతి ఒక్క కార్మికుల సమస్యల పరిష్కారంలో యూనియన్ ముందు వరుసలో ఉంటుందని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మసూద్ పాషా, దయాకర్, సారంగపాణి, ప్రసాద్, మురళి, కృష్ణ, సలీం, ఆర్టిజన్ కార్మికులు పాల్గొన్నారు.

నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవు

గార్ల,నవంబర్7,ప్రభాతవార్త:



ఎరువులు, పురుగు మందుల దుకాణాల దారులు ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా విక్రయాలు జరిపితే చర్యలు తీసుకుంటామని జిల్లా వ్యవసాయ అధికారి విజయచంద్ర హెచ్చరించారు. శనివారం గార్ల, సీతంపేట, సత్యనారాయణ పురం గ్రామాలలో పలు ఎరువులు, పురుగు మందుల దుకాణాలలో మండల వ్యవసాయ అధికారి కావటి రామారావు తో కలిసి తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా దుకాణలలో ఎరువులు, పురుగు మందుల నిల్వలు, విక్రయ ధరల వివరాలు, స్టాక్ రిజిస్టర్లు, విక్రయ రికార్డులు, లైసెన్స్‌లు, బిల్ బుక్స్ లను క్షున్నంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు రైతులకు నాణ్యమైన ఎరువులు పురుగు మందులు అందించాలని, ప్రతి విక్రయానికి సంబంధించి తప్పనిసరిగా రైతులకు బిల్లులు అందజేయాలని, విక్రయించిన ఎరువులు పురుగుమందుల వివరాలు సంబంధిత రిజిస్టర్‌లో ఎప్పటికప్పుడు నమోదు చేయాలన్నారు. దుకాణలలో భౌతికంగా వున్న ఎరువుల నిల్వలను రికార్డులో చూపిన నిల్వలతో సరిపోల్చి పరిశీంచాలని, విక్రయించిన పరిమాణం మిగిలి వున్న నిల్వల వివరాలుతో ఎలాంటి వ్యత్యాసం ఉండకూడదని సూచంచారు. ప్రతి డీలర్ వ్యవసాయ శాఖ, ప్రభుత్వ నిబంధనలు అనుసరించి విక్రయాలు చేపట్టాలని నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తే సంబందించిన డీలర్ లైసెన్స్ రద్దు చేస్తామని హెచ్చరించారు. పురుగు మందుల లైసెన్స్‌లో పిసి లు పొందుపరచిన ఎరువుల లైసెన్స్‌లో ఓ ఫారం పొందుపరచిన ఎరువులను మాత్రమే రైతులకు విక్రయించాలన్నారు.

శిక్షణ పూర్తి చేసిన తాపీ మేస్త్రీలకు ధ్రువపత్రాలు అందజేత

రామగిరి ప్రభాతవార్త

భవన నిర్మాణ రంగంలో పనిచేస్తున్న తాపీ మేస్త్రీల వృత్తి నైపుణ్యాన్ని పెంపొందించేందుకు పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు చిలువేరు స్వామి ఆధ్వర్యంలో నేషనల్ అకాడమీ ఆఫ్ కన్స్ట్రక్షన్ (ఎన్.ఎ.సి) శిక్షణ శిబిరం నిర్వహించగా ఈ శిక్షణ విజయవంతంగా పూర్తి చేసుకున్న తాపీ మేస్త్రీలకు నేషనల్ అకాడమీ ఆఫ్ కన్స్ట్రక్షన్ జారీ చేసిన ధ్రువపత్రాలను పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు చిలువేరు స్వామి మేస్త్రీలకు కల్వచర్లలోని వారి కార్యాలయంలో శనివారం అందజేశారు.ఈ సందర్భంగా స్వామి మాట్లాడుతూ.. భవన నిర్మాణ రంగంలో నాణ్యమైన పనులు చేయడానికి నైపుణ్యం ఎంతో అవసరమని తెలిపారు.ఇలాంటి శిక్షణ కార్యక్రమాల ద్వారా ఆధునిక నిర్మాణ పద్ధతులు, పనిలో నాణ్యత, సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహన పెరుగుతుందని అన్నారు. కార్మికుల నైపుణ్యానికి గుర్తింపు లభించడంతో పాటు వారి వృత్తిపరమైన అభివృద్ధికి ఈ శిక్షణ ఎంతగానో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలోఎస్కే షరీఫ్,



కుసుమ సురేష్, మామిడి కుమార్, వెంగళ రాములు, బైరి శంకర్, ఇటిక్యాల సుధాకర్, జంగిలి తిరుపతి, తన్నీరు విష్ణువర్ధన్, మామిడి సంతోష్, గాదే సారయ్య, ఊదరి సతీష్, గుడ్డేటి ప్రభాకర్, మామిడి కొమురయ్య, పిల్లలమర్రి సంతోష్, ఏల్లే శంకర్, వల్లెపు శీను తదితరులు ఉన్నారు

భారతదేశ ఓంకారం పై త్రీడీ చిత్రం

ఇండోనేషియాలో ప్రత్యేక ప్రదర్శన లో విశేష స్పందన

రామగిరి ప్రభాతవార్త

ఇండోనేషియాలో అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహింబడుతున్న అంతర్జాతీయ కళా ప్రదర్శన కార్యక్రమంలో ప్రముఖ అంతర్జాతీయ త్రీడీ ఆర్టిస్ట్ ఎస్ ఎస్ ఆర్ కృష్ణ ఓంకారం పైన సృష్టించిన త్రీడీ చిత్రం అత్యంత ప్రత్యేకంగా ప్రదర్శించబడుతుంది. పురాతన లిపుల ప్రాముఖ్యతను వివరించే అంశంపై జరుగుతున్న ఈ అంతర్జాతీయ కళా ప్రదర్శనకు దాదాపు 20 దేశాల నుంచి వచ్చిన కళా చిత్రాల మధ్యలో ప్రత్యేక ఆకర్షణగా నిర్వాహకులు మన భారతదేశ త్రీడి చిత్రాన్ని ఏర్పాటు చేశారు. భారతీయ గొప్పతనాన్ని చాటుతు, ఓంకారం యొక్క ప్రాముఖ్యతను తెలుపుతూ రూపొందించిన ఈ ఓంకారం త్రీడి చిత్రం ఇండోనేషియా ప్రజలను ఎంతగానో ఆకర్షిస్తుంది. స్థానికంగా సరైన గుర్తింపు లేని త్రీడీ కళ కి అంతర్జాతీయ స్థాయిలో సరైన విలువ, గౌరవం, గుర్తింపు దక్కడం ఆనందాన్ని ఇస్తుందని కృష్ణ తెలిపారు.



ఈ కళా ప్రదర్శనకి తన దగ్గర త్రీడీ ఆర్ట్ నేర్చుకుంటున్న దాదాపు 20 మంది చిత్రాలు ఎంపికయ్యాయి. తనను ఈ అంతర్జాతీయ వేదికపై క్యూరేటరుగా, అతిథిగా ఆహ్వానించిన నిర్వాకులు, సెప్ట మియోసకి ఈ సందర్భంగా కృష్ణ కృతజ్ఞతలు తెలిపారు.

ఎల్‌నినో ప్రభావంతో రైతులు ఆరుతడి పంటలు సాగు చేయాలి

మండల వ్యవసాయ అధికారి చిందం శ్రీకాంత్

రామగిరి ప్రభాతవార్త

ఎల్ ని నో ప్రభావంతో ఆరుతడి పంటలు సాగు చేయాలని మండల వ్యవసాధికారి చిందం శ్రీకాంత్ అన్నారు. శనివారంరామగిరి మండలం కల్వచర్ల గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ రేండ్ల శారద కుమారస్వామి అధ్యక్షతన రైతులకు ఆరుతడి పంటల సాగుపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి చిందం శ్రీకాంత్, కేవీకే శాస్త్రవేత్త వినోద్ మాట్లాడుతూ.. ఎల్‌నినో ప్రభావం కారణంగా భూగర్భ జలాలు అడుగంటిపోయే అవకాశం ఉండటంతో పాటు విద్యుత్ సరఫరాలో అంతరాయాలు ఏర్పడే పరిస్థితులు ఉన్నాయని తెలిపారు. ఈ నేపథ్యంలో రైతులు నీటి వినియోగాన్ని తగ్గిస్తూ పెసలు, నువ్వులు, మినుములు, కుసుమలు వంటి ఆరుతడి పంటలను ప్రత్యామ్నాయంగా సాగు చేయాలని సూచించారు.అలాగే ఆయిల్‌పామ్ సాగు విధానాలు, ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీల గురించి వివరించారు. రైతులు రసాయన ఎరువుల వినియోగాన్ని తగ్గించి సేంద్రీయ ఎరువులను ప్రోత్సహించాలని కోరారు.ఈ సందర్భంగా సర్పంచ్ రేండ్ల శారదకుమారస్వామి మాట్లాడుతూ.. వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా



రైతులు పంటల సాగులో మార్పులు చేసుకోవాలని, తక్కువ నీటితో పండే ఆరుతడి పంటలకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. సేంద్రీయ ఎరువులు రైతులకు సులభంగా అందుబాటులో ఉండేలా ఫెర్టిలైజర్ డీలర్ల వద్ద వాటిని అందుబాటులో ఉంచాలని తెలిపారు. ఉపాధి హామీ పథకం కింద రైతులకు పశువుల మేత సాగు చేసుకునే సదుపాయం అందుబాటులో ఉందని, పశువుల కోసం నీటి తొట్టెల నిర్మాణ సౌకర్యం కూడా ఉందని వివరించారు.ఇంకుడు గుంతల నిర్మాణం, వాటి ఉపయోగాలపై కూడా రైతులకు అవగాహన కల్పించారు.రైతులు ఈ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఏఈఓ అరవింద్, పీఏసీఎస్ డైరెక్టర్ సైండ్ల సత్యనారాయణ, రైతులు పాల్గొన్నారు.

యువత మత్తు మాదక ద్రవ్యాలకు బానిసై వారి బంగారు భవిష్యత్తు నాశనం చేసుకోవద్దు

ఏసిపి మడత రమేష్

కృష్ణవేణి పాఠశాల ఆధ్వర్యంలో మాదక ద్రవ్యాల నిర్మూలన పై విద్యార్థులచే ర్యాలీ

రామగిరి ప్రభాతవార్త

యువత మత్తు మాదకద్రవ్యాలకు బానిసై వారి బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని రామగుండం ఏసిపి మడత రమేష్ అన్నారు. రామగిరి మండలం కల్వచర్ల లోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్ ఆధ్వర్యంలో మాదక ద్రవ్యాల నిర్మూలన పై సెంటినరీ కాలనీ లోని మార్కెట్ రోడ్ నుండి పాఠశాల వరకు విద్యార్థిని, విద్యార్థులచే భారీ ఎత్తున శనివారం ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఏసిపీ మడత రమేష్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ యువత మాదక ద్రవ్యాలకు బానిసై భవిష్యత్తును కోల్పోతున్నారని యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని విద్యార్థులు మొబైల్ ఫోన్ లకు అలవాటై వారి భవిష్యత్తును అంధకారం లోకి వెళ్తున్నారని అలా కాకుండా విద్యార్థిని, విద్యార్థులు, చదువు మరియు క్రీడలవైపు దృష్టి సారించి వారి బంగారు భవిష్యత్తుకు పునాది వేసుకొని తల్లిదండ్రులకు పాఠశాలలకు మంచి గుర్తింపు తీసుకురావాలని



సూచించారు.ఇలాంటి మంచి కార్యక్రమం నిర్వహించిన కృష్ణవేణి పాఠశాల మేనేజ్ మెంట్ మరియు ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు చేసిన నృత్యాలు, నాటికలు మరియు డ్రగ్స్ భూతం అలంకరణ అబ్బాయి వేషధారణ అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో మంథని సిఐ బుద్దే స్వామి రామగిరి ఎస్సై తాడవేణి శ్రీనివాస్, పాఠశాల కరస్పాండెంట్ చందుపట్ల తిరుపతి రెడ్డి, ప్రధానోపాధ్యాయులు బర్ల శ్రీనివాస్, డైరెక్టర్ శ్రీధర్ బాబు, రంజిత్ రెడ్డి మరియు ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

మంథని వార్త

ఏడిఈ సంపూర్ణ ఆరోగ్యంతో విధుల్లో చేరాలని హనుమాన్ ఆలయంలో ప్రత్యేక పూజలు

రామగిరి ప్రభాతవార్త



ట్రీఎస్, ఎన్ పి డి సి ఎల్ మంథని ఏడిఈ గా విధులు నిర్వహిస్తు అనారోగ్యంతో బాధపడుతున్న వంగల వెంకటనారాయణ సంపూర్ణ ఆరోగ్యంతో త్వరగా కోలుకోవాలని ఆకాంక్షి స్తూ రామగిరి మండలం బుధవారాపేట గ్రామ సర్పంచ్ కన్నూరి రవీందర్, మాజీ సర్పంచ్ బుద్దార్తి బుచ్చయ్య ఆధ్వర్యంలో శనివారం హనుమాన్ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆంజనేయ స్వామి వారి ఆశీస్సులతో వెంకటనారాయణ త్వరగా కోలుకొని సంపూర్ణ ఆరోగ్యంతో తిరిగి విధుల్లో చేరాలని కోరుకుంటూ మనస్ఫూర్తిగా ఆ దేవుడిని వేడుకున్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ పాలకవర్గ సభ్యులు, నాయకులు,ప్రజలు పాల్గొన్నారు.

శ్రీపాద మార్గ్ ఫోర్ వే లైన్ భూసేకరణపై రైతులకు అవగాహన

మంథని రూరల్ ప్రభాతవార్త:



మంథని మండలంలోని మల్లెపల్లి గ్రామపంచాయతీ ఆవరణలో శనివారం సర్పంచ్ లక్కాకుల సత్యనారాయణ ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించారు. అంగుళూరుకు సంబంధించి శ్రీపాద మార్గ్ ఫోర్ వే లైన్ భూసేకరణ గురించి రైతులకు అధికారులు వివరించారు. భూసేకరణ ప్రక్రియ, రైతులకు అందే నష్టపరిహారం, ప్రభుత్వ నిబంధనలపై సవివరంగా చెప్పారు. రైతుల సందేహాలకు సమాధానాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో సురేష్, ఎమ్మార్వో ఆరిఫుద్దీన్ ఆర్ఐ సదయ్య, జీపీవో సతీష్, భూ సర్వే అధికారి రాజశేఖర్, ఉప సర్పంచ్ రాజమల్లు, వార్డు సభ్యులు గువ్వల ప్రశాంత్, కొవ్వూరి శైలజ, పాలకవర్గ సభ్యులు, గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. భూసేకరణలో రైతులకు ఎలాంటి అన్యాయం జరగకుండా చూస్తామని అధికారులు ఈ సందర్భంగా హామీ ఇచ్చారు.

ఇందిరమ్మ ఇళ్లలో దీపావళి కాంతులు



రామగిరి ప్రభాతవార్త

రామగిరి మండలం రత్నాపూర్ గ్రామంలో పలు ఇందిరమ్మ గృహాలలో శనివారం ఇందిరమ్మ దీపావళి వెలుగులు జరుపుకున్నారు. గ్రామంలో మంజూరు అయిన గృహాలలో వేడుకలు నిర్వహించుకున్నారు. మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, పిలుపు మేరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించుకున్నారు. కాగా సర్పంచ్ పల్లె ప్రతిమపివీరావు, పంచాయితీ సెక్రటరీ గంగుల సంతోష్, కారోబార్ కొండపర్తి శ్రీనివాస్ వారి గృహాలకు వెళ్లి దీపావళి శుభాకాంక్షలు తెలిపారు.

బుగ్గారం మండల అభివృద్ధికి నిధులు కేటాయించాలని

మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కు వినతి

బుగ్గారం ప్రభాతవార్త

బుగ్గారం మండల కేంద్రంలోని ప్రధాన సమస్యల పరిష్కారం కోసం బుగ్గారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నగునూరి నర్సగౌడ్ ఆధ్వర్యంలో శనివారం రోజున రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ,సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మ ణ్ కుమార్ ను మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేశారు.బుగ్గారం మండల ప్రజల చిరకాల కోరిక అయిన బుగ్గారం ఎక్స్ రోడ్డు నుండి డబుల్ రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని, విద్యార్థినుల భవిష్యత్తుకు ఎంతో అవసరమైన కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం కేజీబీవీ శాశ్వత భవన నిర్మాణానికి నిధులు కేటాయించాలని, అలాగే భక్తుల మనోభీష్టం అయిన శ్రీ సీతారామాంజనేయ స్వామి ఆలయ నిర్మాణానికి ప్రభుత్వం నుండి సహాయం అందించాలని మంత్రి ని కోరడం జరిగిందని తెలిపారు.మంత్రి సానుకూలంగా స్పందించి త్వరలోనే సంబంధిత అధికారులతో మాట్లాడి నిధులు మంజూరు చేసేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారని నర్సగౌడ్ తెలిపారు.బుగ్గారం మండల అభివృద్ధే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందని, కార్యకర్తల సహకారంతో



మరిన్ని అభివృద్ధి పనులు చేపడతామని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో నక్క రాజయ్య, తాడెపు లింగన్న,దసర్తి పోసన్న, కేలేటి రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇళ్లకు దీపావళి పోస్టర్ల ఏర్పాటు

ధర్మపురి, ప్రభాతవార్త:



దీపావళి పండుగను పురస్కరించుకుని ధర్మపురి పట్టణంలోని 11వ వార్డులో నూతనంగా నిర్మించిన మూడు ఇందిరమ్మ ఇళ్లకు దీపావళి పోస్టర్లను అతికించారు. పండుగ సందర్భంగా ఇందిరమ్మ ఇళ్లను సందర్శించి పోస్టర్లను ఏర్పాటు చేయడం ద్వారా లబ్ధిదారులకు పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో వార్డు అధికారి భార్గవి, రజిత, వార్డు కౌన్సిలర్ జక్కు పద్మ, దేవస్థానం మాజీ చైర్మన్ జక్కు రవీందర్, ఇళ్ల యజమానులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల పెండింగ్ సమస్యలను తక్షణమే పరిష్కరించాలి

తపస్ జిల్లా అధ్యక్షుడు అన్నమనేని తిరుపతి రావు

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:



రాష్ట్రంలోని ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం తాత్సారం చేయడం తగదని తపస్ జిల్లా అధ్యక్షుడు అన్నమనేని తిరుపతి రావు అన్నారు. శనివారం హుజురాబాద్ పట్టణంతో పాటు మండలంలోని సింగాపూర్, ఇందిరానగర్, తుమ్మనపల్లి, బోర్నపల్లి, కనుకులగిద్దె, పెద్దపాపయ్యపల్లి, కందుగుల, జూపాక, రాంపూర్, చెల్పూర్ గ్రామాల పాఠశాలల్లో తపస్ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మూడేళ్లుగా పెండింగ్‌లో ఉన్న పీఆర్సీని వెంటనే ప్రకటించాలని, సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి ఓపీఎస్‌ను అమలు చేయాలని కోరారు. జీవో 25ను రద్దు చేసి ప్రాథమిక పాఠశాలల్లో తరగతికి ఒక ఉపాధ్యాయుడిని నియమించాలని, ఆదర్శ పాఠశాలల సిబ్బందికి 010 పద్దు కింద వేతనాలు చెల్లించాలని, ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎస్టీటీలకు ఓటు హక్కు కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తపస్ నాయకులు రాచకొండ పవన్ కుమార్, చల్లోజు అరుణ్ కుమార్, మొలుగూరి ప్రభాకర్, పృథ్వీరాజ్ సింగ్, లక్కాకుల రాంప్రసాద్, మందల వెంకట్ రామ్ రెడ్డి, అనురాధ, డి.ఎం. శోభారాణి, ఆసియా, చిరంజీవి, ప్రదీప్, నరసింహారెడ్డి, రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పేకాటరాయుళ్ల అరెస్ట్

హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:

హుజురాబాద్ మండలంలోని కాట్రపల్లి గ్రామంలో శనివారం పేకాట స్థావరంపై పోలీసులు దాడి చేసి, పేకాట ఆడుతున్న తొమ్మిది మందిని అరెస్టు చేసినట్లు హుజురాబాద్ టౌన్ సిఐ టి. కరుణాకర్ అన్నారు. కొంతకాలంగా గ్రామంలో పేకాట కొంత మంది వ్యక్తులు ఆడుతున్నారని సమాచారం రావడంతో శనివారం ఆకస్మాత్తుగా పోలీసులు పేకాట స్థానంపై దాడి చేశారు. ఈ దాడుల్లో 9 మంది పేకాటరాయుళ్లను అరెస్టు చేసి వారి వద్ద నుండి రూ. 11,400 నగదు, 9 సెల్ ఫోన్లు, ఐదు మోటార్ సైకిళ్లు స్వాధీనం చేసుకున్నట్లు ఆయన తెలిపారు.

హుజురాబాద్ బస్టాండ్‌లో నాన్‌స్టాప్ బస్సులను ఆపాల్సిందే

హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:



ప్రయాణికుల సౌకర్యార్థం హుజురాబాద్ బస్టాండ్‌లో నాన్‌స్టాప్ బస్సులను వెంటనే ఆపాలని బిజెపి పట్టణ అధ్యక్షుడు తూర్పాటి రాజు డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం స్థానిక ఆర్టీసీ డిపో అసిస్టెంట్ మేనేజర్ బి. ఏంజెల్‌కు పార్టీ నాయకులతో కలిసి ఆయన వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ... విద్య, వైద్యం, వ్యాపార అవసరాలకు ప్రధాన కేంద్రంగా ఉన్న హుజురాబాద్‌కు నిత్యం వేలాది మంది రాకపోకలు సాగిస్తుంటారని తెలిపారు. ఇక్కడి బస్టాండ్‌లో నాన్‌స్టాప్ బస్సులు ఆపకపోవడంతో విద్యార్థులు, ఉద్యోగులు, వృద్ధులు, అత్యవసర ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు వెంటనే స్పందించి నాన్‌స్టాప్ బస్సులకు హాల్టింగ్ సౌకర్యం కల్పించాలని, లేనిపక్షంలో బిజెపి ఆధ్వర్యంలో ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కౌన్సిల్ మెంబర్ రావుల వేణు, సెంట్రల్ ఫిలిం బోర్డ్ మెంబర్ సబ్బని రమేష్, నాయకులు తిప్పబత్తిని రాజు, గంట సంపత్, నరాల రాజశేఖర్, కొలిపాక శ్రీనివాస్, వాసు, శ్రీధర్, కుమార్ స్వామి, సంతోష్, అనిల్, కే. పవన్, బొడిగే రాధ, జగదీశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

బొడ్రాయి ప్రతిష్ఠాపన ను ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలి.

ఎస్పై.

వీణవంక,ప్రభాతవార్త:



వీణవంక మండలము రెడ్డిపల్లి గ్రామములో ఈ నెల 13నుండి జరిగే బొడ్రాయి ప్రతిష్ఠాపన,పోచమ్మ గుడి ఉత్సవాలను గ్రామ ప్రజలందరూ ఐకమత్యంతో ప్రశాంత వాతారణములో సాంప్రదాయబద్ధంగా నిర్వహించుకోవాలని ఎస్సై ఆవుల తిరుపతి శనివారం తెలిపారు. గ్రామములో ప్రతి ఒక్కరూ సోదర భావముతో ,ఐక్యతతో ఎలాంటి విభేదాలు లేకుండా,అపోహలకు తావివ్వకుండా బొడ్రాయి ప్రతిష్ఠాపన ను నిర్వహించుకోవాలని వివరించారు

బాధిత కుటుంబాలకు బియ్యం పంపిణీ చేసిన ఉపసర్పంచ్ రాగుల పర్శరాములు గౌడ్

తిమ్మాపూర్, ప్రభాత వార్త



:తిమ్మాపూర్ మండలం మల్లాపూర్ గ్రామంలో ఇటీవల మృతి చెందిన పంతంగి వీరవ్వ, తుమ్మల వీరయ్య కుటుంబాలను మల్లాపూర్ గ్రామ ఉపసర్పంచ్ రాగుల పర్శరాములు గౌడ్ పరామర్శించి ఒక్కో కుటుంబానికి 25 కేజీల బియ్యం బస్తాలు పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో వార్డ్ మెంబెర్స్ కర్ణబత్తుల మనోహర్, తాళ్లపల్లి నందకిషోర్, సానగొండ రాములు తదితరులు పాల్గొన్నారు.



పశువులకు నట్టల నివారణ మందుల పంపిణీ

పెగడపల్లి, ప్రభాతవార్త:



మండలంలోని కీచులాటపల్లి, నామాపూర్, నంచర్ల గ్రామాల్లో పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో పశువులకు నట్టల నివారణ మందుల పంపిణీ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పశువుల పెంపకందారులకు మందుల వినియోగంపై అవగాహన కల్పించి, పశువులకు నట్టల నివారణ మందులు తాగించారు.కీచులాటపల్లిలో గ్రామ సర్పంచ్ రాచకొండ ఆనంద్ కుమార్ కార్యక్రమాన్ని ప్రారంభించి, పశువుల ఆరోగ్య పరిరక్షణకు రైతులు తప్పనిసరిగా నట్టల నివారణ మందులు వేయించాలని సూచించారు. నామాపూర్‌లో పశువైద్యాధికారి డాక్టర్ హేమలత ఆధ్వర్యంలో సర్పంచ్ చిర్ర రజితరమణాకర్ లేగదూడలకు మందులు తాగించారు. నంచర్లలో సర్పంచ్ కుంటాల వనజ శ్రీనివాస్, ఉప సర్పంచ్ ఎడ్ల శ్యాంసుందర్ రెడ్డి పాల్గొన్నారు.ఈ కార్యక్రమాల్లో ఉప సర్పంచ్ ఈరు కనకయ్య, పంచాయతీ కార్యదర్శులు రజినికుమార్, చింత లావణ్య, గోపాలమిత్ర సూపర్‌వైజర్ దీకొండ నర్సయ్య, గోపాలమిత్ర జానీ పాషా, రైతులు దండవేణి కుమార్ యాదవ్, దొంతి రవీందర్ రెడ్డి, లెంకల గంగరాజాం, దండవేణి గంగరాజాం, రాచర్ల వెంకటి, వెటర్నరీ శాఖ అధికారులు, గ్రామ రైతులు, పశుపోషకులు పాల్గొన్నారు.

రహదారులను పరిశీలించిన మాజీ మంత్రి

ధర్మపురి, ప్రభాతవార్త:



ధర్మపురి మండలంలోని పెద్ద నక్కలపేట గ్రామంలో మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ పర్యటించి, దెబ్బతిన్న రహదారులను పరిశీలించారు. గ్రామంలోని ప్రధాన రహదారులు గుంతలతో అధ్వానంగా మారాయని, వాహనదారులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను స్థానికులు ఆయనకు వివరించారు.అనంతరం రహదారుల మరమ్మతులు, పునర్నిర్మాణంపై ఆర్‌అండ్‌బీ ఎస్ఈతో ఫోన్‌లో మాట్లాడారు. ప్రజల రాకపోకలకు ఇబ్బందులు కలగకుండా పెద్ద నక్కలపేటలో రహదారి పనులను వెంటనే ప్రారంభించాలని అధికారులను కోరారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

దీపావళి సందర్భంగా అమ్మవారికి విశేష పూజలు.

.ధర్మపురి, ప్రభాతవార్త:



దీపావళి వేడుకల తొలిరోజు సందర్భంగా ధర్మపురి శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో ప్రత్యేక ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించారు. ప్రధాన ఆలయంలోని అద్దాల మండపంలో శ్రీ అమ్మవారికి లక్ష్మ పూజ జరిపించారు. లక్షీ్మసూక్తం, పురుషసూక్త పారాయణాలతో వేద మంత్రాల నడుమ అమ్మవారికి ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయానికి విచ్చేసిన భక్తులు పూజల్లో పాల్గొని అమ్మవారితో పాటు శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారిని దర్శించుకుని, ఆశీస్సులు పొందారు.ఈ కార్యక్రమంలో దేవస్థానం సూపరింటెండెంట్ అల్వాల శ్రీనివాస్,అధికారులు,అర్చకులు, సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

కేసుల విచారణలో జాప్యం లేకుండా సమన్వయంతో పనిచేయాలి

రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ .. కోర్టు డ్యూటీ, కోర్టు లైజనింగ్ అధికారులతో సమీక్ష

పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త: కేసుల దర్యాప్తు మొదలుకొని న్యాయస్థానంలో విచారణ పూర్తయ్యే వరకు ప్రతి ప్రక్రియను నిర్ణీత సమయంలో ముగించేలా అధికారులు బాధ్యతగా వ్యవహరించాలని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిశోర్ ఝా ఆదేశించారు. శనివారం సీపీ కార్యాలయంలో కోర్టు డ్యూటీ, కోర్టు లైజనింగ్ అధికారులతో జరిగిన సమీక్షా సమావేశంలో ఆయన పలు సూచనలు చేశారు. కేసుల్లో సరైన ఆధారాలు సేకరించి నిందితులకు శిక్షలు పడేలా దర్యాప్తు నిర్వహించాలని, కోర్టులో బలమైన సాక్ష్యాధారాలు సమర్పించేలా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. సమన్లు సకాలంలో జారీ చేసి అందజేయడంతో పాటు వాటి వివరాలను సీసీటీఎనఎస్‌లో నమోదు చేయాలని సూచించారు. ఈ ఏడాదికి సంబంధించిన పెండింగ్ వారెంట్లను త్వరగా అమలు చేయాలని, మూడేళ్లు లేదా అంతకంటే ఎక్కువ కాలంగా పెండింగ్‌లో ఉన్న వాటి కోసం ప్రత్యేక ప్రణాళిక రూపొందించాలని చెప్పారు. ప్రొక్లమేషన్ ఆదేశాలను సీసీటీఎనఎస్‌లో అప్‌లోడ్ చేయాలని ఆదేశించారు. ఫిర్యాదుదారులు, బాధితులు, సాక్షులు కోర్టు తేదీలకు హాజరయ్యేలా దర్యాప్తు అధికారులు, ప్రాసిక్యూషన్ సిబ్బంది పరస్పర సమన్వయం కలిగి ఉండాలని పేర్కొన్నారు. ఎలక్ట్రానిక్ ఆధారాలు, ప్రత్యక్ష సాక్షుల వాంగ్మూలాల సేకరణతో పాటు సాక్షుల భద్రతను నిర్ధారించాలని సూచించారు. చార్జిషీట్లు సకాలంలో దాఖలు చేయడం, పబ్లిక్ ప్రాసిక్యూటర్లతో సంప్రదింపులు జరపడం, మేజిస్ట్రేట్‌లకు కేసుల పరిస్థితిని వివరించడం ద్వారా విచారణ ప్రక్రియను వేగవంతం చేయాలని తెలిపారు. దర్యాప్తులో ఎదురయ్యే సమస్యలను సంబంధిత ఎసఐలు, ఇన్‌స్పెక్టర్లకు తెలియజేయాలని,



అవసరమైనప్పుడు ఉన్నతాధికారులు సూచనలు, సహకారం అందిస్తారని చెప్పారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చే బాధితులకు భరోసా కల్పించడం ప్రతి అధికారి బాధ్యతని, వారు ఎదుర్కొంటున్న మానసిక వేదనను దృష్టిలో ఉంచుకుని గౌరవంగా వ్యవహరించాలని స్పష్టం చేశారు. కోర్టు విచారణలకు సంబంధిత సిబ్బంది తప్పనిసరిగా హాజరుకావాలని, విధుల్లో నిర్లక్ష్యం వహించరాదని ఆదేశించారు. సమర్థవంతమైన సేవలందించే సిబ్బందికి తగిన గుర్తింపు, ప్రోత్సాహకాలు కల్పిస్తామని తెలిపారు. అనంతరం పలు కేసుల్లో శిక్షలు పడేందుకు కృషి చేసిన కోర్టు డ్యూటీ సిబ్బంది, కోర్టు లైజనింగ్ అధికారులను శాలువాలతో సన్మానించారు. ఈ సమావేశంలో అడిషనల్ డీసీపీ (అడ్మిన్) కె.శ్రీనివాస్, వర్టికల్ ఇన్‌చార్జి ఇన్‌స్పెక్టర్ చంద్రశేఖర్ గౌడ్, తాండూర్ సీఐ దేవయ్య, సీసీ ఆర్ బీ ఎస్ ఐలు ఉపేందర్, వినీత, సీసీ సందీప్, కోర్టు డ్యూటీ సిబ్బంది, కోర్టు లైజనింగ్ అధికారులు పాల్గొన్నారు.

పకడ్బందీగా భద్రతా విధులు అమలు చేయాలి

పోలీస్ హెడ్‌క్వార్టర్స్‌లో భద్రతా ఏర్పాట్లను పర్యవేక్షించిన సీపీ

పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త: కమిషనరేట్ పరిధిలో భద్రతా విధులు పకడ్బందీగా అమలు చేయాలని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా అధికారులకు సూచించారు. మంగళవారం కమిషనరేట్ ఆర్మ్డ్ హెడ్‌క్వార్టర్స్‌ను సందర్శించిన ఆయన అక్కడి భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు. హెడ్‌క్వార్టర్స్‌తోపాటు ఆర్ఐ కార్యాలయం, డాగ్ స్క్వాడ్ గదులను తనిఖీ చేసి ఆయా విభాగాల నిర్వహణ తీరును సమీక్షించారు. సీపీ కార్యాలయ భవన ప్రాంగణంలో విధులు నిర్వర్తించే ఆర్మ్డ్ గార్డులు, గేట్ డ్యూటీలో ఉన్న సిబ్బంది ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. హెడ్‌క్వార్టర్స్ చుట్టుపక్కల ప్రాంతాల్లో నిరంతరం పెట్రోలింగ్ చేపట్టి భద్రతను పర్యవేక్షించాలని సూచించారు.

నిర్ణీత గడువులోగా భూముల రీసర్వే పూర్తి చేయాలి

రెవెన్యూ అదనపు కలెక్టర్ బి. శ్రీరాములు .. ఎక్స్‌ట్రాజెన్ రోవర్ నిర్వహణపై శిక్షణ

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త: జిల్లాలో భూముల పునఃసర్వే పనులు వేగంగా జరిగేలా క్షేత్రస్థాయి సిబ్బంది సాంకేతిక నైపుణ్యాలను పెంచుకోవాలని అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బి. శ్రీరాములు ఆదేశించారు. శనివారం పెద్దపల్లి సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో ఎక్స్‌ట్రాజెన్ రోవర్ పరికరాల నిర్వహణపై నిర్వహించిన శిక్షణలో ఆయన ఈ సూచనలు చేశారు. రాష్ట్ర సర్వే, సెటిల్మెంట్, భూ రికార్డుల కమిషనర్ అండ్ డైరెక్టర్ ఉత్తర్వుల మేరకు జిల్లాలో కొనసాగుతున్న రీసర్వే కార్యక్రమంలో ఈ శిక్షణను భాగంగా చేపట్టారు. సర్వే పనుల వేగం పెంచడం, ఫీల్డ్ సిబ్బందికి అవసరమైన సాంకేతిక సామర్థ్యాన్ని అందించడం లక్ష్యంగా శిక్షణ నిర్వహించినట్లు వివరించారు. కార్యక్రమంలో ఇన్‌స్పెక్టర్ ఆఫ్ సర్వే సోమేశ్వర్, డిప్యూటీ తహసీల్దార్లు, సర్వేయర్లు, లైసెన్స్డ్ సర్వేయర్లు, గ్రామ పంచాయతీ అధికారులు (జీపీఓలు), సంబంధిత రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

యూఏఈ నిర్మాణ రంగంలో ఉద్యోగాలకు దరఖాస్తుల ఆహ్వానం

జిల్లా ఉపాధి కల్పనాధికారి ఎం. రాజశేఖర్

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త: యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్‌లో నిర్మాణ రంగ ఉద్యోగాల కోసం అర్హులైన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా ఉపాధి కల్పనాధికారి ఎం. రాజశేఖర్ తెలిపారు. శనివారం విడుదల చేసిన ప్రకటనలో తెలంగాణ ప్రభుత్వ పరిధిలోని తెలంగాణ ఓవర్సీస్ మ్యాన్‌పవర్ కంపెనీ లిమిటెడ్ (టామ్‌కామ్) ద్వారా చేపడుతున్న నియామకాల వివరాలను వెల్లడించారు. సాధారణ సహాయకుల పోస్టులకు నెలకు 1,050 ఏఈడీలు (సుమారు రూ.27,080), షట్టరింగ్ వడ్రంగులు, స్టీల్ ఫిక్సర్లు, మేస్త్రీలకు నెలకు 1,350 ఏఈడీలు (సుమారు రూ.34,830) వేతనం చెల్లించనున్నట్లు పేర్కొన్నారు. సాధారణ సహాయకుల పోస్టులకు నైపుణ్య పరీక్ష ఉండదని, ఇతర పోస్టులకు వర్తించే నిబంధనల ప్రకారం అదనపు బోనస్ కూడా ఉంటుందని తెలిపారు. 22 నుంచి 42 సంవత్సరాల వయసున్న పురుషులు ఈ ఉద్యోగాలకు అర్హులని, ఎంపికైన వారికి 2 సంవత్సరాల ఒప్పందం ఉంటుందని వివరించారు. కంపెనీ తరఫున ఉచిత విమాన టికెట్, వసతి, రోజుకు 3 పూటలా భోజనం, రవాణా సౌకర్యం కల్పిస్తారని తెలిపారు. ఆసక్తి గలవారు 08035524946 నంబర్‌కు మిస్డ్ కాల్ ఇచ్చి పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు. మరిన్ని వివరాలకు 04023342040 కార్యాలయ నంబర్‌లో సంప్రదించాలని, [illegible] వెబ్‌సైట్‌ను సందర్శించాలని కోరారు.

ఆయుష్ ఉద్యోగాల మెరిట్ వివరాలు వెబ్‌సైట్‌లో అందుబాటులో

పెద్దపల్లి, ప్రభాతవార్త:ఆయుష్ విభాగంలో ఉద్యోగాల భర్తీకి సంబంధించి అభ్యర్థులు తమ అర్హత, మెరిట్ వివరాలను పరిశీలించుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సూచించారు. శనివారం ఆయన ఒక ప్రకటన ద్వారా పెద్దపల్లి జిల్లాలో ఔట్‌సోర్సింగ్ పద్ధతిలో చేపట్టిన నియామకాల ప్రొవిజినల్ మెరిట్ జాబితాలు విడుదల చేసినట్లు వెల్లడించారు. జాతీయ ఆయుష్ మిషన్ కార్యక్రమాల అమలులో భాగంగా మొత్తం 6 పోస్టులకు నోటిఫికేషన్ జారీ చేయగా, 149 మంది దరఖాస్తు చేసుకున్నారని తెలిపారు. ఆయుష్ వైద్యాధికారుల 3 ఖాళీలకు 115 దరఖాస్తులు, ఫార్మసిస్ట్ పోస్టుకు 18, సైకోసోషల్ కౌన్సిలర్ పోస్టుకు 6, యోగా ప్రొఫెషనల్ పోస్టుకు 10 దరఖాస్తులు అందినట్లు వివరించారు. అభ్యర్థులు సమర్పించిన వివరాలను నోటిఫికేషన్‌లోని అర్హత నిబంధనల ప్రకారం పరిశీలించి జాబితాలను సిద్ధం చేసినట్లు చెప్పారు.

దివ్యాంగుల సాధికారత అవార్డులకు దరఖాస్తుల ఆహ్వానం

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త: వివిధ రంగాల్లో ప్రతిభ చాటిన దివ్యాంగులు, వారి సంక్షేమానికి కృషి చేస్తున్న వ్యక్తులు, సంస్థలు రాష్ట్రీయ దివ్యాంగుల సాధికారత అవార్డులు2026 కోసం దరఖాస్తు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సూచించారు. శనివారం విడుదల చేసిన ప్రకటనలో ఈ వివరాలు వెల్లడించారు. అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం2026 సందర్భంగా హైదరాబాద్‌లో నిర్వహించనున్న కార్యక్రమంలో రాష్ట్రస్థాయి అవార్డులను ప్రదానం చేయనున్నట్లు తెలిపారు. దివ్యాంగుల అభివృద్ధి, సంక్షేమం కోసం వివిధ రంగాల్లో విశేష సేవలు అందించిన అర్హులైన వ్యక్తులు, వికలాంగుల కోసం పనిచేస్తున్న సంస్థల నుంచి దరఖాస్తులు కోరుతున్నట్లు పేర్కొన్నారు. ఆసక్తి ఉన్నవారు నవంబర్ 18లోపు ఆన్‌లైన్‌లో దరఖాస్తు సమర్పించాలని సూచించారు.

సమస్యల పరిష్కారానికి పోరాటాలు ఉధృతం చేస్తాం

బీఎన్ఆర్‌కేఎస్ జిల్లా నాయకుల పిలుపు

పెద్దపల్లి, ప్రభాతవార్త: భవన నిర్మాణ రంగ కార్మికుల సంక్షేమం, హక్కుల పరిరక్షణ కోసం తమ పోరాటాలను మరింత విస్తృతం చేయనున్నట్లు భవన నిర్మాణ రంగాల కార్మిక సంఘం (బీఎన్ఆర్‌కేఎస్) నాయకులు ప్రకటించారు. ఈ నెల 20న పెద్దపల్లిలో నిర్వహించనున్న నాలుగో జిల్లా మహాసభలకు సంబంధించి ప్రెస్‌క్లబ్‌లో కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కూనారం రోడ్డులోని ఆర్.కె. గార్డెన్‌లో ఉదయం 11:30 గంటలకు మహాసభలు ప్రారంభమవుతాయని తెలిపారు. భవనాలు, వంతెనల నిర్మాణంలో కీలకంగా పనిచేస్తున్న కార్మికుల సంక్షేమాన్ని పాలకులు, రాజకీయ పార్టీలు నిర్లక్ష్యం చేస్తున్నాయని విమర్శించారు. కార్మికుల కోసం వసూలు చేసే కోట్లాది రూపాయల సెస్ నిధులు అర్హులైన వారికి పూర్తిగా అందడం లేదని, 1996 చట్టం అమలులోనూ నిర్లక్ష్యం కొనసాగుతోందని ఆరోపించారు. జిల్లాలోని ప్రతి గ్రామం, మండలం నుంచి కార్మికులు హాజరై సభలను విజయవంతం చేయాలని కోరారు. కరపత్రాల ఆవిష్కరణ కార్యక్రమంలో జిల్లా కోర్ కమిటీ సభ్యుడు దర్శనాల రాజనర్సు, సభ్యులు న్యాతరి శంకర్, ఒరేం చిరంజీవి, దేవి కొమురేష్ పాల్గొన్నారు.

కొండగట్టు అంజన్న ఆలయానికి శాశ్వత నీటి సమస్య పరిష్కారానికి

మెప్పించి నిధులు తెప్పించిన చొప్పదండి ఎమ్మెల్యే సత్యం



మల్యాల, ప్రభాతవార్త; తెలంగాణలోనే ప్రసిద్ధిగాంచిన మల్యాల మండలం లోని కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి ఆలయంలో శాశ్వత నీటి సమస్య పరిష్కారానికి చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పట్టుబట్టి నిలిచిపోయిన పనులను చేపట్టాలని ప్రభుత్వాన్ని మెప్పించి అందుకు తగిన నిధులను మంజూరు చేయించ్నడ సర్వత్ర హర్షం వెలిబుస్తున్నారు, కొండగట్టు అంజన్న ఆలయానికి ప్రధానంగా నీటి సమస్య వేధించడం, అందుకు తోడు అభివృద్ధి పనులు కూడా నిలిచిపోవడం, భక్తులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న తీవ్రతను చొప్పదండి ఎమ్మెల్యే సత్యం కొండగట్టు అభివృద్ధి ప్రణాళిక పై స్పెషల్ ఫోకస్ పెట్టారు, చొప్పదండి నియోజకవర్గం లో ప్రధాన ఆలయం ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు కావడం, ఇక్కడ వేల సంఖ్యలో భక్తుల రాకతో పాటు అభివృద్ధి జాడలేని తరుణంలో ఆయన ఆలయ అభివృద్ధికి చెప్పకుండానే కంకణం కట్టుకున్నాడు, ఈ క్రమంలో కొండగట్టు పైన నీటి సమస్య తీర్చేందుకు గత బి.ఆర్.ఎస్ ప్రభుత్వ హయాంలో నిలిచిపోయిన నీటి సరఫరా పథకం తెరిచి అందుకు అవసరమయ్యే సమగ్ర ప్రణాళికలను ఇంజనీరింగ్ నిపుణులతో సిద్ధం చేయించారు, వరద కాలువ నుండి కొండ కింది సంతోల లొద్ది వరకు నేటి సరఫరా అమలు అక్కడనుండి పంపు హౌస్ ద్వారా కొండపైకి నీటిని విడుదల చేసేందుకు గత ప్రభుత్వం రూ,13,43 కోట్లు మంజూరు చేసినప్పటికీ, పలు కారణాల చేత పనులు అర్ధాంతంగా ఆగిపోయాయి, కాగా, కొండగట్టు అభివృద్ధికి ఆటంకంగా మారిన నీటి సమస్యను ఎలాగైనా తీర్చాలన్న సంకల్ప తో ఎమ్మెల్యే సత్యం ప్రత్యేక చొరవ తీసుకొని, నీటి సరఫరా పథకం లో పలుమార్పులతో నూతన డిజైన్లను ఇంజనీరింగ్ నిపుణులతో సిద్ధం చేసి ప్రభుత్వానికి నివేదిక పంపారు, దీంతో ఆర్థిక శాఖ ఈ స్కీమ్ రివైజ్డ్ ఎస్టిమేట్ ప్రకారం రూ,21,20 కోట్లు మంజూరు చేస్తూ ఆదేశాలు జారీ చేసినట్లు ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం తెలిపారు, ఇదిలా ఉండగా, కొండగట్టు అంజన్న ఆలయ అభివృద్ధి భక్తులకు నీటి సమస్య తీర్చేందుకుగాను ఎమ్మెల్యే సత్యం ప్రత్యేక చొరవ తీసుకొని నిధులు మంజూరు చేయించి ఆలయానికి శాశ్వత నీటి సమస్య తొలగించేందుకు కృషి చేయడం అభినందనీయమని మల్యాల మండలం కాంగ్రెస్ అధ్యక్షులు బత్తిని శ్రీనివాస్ గౌడ్ అన్నారు, ఈ సందర్భంగా నిధులు మంజూరు కి కృషిచేసిన ఎమ్మెల్యే సత్యం కు ఆయన కృతజ్ఞతలు తెలిపారు, కాగా,కొండగట్టులో నీటి సమస్య తీరితే ఆలయ అభివృద్ధికి భక్తులకు ఎంతో సౌకర్యవంతంగా ఉంటుందని ఆయన అన్నారు,

సంక్షేమమే కాంగ్రెస్ ధ్యేయం

ప్రణవ్ బాబు

జమ్మికుంట/హుజూరాబాద్, ప్రభాత వార్త: పేద ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని, నిరుపేదల సొంత ఇంటి కలను నిజం చేసిన ఘనత తమ ప్రభుత్వానిదేనని హుజూరాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ వొడితల ప్రణవ్ బాబు పేర్కొన్నారు. శనివారం హుజూరాబాద్ మండలం ధర్మరాజుపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద ఇళ్లు నిర్మించుకున్న లబ్ధిదారుల నివాసాలను ఆయన పార్టీ నాయకులతో కలిసి సందర్శించారు. సొంతింటి కల నెరవేరిన సంతోషంలో ఉన్న లబ్ధిదారుల కుటుంబాలతో కలిసి ప్రణవ్ బాబు ముందస్తు దీపావళి వేడుకలు జరుపుకున్నారు. వారికి మిఠాయిలు, టపాసులు పంపిణీ చేసి, వారితో కలిసి బాణసంచా కాలుస్తూ పండుగ ఆనందాన్ని పంచుకున్నారు. ఈ సందర్భంగా ప్రణవ్ బాబు మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ పేదల పక్షపాతిగా నిలుస్తుందని తెలిపారు. పేదల కళ్లల్లో ఆనందం చూడాలనే ఉద్దేశంతోనే ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేసి వారిని ఇంటి యజమానులను చేసిందన్నారు. హుజూరాబాద్ నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో ఇప్పటికే చాలా మంది లబ్ధిదారులు ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేసుకున్నారని, అర్హులైన మిగతా పేదలందరికీ త్వరలోనే రెండో విడతలో ఇళ్లు మంజూరు చేస్తామని ఆయన భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో హుజూరాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్ రొంటాల సుహాసిని, మండల కాంగ్రెస్ అధ్యక్షురాలు పుల్ల రాధతో పాటు పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

